ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారం, సెప్టెంబరు 2, 2015,

ఇరవై నాలుగవ సమావేశం, సంపుటం–1, నంబరు–3,

**WEDNESDAY, THE 2ND DAY OF SEPTEMBER, 2015,**

**TWENTY FOURTH SESSION, VOLUME - 1, NO.3**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**బుధవారం, సెప్టెంబరు 2, 2015.**

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు

(2) ప్రశ్నోత్తరాలు

(3) ప్రత్యేక ప్రస్తావనలు

(4) అర్జీ సమర్పణ

(5) రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితిపై లఘు చర్చ కొనసాగింపు

(6) రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితిపై లఘు చర్చకు ఉప ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

---

## ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
## WEDNESDAY, THE 2ND DAY OF SEPTEMBER, 2015.

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)
( HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

### 1. సభా కార్యక్రమం – వాయిదా తీర్మానాలు :

MR. CHAIRMAN: Today, I have received three Adjournment Motion notices.

The First Adjournment Motion given notice of by Sri M. Sudhakar Babu, to discuss about the problems of retired lecturers, has been disallowed.

The Second Adjournment Motion given notice of by Sri P.J. Chandrasekhara Rao, to discuss about the general strike proposed by Trade Unions to resolve the problems of contract and outsourcing employees, Minimum Wages, etc. on 2nd September, 2015 has been, disallowed.

The Third and the last Adjournment Motion given notice of by Dr. M. Geyanand and others to discuss about the general strike proposed by Trade Unions to resolve the problems of contract and outsourcing employees, etc. on 2nd September, 2015, has also been disallowed.

శ్రీ ఎం.సుధాకర బాబు (శాసనసభ నియోజకవర్గం) : రిటైర్డ్ లెక్చరర్స్‌ది చాలా తీవ్రమైన సమస్య.

మిస్టర్‌చైర్మన్ : అంత తీవ్రసమస్య అయినప్పుడు ప్రశ్నల జాబితాలో ఎందుకు పెట్టలేదు.

డా.బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు) : అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. 85 సంవత్సరాల తరువాత.....

MR.CHAIRMAN : Don't take it for granted from this House for small issues. అంత అడ్జర్న్‌మెంట్ మోషన్ అవసరమైనప్పుడు, ప్రశ్నవేసో, లేదా కాల్ అటెన్షన్ నిన్న మూవ్ చేసి ఉండవచ్చు, you would have got reply from the Government.

శ్రీ పి.జె చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ రోజు భారతదేశ వ్యాప్తంగా 15కోట్ల మంది కార్మికులు తమ యొక్క ప్రధానమైన డిమాండ్లను కేంద్రప్రభుత్వం ముందు పెట్టి వాటి పరిష్కారం గురించి ఆందోళన చేస్తున్న సందర్భంగా 12 డిమాండ్లలో మొత్తం ప్రజానీకానికి సంబంధించిన అంశాలేగాక, దీని విశిష్టత ఏమిటంటే పాలకపక్షాలు లేదా ప్రతిపక్షాలు అనే తేడా లేకుండా అన్ని తెలుగు దేశానికి affiliate అయినటువంటి టిఎన్‌టియుసి, భారతీయ జనతా పార్టీకి affiliate అయినటువంటి బిఎంఎస్, కాంగ్రెస్ పార్టీకి affiliate అయినటువంటి ఐఎన్‌టియుసితో సహా, ఏఐటియుసి, సిఐటియు, బి.ఎం.ఎస్, హెచ్.ఎం.ఎస్ అన్ని కార్మికసంఘాలు స్వతంత్ర ఫెడరేషన్‌లో అత్యంత ప్రధానమైనటువంటి, మనం చర్చిస్తున్నటువంటి ధరల స్థిరీకరణకు సంబంధించి గానీ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగానూ, కార్మిక హక్కుల గురించి, షేర్స్‌ను ప్రైవేటు పరం చేయద్దని, అలాగే కార్మిక హక్కుల యొక్క సవరణలను తిరస్కరించాలని, అసంఘటిత కార్మికులకు ఒక సమగ్రమైన శాసనాన్ని తీసుకురావాలని, దీనిమీద దేశ వ్యాప్తంగా 15కోట్ల

మంది కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్న సందర్భంగా ఈ సభలో దీనిగురించి చర్చకు ఆమోదించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

డా. ఎం.గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు) ః అధ్యక్షా, 15కోట్ల మంది కార్మికులు, ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మెలో ఉన్నారు. వారిలో బ్యాంకులు, రైల్వేలు, ఆర్టీసీకి సంబంధించి మన రాష్ట్ర ఎన్‌జీవోలు అందరూ కూడా సమ్మెకు మద్ధతును ప్రకటించారు. ఈ చట్టసభలో మమ్మల్ని ఏమార్చి కార్మికుల వ్యతిరేకమైన చట్టాలు మా అందరితో ఆమోదింపజేశారు. గత శాసనసభ సమావేశాల్లో కార్మికులకు సమాన వేతనాలు ఇస్తామని అన్నారు, వాళ్లకు అలా ఇవ్వడం లేదు. అందుకే కోట్లమంది ఈరోజు సమ్మెలో ఉన్నారు. ఈ సమ్మె ప్రజా ప్రాధాన్యత గలిగి జరుగుతుంటే, ఈ సభలో దాని గురించి చర్చించాలి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, భారతదేశ సమాజం మొత్తం ఈ రోజు స్పందిస్తోంది. ఈ సమ్మెకు సంఘీభావం చెప్పడం మనందరి కర్తవ్యం.

డా. ఎం.గేయానంద్ ః అధ్యక్షా, కార్మిక చట్టాలను కుదించి, కార్మికుల హక్కులను హరించే చట్టాలు తెచ్చారు. కేంద్రప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలి. రాష్ట్రప్రభుత్వం చేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి. కనీస వేతనం రూ.15వేలు ఉండాలని అడగడం వాళ్ల తప్పా? సమానమైన పనికి సమానవేతనం అడుగుతున్నారు అది వాళ్ల తప్పా? 15కోట్లమంది ఈ రోజు సమ్మెలో ఉన్నారు, వారి సమస్యల మీద చర్చించడం చాలా అవసరం. ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షింపబడాలని మేము కోరుకుంటున్నాము. అది ప్రభుత్వ బాధ్యత. కోట్లాది ప్రజలు రహదారుల మీద ఉన్నారు, వారిని గురించి చర్చించాలి

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)ః అధ్యక్షా, అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా పాల్గొన్నటువంటి ఈ సమ్మెలో చర్చకు అనుమతివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః ఉపాధ్యాయులందరూ కొంచెం నా దగ్గర నుంచి నేర్చుకోండి. మీరు బి.ఎ.సిలో అడిగారు. I have selected this subject. Even, we have decided to discuss on Labour problem in the BAC meeting.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, మా కార్మికులంతా సమ్మెలో ఉంటే మేము ఇక్కడ కూర్చుని మౌనంగా ఉండడంలో అర్థమేముంటుంది.

(అంతరాయం)

డా.ఎం.గేయానంద్ ః అధ్యక్షా, ఈ రోజు సమ్మెలో స్కీము వర్కర్స్, మధ్యాహ్నభోజనం వాళ్లు ఇతరులు ఉన్నారు. వాళ్లు మాకు రూ.15వేలు జీతం ఇవ్వమని అడుగుతున్నారు.

ఉ. **10.10**

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సభలో ఈ సమ్మె గురించి చర్చకు ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: దీని గురించి లఘు చర్చ చేద్దాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఎంతో మంది కార్మికులు, ఒప్పంద ఉద్యోగులు, పొరుగుసేవల ఉద్యోగులు ఈ రోజు అందరూ సమ్మెలో ఉన్నారు. అందరూ ఈ సభకు మద్దతు తెలియజేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: అవునండీ, కార్మికులకు సమస్య ఉన్నది, increasing up of prices of essential commodities..

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : సార్, కార్మికులకు సమస్య ఉంది అని మీరే అంటున్నారు మరి మద్దతు తెలుపమని చెప్పండి.

డా. ఎం. గేయానంద్ : ప్రభుత్వ రంగాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. ప్రభుత్వం ఆ పని చేయడం లేదు.

మిస్టర్ ఛైర్మన్: బాలసుబ్రహ్మణ్యం గారూ, చర్చ ఇప్పుడు చేయడం కుదరదు కదా!

డా. ఎం. గేయానంద్ : ఎంతో మంది ఒప్పంద ఉద్యోగులు, పొరుగుసేవల ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని సంవత్సరం క్రితం ప్రభుత్వం చెప్పినది. వారు ఏమి చేశారో చెప్పండి? ఇలా చేస్తే సమ్మెలు చేయకుండా ఉంటారా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఇక్కడున్న రాజకీయపార్టీలకు అనుబంధంగా ఉన్న ప్రతి కార్మిక ఉద్యోగసంఘం ఈ సభలో ఉంది.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : సార్, దీనికి ఒక తీర్మానం చేద్దాము. సంఘీభావాన్ని తెలియజేస్తాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మీరు కూడా వారికి సంఘీభావాన్ని తెలియజేస్తే బాగుంటుంది.

డా. ఎం. గేయానంద్ : సార్, ఈ విషయం గురించి చర్చ జరగాలి.

MR.CHAIRMAN : I am going according to the decision of the Business Advisory Committee. If you come with a motion then I will allow. You specify under what rule you want to discuss.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఈ రోజు సమ్మె జరుగుతోంది కాబట్టి దీనిని గురించి ఈ రోజు చర్చ జరిపితే బాగుంటుంది అంతే కానీ తరువాత ఎలా చర్చిస్తారు?

డా. ఎం. గేయానంద్ : సార్, కార్మికులకు కనీసవేతనం రూ.15 వేలు ఇవ్వమని అడగడం తప్పా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేము ప్రజల ద్వారా వచ్చిన వాళ్లము. వాళ్ల సమస్యలకు జవాబు చెప్పవలసిన బాధ్యత మాకుంది.

మిస్టర్ ఛైర్మన్: నిన్న ఒక మోషన్‌ని మూవ్ చేసి ఉంటే, ఈ రోజు పోస్ట్ చేయడానికి అవకాశం ఉండేది. కనీసం నేను call attention పైన లేదా రూల్ 70 క్రింద అయినా తీసుకొని పోస్ట్ చేసి ఉండేవాడిని కదా!

డా. ఎం. గేయానంద్ : ఈ రోజు కార్మిక చట్టాల సవరణలు ఏవైతే జరుగుతున్నాయో ఆ చట్ట సవరణలు ఆపాలి.

MR.CHAIRMAN : If the Government is ready then I have no objection. Let the Government say

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : గౌరవసభకు ప్రపంచాన్ని ప్రతిబింబించ వలసినటువంటి అవసరం ఉన్నది.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, బి.ఎ.సి సమావేశంలో ఈ సబ్జెక్ట్ గురించి ఎవరూ ప్రస్తావించలేదు. కానీ ఇప్పుడు అందరూ ఏకకంఠంతో మాట్లాడుతున్నారు కాబట్టి దీనిని డిఫరెంట్ ఫార్ములాలో తీసుకువస్తే చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, చర్చ వెంటనే జరగాలి. సభ కేవలం మరో రెండు రోజులు మాత్రమే జరుగుతుంది. అలా అయితే సభను మరో పది రోజులు పొడిగించండి.

CHAIRMAN : If every Member wants like this, it is very difficult to run the House.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : ఇది అందరి సమస్య సార్. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలి.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : వాళ్ల ఆందోళనకు మద్ధతు తెలియజేయడం తప్ప, వాళ్లు అడుగుతున్న ప్రశ్నలకు మేము జవాబులు చెప్పలేము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు కూడా దీనిని సీరియస్ విషయంగా గుర్తించి చర్చించడానికి సుముఖత వ్యక్తం చేశారు, చాలా సంతోషం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా చాలా పెద్ద సంఖ్యలో మొత్తం అన్ని రాష్ట్రాలలో కార్మిక సమ్మె జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని మన సభ గౌరవించాలి, దానికి తగినటువంటి తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించాలి. ఈ సమస్యకు ప్రజలతో కలిసి సంఘీభావం తెలపాలి.

మిస్టర్ ఛైర్మన్ ః ఇంత చెబుతున్నారు కానీ, నాకు అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇవ్వలేదు. నోటీసు ఇవ్వండి. I will prevail on the Government to accept it also, they have agreed for that. You don't want to run the House. Okay, I will keep quite.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః మేము వెంటనే సమ్మె సమస్యను పరిష్కరించమని కోరడం లేదు. వారి ఆందోళన ఈ సభలో కూడా ప్రతిబింబించాలి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః ఈ సమస్య వెంటనే పరిష్కారం అయ్యేది కాదు, వాళ్ల ఆవేదనను మనం అర్థం చేసుకోవాలి.

డా. ఎం. గేయానంద్ ః పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజల నుండి తిరుగుబాటు వస్తుంది సార్. చర్చిద్దాము.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః సార్, చట్టసభలలో దీని గురించి ప్రస్తావన జరగలేదు అంటే ప్రజలలోకి ఎటువంటి మెసేజ్ వెళుతుంది సార్? వాళ్ల డిమాండ్లకు మనం వ్యతిరేకమా? చెప్పండి సార్. కాదు కదా?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః రాష్ట్రప్రభుత్వానికి సంబంధమే లేని అంశము, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన, సంఘీభావం తెలియజేయాల్సిన కనీస బాధ్యత చట్ట సభలకు ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః చంద్రశేఖర్ గారు, రిజల్యూషన్ పాస్ చేయమని, మోషన్ మూవ్ చేయవచ్చు కదా? I could have told.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః సమ్మె జరిగే రోజు ఇస్తాం కానీ ముందుగా ఎలా ఇస్తాం సార్? We are not the party persons.

మిస్టర్ ఛైర్మన్ ః సమ్మె జరిగేటప్పుడే ఇవ్వాలని రూల్ ఏమైనా ఉందా?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః మేము సంఘీభావం మాత్రమే తెలుపుతున్నాము సార్. మేము ఆ సంఘాల తరఫున నోటీసులు ఇవ్వడం లేదు. అక్కడ ఆందోళన జరుగుతున్న సందర్భంగా గౌరవ సభలో సంఘీభావం వ్యక్తపర్చడమే మా ఉద్దేశం.

డా. ఎం. గేయానంద్ ః సార్ ఇప్పటికి 15సార్లు సమ్మె జరిగింది సార్. ప్రభుత్వానికి ఈ విషయం తెలియదా? ప్రభుత్వం పై పై వాగ్దానాలు చేసింది. 5కోట్ల మంది సమ్మెలో ఉన్నారు. వాళ్లు అడుగుతున్న దానిలో ఏమైనా తప్పు ఉందా సార్. వారికి మద్ధతు చెప్పడానికి మనకు ఉన్న ఇబ్బంది ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ ః మోషన్ మూవ్ చేసి, రిజల్యూషన్ చేసి ఉంటే మాట్లాడేవాళ్లం.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః సార్ కేంద్రప్రభుత్వం మీద మన తీర్మానం యొక్క ప్రభావం ఉంటుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు మనం సంఘీభావం తెలపకుండా ఉంటే ఎలా సార్?

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సంఘీభావం తెలపడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి సార్?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : మేము రాష్ట్రమంతా యాత్రలు చేశాము. టి.ఎస్.టి.యు.సి. నాయకులు మమ్మల్ని ముందుకు నెడుతున్నారు సార్. అధికార పార్టీకి సంబంధించిన నాయకత్వం కూడా మాకు నాయకత్వం వహిస్తే దాని గురించి చర్చించేందుకు మాకు సభ అనుమతించక పోతే ఎలా సార్?

మిస్టర్ ఛైర్మన్ : ఒక తీర్మానం అనేది ఉంటే అది ఎంతవరకు ప్రభుత్వానికి అంగీకారం అనేది తెలుస్తుంది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : బయట మీరందరూ వారికి మద్దతు తెలియజేస్తారు. సభలో మాత్రం వారి పక్షాన సంఘీభావం తెలియజేయడానికి ఉండదు. ఆ సమాజం మనల్ని గురించి ఏ విధంగా భావిస్తుంది?

MR. CHAIRMAN : Something must come before the House. Government also know that resolution the content of this the resolution they should know and the department should come back.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేము వారి సమస్యలు పరిష్కరించమని కోరడం లేదు. అది ఇక్కడ అయ్యేది కూడా కాదు.

SRI P.J. CHANDRA SHAKARA RAO : Let them declare that they are not supporting.

SRI SATISH KUMAR REDDY SINGA REDDY (Assembly Constituency) : Sir basing on the seriousness of the issue, we can take up any issue. But, let them come in the proper form and today seven Members have come to give replies. So many new Members have raised many questions. They are so anxious about the question hour. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తరువాత మనం డిస్కషన్‌కు తీసుకుందాము. Let the question hour be over and after the Tea Break we will discuss and take up the issue.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సార్, ఐదు నిమిషాలలో అయిపోయేదానికి గౌరవమంత్రివర్యులకు కూడా ఇది ముఖ్యమైన విషయమే. అందరికీ సంబంధించిన సంపదను సృష్టించే సృష్టికర్తలు చేస్తున్న సమ్మెకు ప్రతిస్పందించేందుకు మన చట్టసభ సిద్ధంగా ఉండాల్సిన కనీస బాధ్యతను దయచేసి మీరు అర్థం చేసుకుని ఒక్క 5 నిమిషాలు తీర్మానం పాస్ చేసేందుకు అనుమతించండి సార్.

CHAIRMAN : Content of the resolution is not before the House. On what basis I have to talk?

**ఉ.10.20**

MR. CHAIRMAN : Unless the resolution is before the House, what can I do?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేము ఇచ్చాము కదా, ఎంతసేపు సార్, మంత్రులు అందరూ ఇక్కడే ఉన్నారు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, రిజల్యూషన్ ఎంతసేపు? మీరు ఆదేశిస్తే, రెండు నిముషాల్లో వ్రాసి ఇస్తాము. సార్, మీరు అవకాశం ఇస్తే, 10 నిముషాలలోనైనా తీర్మానాన్ని ప్రవేశపెడతాము. అప్పుడు సభ ఏకగ్రీవంగా ఆమోదిస్తే, సమాజంతోపాటు, ఈ చట్ట సభ కూడా తన సంఘీభావాన్ని తెలియపరుస్తున్న ఒక పాజిటివ్ మెసేజ్‌ని ఇచ్చినట్లవుతుంది. ఆ అవకాశం ప్రభుత్వానికి ఇవ్వమని మిమ్మల్ని వేడుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఏ ప్రభుత్వమైనా కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుంటుందని భావిస్తుంది ఈ సభ. తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము. మా సంఘీభావం ఉంది. ఇందులో తప్పు ఏం ఉంది? ఎవరూ వ్యతిరేకించలేదు. The Government has agreed and the House also agreed. సభ అంతా ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, దీనిని ఒక తీర్మానం పద్ధతిలో పెట్టి, కేంద్రప్రభుత్వానికి పంపిస్తే బావుంటుంది. Let the proceedings be sent to the.....

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ప్రభుత్వం జవాబులు చెప్పవలసినవి కూడా ఉన్నాయి. కనీస వేతనాలు రూ.15,000లు ఇవ్వాలి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఇది రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉన్న సమస్య కాదు. ఈ సమస్య మొత్తం కేంద్రప్రభుత్వమే పరిష్కరించాలి. ఈ విషయానికి సంబంధించి రాజకీయాలకు అతీతంగా మన రాష్ట్రంలో కానీ, యావత్ భారతదేశంలో కానీ అందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారు. ఆ ఏకాభిప్రాయాన్ని మన చట్ట సభ ద్వారా కేంద్రప్రభుత్వానికి అత్యంత వినయపూర్వకంగా మనం తీర్మానం చేసి పంపుదామని తమ ద్వారా అభ్యర్థిస్తున్నాను. దయచేసి దీనిని ఆమోదించండి.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ పి.జె. చంద్రశేఖర రావు నేను చెప్పవలసింది చెప్పాను. సభ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అది చాలా అభినందనీయమైన అంశం. మరొకటి ఏమిటంటే, మీరు కూడా ఒక ఆలోచన చేయాలి. గురువారం నాడు nonofficial resolutionకు ఆస్కారం ఉంది. ఈ నిముషం వరకూ నాకు రిజల్యూషన్ రాలేదు. Non-Official Resolutionsకు సంబంధించి రూల్సులో ఉంది. దానిప్రకారమైనా మీరు చేయవచ్చు కదా!

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సార్, ఈ రోజు సభ గురించి మాట్లాడతాము కానీ, నిన్నటి సభ గురించి ఎందుకు మాట్లాడతాము. నిన్న సాయంకాలం కొంతమంది సమ్మెను విరమింపచేసి ఉండవచ్చు. ఏ రోజు సమ్మె జరుగుతోందో, ఏ రోజు వారు ఆందోళన పడుతున్నారో దానికనుగుణంగా మాట్లాడగలము తప్ప, ముందుగానే ఎలా మాట్లాడగలం?

మిస్టర్ ఛైర్మన్ : మీరు ముక్కుసూటిగా మాట్లాడుతున్నారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: మేము ముక్కుసూటిగా మాట్లాడలేదు సార్, వాస్తవం మాట్లాడుతున్నాము.

MR. CHAIRMAN : A day is allotted for Non-Official Resolution in the Legislative Council. ఇంతవరకూ రాలేదు. కనీసం ఇప్పటికైనా ఇవ్వండి. Tomorrow, we will take up the matter. నాకు తెలిసినంతవరకూ సభ ఏకగ్రీవంగా అంగీకరించడం కూడా జరిగింది. సంఘీభావం తెలిపింది. ప్రస్తుత సమస్య పరిష్కారం కావాలి. దానిగురించి ఏ విధమైనటువంటి రెండవ అభిప్రాయం ఈ సభకు లేదు. సభ ఏకగ్రీవంగా మీ యొక్క అభిప్రాయాలను బలపరుస్తూ సంఘీభావం తెలిపింది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ధన్యవాదాలు సార్. మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, ఈ సభ యొక్క ఏకగ్రీవమైన అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వానికి తెలియపరుస్తామని చెప్పి, ఒక్క ముక్క చెపితే, మేము సంతోషిస్తాము సార్. ప్రభుత్వం ఆమోదించినందుకు ధన్యవాదాలు. ఇదే సందర్భంలో కేంద్రప్రభుత్వానికి మన అభిప్రాయాలను చెప్పకపోతే, ఇది ఏ మాత్రం ఉపయోగం లేని సమస్య అవుతుంది. కాబట్టి, ప్రస్తుతం సభలో గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు, మంత్రులందరూ ఉన్నారు. కావున, వారు ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వానికి తెలియపరుస్తామని ప్రకటిస్తే, వారికి ధన్యవాదాలు తెలియపరుస్తాము. మీకు మరింత కృతజ్ఞతలు తెలియపరుస్తాము.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి (స్థానిక సంస్థలు, విశాఖపట్టణం): దీనికి చర్చ కావాలి సార్, చర్చ ఉండాలి. చర్చకు రమ్మనండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ప్రస్తుతం సమ్మె జరుగుతుంటే, చర్చ అంటారేమిటి సార్. మూర్తిగారు పెద్దలు మీరు. దయచేసి మీరు అలా మాట్లాడకూడదు. మీకు అన్ని విషయాలు తెలిసి కూడా చర్చ అడుగుతున్నారా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేము చర్చలు అడగడం లేదు, పరిష్కారం అడగడం లేదు. మేము సంఘీభావం మాత్రమే అడుగుతున్నాము.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : సార్, న్యాయమైన వాటికి కూడా ఇటువంటి అవరోధాలు ఏర్పడితే, ఇంకా వరుసగా సమ్మెలు జరిగే రోజులను మనం ఆహ్వానించవలసి వస్తుంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సార్, కష్టజీవుల తరఫున నిలబడ్డామని చెప్పి, మనం గర్వంగా తీర్మానం చేయాలి. కష్టజీవులందరికీ మన మద్దతు ఉందనే ఆత్మస్థైర్యాన్ని వారిలో మనందరం ఈసభ ద్వారా కలిగించాలి. కేంద్రప్రభుత్వం మీద ఈ ఒత్తిడి రావాలి. ఈ రకమైన ఒత్తిడి కేంద్రప్రభుత్వం మీద రావాలంటే, తప్పనిసరిగా ఈ సభ అభిప్రాయాన్ని వెల్లడించాలి. సార్, మంత్రులను సభలో ప్రకటించమనండి. ఒక్క మంత్రి కూడా స్పందించడం లేదు. ఏకాభిప్రాయం ఉన్నప్పుడు సభలో వారిని ప్రకటించమనండి.

MR. CHAIRMAN : Now, I am helpless. I can't do anything more in this.

SRI VITAPU BALA SUBRAHMANYAM : Sir, I am also helpless.

MR. CHAIRMAN : Mr. Chandrasekhara Rao, you can't dictate terms like this.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సార్, ఈ పరిస్థితులలో మీ మీద ఉండే గౌరవంతో, అలాగే బయట ఉండేటటువంటి ఆందోళనతో సంఘీభావాన్ని చెప్పకుండా మేము సభలో కొనసాగటం కష్టమవుతుంది కాబట్టి, నేను ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సార్, ఈ సందర్భంగా మేము ఇక్కడ ఉండలేము. మా ఉపాధ్యాయులు కూడా నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని పని చేస్తున్నారు. బయట ఆ రకమైన పరిస్థితి ఉంది. దానికి అనుగుణంగా కాకుండా ఇక్కడ పెద్ద మనుషులుగా మేము కూడా ఇక్కడ ఉండలేము. కాబట్టి మేము కూడా వాకౌట్ చేస్తున్నాము.

(గౌరవ సభ్యులు సర్వశ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, డా. ఎం. గేయానంద్, బొడ్డు నాగేశ్వర రావు, యండవల్లి శ్రీనివాసులు, రాము సూర్యారావులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

మిస్టర్ ఛైర్మన్ : ఎటువంటి కాగితాలు లేవు, మోషన్ మూవ్ లేదు, రూల్సు లేవు, ఏదీ లేకుండా ఉంటే ఎలా? ప్రశ్న నెం.1.

SRI UMMAREDDY VENKATESWARLU (Local Authorities, Guntur) : Sir, one minute. The entire house has got solidarity in this issue. అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నదే. కార్మికులు డిమాండు చేస్తున్నది, రెక్వెస్టు చేస్తున్నది. ఛైర్మన్ గారికి అనుకూలమైన సమయంలో ఇక్కడ ఒక తీర్మానాన్ని ఆమోదించి పంపించమంటున్నాను. It is only a matter of few minutes.

MR.CHAIRMAN : Let them give. But, they have not given. Without the content of letter, even I have gone to the extent and accepted the request made by the Hon'ble Members of this House, including the Ministers, who are present here and expressed their solidarity.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : తమరు time spell out చేస్తే, వారు నోటీసు ఇస్తారు. కార్మికుల విషయం అనేది అందరికి సంబంధించిన విషయం. ఇది చాలా మేజర్ ఇష్యూ.

మిస్టర్ ఛైర్మన్ : కార్మికులు ఈరోజే కాకుండా రేపు కూడా చేయవచ్చు కదా. Tomorrow, is a non-official day. ఈరోజు ఏ కంటెంట్ లేకుండా ఎలా?

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : వారు సమ్మెలో కూర్చుంటున్నారు. తమరికి discretionary powers ఉంటాయి సార్.

MR. CHAIRMAN : Let them give a motion for moving a resolution or a statement from the Government. ఏదైనా ఉంటే కదా నేను చేస్తాను.

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం): (మైకు లేదు) అధ్యక్షా, మీరు చిన్నది ఏదో resolution లాంటిది ఇస్తే అయిపోయేది కదా.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూడా ఇవ్వచ్చు కదా. చెప్పిన వారు మీరు ఎందుకు ఇవ్వలేదు?

శ్రీ బి. చంగల్ రాయుడు : (మైకు లేదు) వారు ఇచ్చినదానిని గురించి మేము మాట్లాడుతున్నాము. చేసుకున్న వాళ్ళకి లేదు కానీ, ఉంచుకున్న వాళ్ళకి వచ్చిందా? ఇచ్చిన వారికే ఏమీ లేదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (శాసనసభ నియోజకవర్గం) : ఆ తప్పుడు మాటలే వద్దు.

శ్రీ బి. చంగల్ రాయుడు : ఏమిటమ్మా! వారు ఇచ్చారు, వాళ్ళకే లేదు. మాకేమి ఇస్తారు...

శ్రీమతి కె. ప్రతిభా భారతి : అలా అనండి. గౌరవంగా ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ఎలా మాట్లాడుతారు మీరు కూడా. ఈరోజు సమ్మె ఉందని తెలుసు మరి నిన్న కూడా ఇచ్చి ఉండవచ్చు కదా.

శ్రీ బి. చంగల్ రాయుడు : సార్, వాళ్లు calling attention motion ఇచ్చారు. దానిని మీరు డిస్‌ఎలౌ చేశారు.

మిస్టర్ ఛైర్మన్ : ఏం మాట్లాడుతారండి మీరు. Calling attention motion ఇచ్చారా. Where are you sitting?

శ్రీ బి. చంగల్‌రాయుడు : హౌజ్ సాక్షిగా మీరు డిస్‌ఎలౌ చేస్తున్నానని చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని పట్టుకుని మీరు కాలింగ్ అటెన్షన్ అంటారు.

శ్రీ. బి. చంగల్‌రాయుడు : ఈరోజు సభ దృష్టికి తీసుకువచ్చారు కదా !

MR. CHAIRMAN : If it is calling attention, I could have posted it today itself. ఏం మాట్లాడతారు? ఏదో ఒకటి అంటే సరిపోతుందా? Now, I will take up Question Hour.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: సార్, ఈ పరిస్థితులలో మేము కూడా ఇక్కడ ఉండలేము. మేము కూడా బాయ్‌కాట్ చేస్తున్నాము. సార్, మాకు రూల్ పొజిషన్ తెలుసు కాబట్టే, నేను చెప్పాను.

(గౌరవ సభ్యులు సర్వశ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్ చంద్రబోస్, బి. చంగల్‌రాయుడు, మహ్మద్ జానీ, ఎం. సుధాకర్ బాబు తదితరులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

MR. CHAIRMAN : Let them give.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : (మైకు లేదు) అధ్యక్షా, కేవలం ఉపాధ్యాయులే కాకుండా, దేశ వ్యాప్తంగా కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొంటున్నారు కావున ప్రభుత్వం కూడా మద్దతు తెలియజేస్తే బావుంటుంది.

ఉ.**10.30**

## 2. ప్రశ్నోత్తరాలు :

MR.CHAIRMAN: Now, we will take-up Question Hour.

### జలమార్గాల ద్వారా వస్తువులు రవాణా

ప్రశ్న నెం. 8470 (21)
డా॥ ఎం.వి.వి.ఎస్.మూర్తి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన జలవనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) జల రవాణా ద్వారా ఇంధన వినియోగం మరియు పర్యావరణ కాలుష్యం నియంత్రణలో ఉంటుందా లేదా తగ్గుతుందా?

ఆ) కాకినాడ మరియు పుదుచ్చేరి మధ్య జల మార్గాలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందా?

ఇ) అయితే ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు)

అ) అవునండీ.

ఆ) ఇంకా మంజూరు చేయలేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

Dr.M.V.V.S. MURTHI: Chairman Sir, in the first instance, I couldn't get relevant answer to my question. What I have asked the Hon'ble Minister is - జలమార్గంలో వస్తువుల రవాణా ద్వారా ఇంధన వినియోగం వల్ల కాలుష్యం నివారించడానికి వీలౌతుందా అని అన్నప్పుడు, వీలౌతుంది అని సమాధానమిచ్చారు. అయితే, ఎంత పర్సంటేజీ వీలౌతుంది, ఎలాగవుతుంది? దీనివల్ల కాకినాడ నుండి పులికాట్ వరకు 1078 కి.మీ. మార్గాన్ని నిర్మించడానికి ప్రభుత్వం తలపెడుతున్నప్పుడు, దీనికేమన్నా టైం ఫ్రేం ఉందా? దీనివల్ల రైతాంగానికి వచ్చే బెనిఫిట్స్ ఏమిటి? ఈ కాలువ పొడవునా మొత్తం ఎనిమిది పాయింట్స్‌లో ఆగుతుంది. It is very important. ఈ మార్గాన్ని మీరు అభివృద్ధి చేయగలిగితే, lot of money will be saved by the farmers through transportation.

డా.కామినేని శ్రీనివాస్: అది పులికాట్ కాదు సార్, పుదుచ్చేరి.

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తిః పుదుచ్చేరి దాకా మనం ఎందుకు వెళ్లడం. గౌరవ మంత్రి గారూ.. మన రాష్ట్రం గురించే నేను మాట్లాడుతున్నాను. We have no jurisdiction on Tamil Nadu Government. Tamil Nadu Government will take from there to Pondicherry.

డా.కామినేని శ్రీనివాస్ః అయితే, అంత డిస్టెన్స్ లేదు సార్.

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తిః ఉందండీ.

డా.కామినేని శ్రీనివాస్ః లేదు.. లేదు..

Dr.M.V.V.S. MURTHY: Okay. Let the Hon'ble Minister answer, if there is any wrong, he can correct me, if I am wrong. అందువల్ల ఈ జల రవాణా 1078 కి.మీ. మార్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించినప్పుడు మీరు సద్వినియోగం చేసుకుని వాళ్ల దగ్గర డబ్బు తీసుకుంటే ఈ కెనాల్ పూర్తవుతుందనేది ప్రజలందరి అభిప్రాయంగా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

SRI MAGUNTA SREENIVASULU REDDY (Local Authorities, Prakasam): Sir, thank you very much for giving me this opportunity. This is my first question in this august House. I request you to kindly give me some extra time. Moreover, this is my pet project. Actually, it was initiated by me in the XIV Lok-Sabha with the help of the then Minister of Transport Department Mr. T. R. Balu. It was brought in Parliament in the year 2008 and the Bill was also passed. The State Government was acquired the land, for which the farmers have been encroached long back and we have brought it into the system. But, unfortunately, in the year 2013-14 nothing was happened and the then Ministry of Transport Department could able to move. In this connection, I have put lot of questions in Parliament. They also insisted for the detailed report and later the Government has changed. I can definitely say that because of the initiation of the Hon'ble Chief Minister this project we could able to move. This is an important project for the costal people. If we see from Kakinada to Pondicherry, earlier it was Kakinada to Chennai and subsequently, it has been extended to Pondicherry. My colleague Dr M.V.V.S. Murthi also posed very important question and I am extending compliment for putting proper question in this august House. This costal area in Andhra, from Kakinada to Pulicaut is about 921 K.M. The total project length is about 1,078 to 1,100 K.M. Actually, this project consists of lot of stations and various other things. If you see in Prakasam District particularly in Kothapatnam area and Nellore District the CARGO was coming and going out. It is very cheapest system Sir. The travelling distance of 1 K.M. if it is by Road its cost is Rs.1/- if it is by Rail its cost is 65 paisa and if it is by Boat its cost is only 32 paisa. By modernization of Buckingham canal, we can develop tourism also. We can also run boat cruises**.** Chairman Sir, I am asking the Hon'ble Minister for Water Resources through you is, as to how this project is going to be implemented by the State Government? Earlier, it was a centrally sponsored project. Whether it was funded by the Central Government, State Government, Cost sharing basis or on BOT basis ?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, మద్రాసు ప్రెసిడెన్సీలో 1837 లో ఎన్నూరు పోర్టు నుండి విజయవాడ వరకు ఈ బకింగ్ హామ్ కెనాల్ ఏర్పాటయ్యింది. దాని తరువాత 1878 నాటికి ఈ కెనాల్ సిస్టం పూర్తయ్యింది. అయితే, 1965-1966, 1976లో వచ్చిన సైక్లోన్స్ వల్ల ఈ కెనాల్ సిస్టం దెబ్బతింది. 1975 వరకు విజయవాడ వరకు ఈ బకింగ్ హామ్ కెనాల్ సిస్టం ద్వారా జల రవాణా జరిగింది. తరువాత గౌరవ సభ్యులు డా.ఎం.వి.వి.ఎస్. మూర్తి గారు, శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పినట్లుగా 2008లో ప్రారంభమైన ఈ కాలువ పునర్నిర్మాణ ప్రక్రియని, 2010-2014లో పక్కనపెట్టడం జరిగింది. మొన్నటి ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ షిప్పింగ్ గానివ్వండి, ఇన్‌ల్యాండ్ వాటర్ అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున జల వనరుల శాఖకు ఈ బాధ్యతని అప్పగించడం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చొరవ తీసుకుని, కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారితో, సంబంధిత శాఖామాత్యులు గడ్కరీ గారితో కూడా మాట్లాడి ఎట్టి పరిస్థితుల్లో కూడా మొదటి ఫేజ్ కాకినాడ నుండి పుదుచ్చేరి వరకు టేకప్ చేయాలని, వేగవంతం చేయాలని కార్యక్రమాలు తీసుకున్నారు.

కాకినాడ కాలువ సుమారు 50 కిలోమీటర్లు. కాకినాడ నుండి రాజమండ్రి వరకు ఉంటుంది. గోదావరి నది భద్రాచలం నుండి రాజమండ్రి వరకు 171 కిలోమీటర్లు. అదేవిధంగా ఏలూరు కాలువ రాజమండ్రి నుండి విజయవాడ వరకు 74 కిలోమీటర్లు. గోదావరి-ఏలూరు కాలువ రాజమండ్రి నుండి ఏలూరు వరకు 64 కిలోమీటర్లు. కృష్ణా-ఏలూరు కాలువ ఏలూరు నుండి విజయవాడ వరకు 157 కిలోమీటర్లు. కృష్ణా నది వజీరాబాద్ నుండి విజయవాడ వరకు 113 కిలోమీటర్లు. కొమ్మమూరు కాలువ విజయవాడ నుండి పెద గంజాం వరకు 318 కిలోమీటర్లు. ఉత్తర బకింగ్ హామ్ కాలువ పెద గంజాం నుండి చెన్నై వరకు 110 కిలోమీటర్లు. దక్షిణ బకింగ్ హామ్ కాలువ చైన్నై నుండి మరక్కనం వరకు 22 కిలోమీటర్లు. మొత్తం 1078 కిలోమీటర్లు. దాంట్లో 888 కిలోమీటర్లు మన ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటుంది. ఇంతకుముందు క్లాస్-1 కేటగిరీలో ఉండేది, దాన్నిప్పుడు మనం క్లాస్-3 కేటగిరీకి మార్చడం వల్ల 100 మెట్రిక్ టన్నుల వెస్సెల్ కాకుండా, 500 మెట్రిక్ టన్నుల నుండి 1000 మెట్రిక్ టన్నుల వరకు కూడా మనం జల రవాణా చేసుకునే అవకాశం ఉంది. దానికి సంబంధించిన సర్వే వర్క్ అంతా జరుగుతూ ఉంది. దీంట్లో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. దానికి సంబంధించిన టెండర్లను కూడా పిలవడం జరిగింది. సెప్టెంబరు, 15 కల్లా భూమి లభ్యత కానివ్వండి, కాలువల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూముల సర్వేలు గానివ్వండి పూర్తి చేసి, పూర్తి స్థాయిలో డిపిఆర్‌లు డిసెంబరు, 2015 కల్లా పూర్తి చేసి, రాబోయే నాలుగేళ్లలో ఫేజ్-1 పనులు కాకినాడ నుండి పుదుచ్చేరి వరకు వేగవంతం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి పనిచేస్తాము. దీనికి సంబంధించిన కార్యాలయాన్ని కూడా విజయవాడలో జల వనరుల శాఖ డిపార్టుమెంటులో ఇవ్వడం జరిగింది. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. త్వరితగతిన డిపిఆర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాము.

Dr.M.V.V.S.MURTHI: I would like to ask only single supplementary. ఇందులో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్‌వాల్వ్ అయ్యి ఉన్నాయి కాబట్టి, పుదుచ్చేరి వరకు డిపిఆర్‌లు తయారు చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. అంటే తమిళనాడు కూడా ఇందులో కాంకరెన్స్ ఇచ్చిందా? ఒకవేళ కాంకరెన్స్ ఇస్తే, ఇరు ప్రభుత్వాలు కలిపి డిపిఆర్ తయారు చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్)ః అధ్యక్షా, ఇది మా ఏరియాకు సంబంధించినది. మంత్రి గారు 50ః50 భాగస్వామ్యంలో బకింగ్ హామ్ కెనాల్ పనులు చేపడతామన్నారు. మనకున్న

ఫైనాన్షియల్ సిట్యువేషన్‌లో కేంద్ర ప్రభుత్వం 75 శాతం లేదా 90 శాతం ఇచ్చే అడిషనల్ డిమాండ్స్, స్పెషల్ ప్యాకేజీల్లో కలిపి అది అత్యంత ముఖ్యమైనది. కాలుష్యం తగ్గించుకోవచ్చు. ట్రాన్స్‌పోర్టు పరంగా రోడ్ల మీద ఉండే రద్దీని తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, 90 శాతం మనం డిమాండ్ చేసే అవకాశం ఉంది. అప్రాక్సిమేట్‌గా డిపిఆర్ తయారు చేస్తున్నారు కాబట్టి మొత్తం ఎంత వేల్యూ కావొచ్చు అనేది ఒకటి చూడాలి. మా ఏరియాలోనే ఆ కెనాల్ ప్రవాహం ఉంటుంది, నా కాన్‌స్టిట్యూయెన్సీ గుండా పోతుంది. కెనాల్ ఏరియా చాలా వరకు కబ్జాలో ఉంది. ఆల్‌మోస్ట్ ఈ కెనాల్ ఫంక్షనింగ్ ఆగిపోయింది. ఎక్కడికక్కడ ఈ రొయ్యలసాగు చేసే వాళ్లు, ఇండస్ట్రియలిస్టులు అడ్డుకట్టలు వేసి అక్రమంగా బ్రిడ్జిలు కూడా కట్టేశారు. కాబట్టి, డిపిఆర్ కంటే ముందు చేపట్టాల్సిన ప్రక్రియ ఏమంటే – మొత్తం సర్వే చేసి, టెండర్లు పిలిచే నాటికి దాని తాలూకు భూమినంతటినీ పొసెషన్‌లోకి తీసుకోవాల్సిన అవసరముంది.

ఉ.**10.40 & 10.50**

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, దీనికి సంబంధించిన ఖర్చునంతటిని కేంద్ర ప్రభుత్వమే పూర్తి స్థాయిలో భరిస్తుంది. ఏదైతే క్లాస్–3లో డ్రాఫ్ట్, depth of water కూడా 1.7 మీటర్లు నదిలో ఉంటుంది. కాలువలో 2.2 మీటర్లు ఉంటుంది. అదే విధంగా, bottom width of the Canal కూడా నదిలో 50 మీటర్లు ఉంటుంది. కాలువలో 40 మీటర్లు ఉంటుంది. అదే విధంగా horizontal clearance piers మధ్య దూరం కూడా నదిలో 50 మీటర్లు, కాలువలో 40 మీటర్లు ఉంటుంది. ఇది 500 టన్నుల నుండి 1000 టన్నుల వరకు కూడా ఈ vessel కు వెసులుబాటుగా అన్ని జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది. ఖర్చు మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి ః అధ్యక్షా, తమిళనాడు ప్రభుత్వం concurrence ఇచ్చిందా అని అడిగిన దానికి సమాధానం రాలేదు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు ః అధ్యక్షా, ఇది కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. సంబంధిత షిప్పింగ్ శాఖ మరియు ఇన్‌ల్యాండ్ వాటర్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు టేకప్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ రాష్ట్ర పరిధిలో పనులు చేయించడంలో ఇరిగేషన్, వాటర్ ఇవన్నీ ఉన్నాయి కాబట్టి కెనాల్ సిస్టంలో నీటి పంపిణీ విషయంలో మేము కూడా జాగ్రత్తలు తీసుకోవాలి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. తమిళనాడు ప్రభుత్వంతో కూడా ఇన్‌ల్యాండ్ వాటర్ వాళ్లు సంప్రదింపులు జరుపుతున్నారు. అక్కడ ఏమైనా ఇబ్బంది వచ్చినా సరే రాష్ట్ర ప్రభుత్వం ముందు మన రాష్ట్ర పరిధిలో ఈ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేస్తాము.

## అనంతపురం నుండి కృష్ణగిరికి, కుప్పం మీదుగా 4 లైన్ల రహదారి

ప్రశ్న నెం. 8247 (22)
శ్రీ రెడ్డివారి రెడ్డప రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) చిత్తూరు జిల్లాలో 4వ జాతీయ రహదారిలో 4 లైన్లకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయా?

ఆ)	కుప్పం మీదుగా అనంతపురము నుండి కృష్ణగిరి వరకు జాతీయ రహదారిని 4 లైన్లుగా వేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి (శ్రీ సిద్ధా రాఘవరావు)

అ)	లేదండీ.

అయితే, రూ.1213.55 కోట్ల అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయంతో చిత్తూరు జిల్లా పరిధి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెళుతున్న 133/360 కి.మీ. నుండి 216/916 వరకు [ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాత 4వ జాతీయ రహదారిలోని 83.55 కి.మీ. నిడివిని రెండు కొత్త జాతీయ రహదారులలో భాగంగా అంటే; 62 కి.మీ. పొడవుగల 69వ జాతీయ రహదారి (అంటే; కర్నాటక / ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుండి చిత్తూరు వరకు) మరియు 21.55 కి.మీ.గల 40వ జాతీయ రహదారి (అంటే; చిత్తూరు నుండి ఆంధ్రప్రదేశ్/తమిళనాడు సరిహద్దు వరకు) చేయడమయింది) 4వ జాతీయ రహదారిలోని 4 లైన్లకు సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) ను ఇపిసి విధానం క్రింద మంజూరు కోసం భారత ప్రభుత్వ, ఆర్‌టిహెచ్ మంత్రిత్వ శాఖకు సమర్పించడమయింది. అంచనా మంజూరు అందవలసి ఉంది. భూ సేకరణ సమస్యలు పరిష్కారం కాబోతున్నాయి. ఈ డిపిఆర్లను వెంటనే పూర్తి చేసి వెంటనే టెండర్లు ఆహ్వానించే పరిస్థితి వస్తోంది.

ఆ)	లేదండీ. అంటే ఆ ఏరియాలో రెండు లైన్ల రహదారి మాత్రమే ఉంది. దానికి ఇప్పుడు 10 మీటర్ల రోడ్డుగా వెడల్పు చేయబోతున్నాము. దీనిలో మొత్తం నాలుగు ప్యాకేజీలున్నాయి. ఈ నాలుగు ప్యాకేజీలలోని మొదటి రెండు ప్యాకేజీలకు సంబంధించి పనులు పురోగతిలో ఉన్నాయి. మూడవ ప్యాకేజీ వచ్చేటప్పటికి డిపిఆర్ స్టేజీలో ఉంది. నాల్గవ ప్యాకేజీకి సంబంధించి వర్క్ మొన్ననే అవార్డు అయింది. గత 12 రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు దీనికి కుప్పంలో inaugurate చేశారు. నాల్గవ ప్యాకేజీలో రూ.271కోట్ల ఖర్చుతో పలమనేరు నుండి కృష్ణగిరి వరకు రోడ్డు పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆ ఏరియాలో కూడా ఎక్కువ curves ఉన్నాయి. వాటిని ముందుగా straight చేయాలనే ఉద్దేశ్యంతో వీటన్నింటిని డిపిఆర్‌ల ద్వారా భూ సేకరణ చేసుకొని, అక్కడ ప్రజానీకాన్ని ప్రమాదాల నుండి రక్షించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (స్థానిక సంస్థలు) : అధ్యక్షా, ముఖ్యమైన రోడ్డును టేకప్ చేశారు. మిగిలిన రోడ్లను కూడా క్రమేణా టేకప్ చేస్తామని చెప్పారు. ఇప్పటికే టెండర్లను పిలిచారు. కాని, కర్ణాటక బోర్డర్ నుండి రాణిపేట వరకు బెంగుళూరు నుండి చెన్నైకు చిత్తూరు మీదగా, పలమనేరు మీదగా వెళ్లే జాతీయ రహదారి ఉంది. కర్ణాటక వాళ్లు వాళ్ల బోర్డరు వరకు నాలుగు లైన్ల రహదారిగా చేసుకున్నారు. కాని, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు లైన్ల రహదారిగా చేయకుండా అలాగే వదిలేశారు. అది ఎప్పటి లోపు పూర్తి చేస్తారు? రెండవది, పూతలపట్టు నుండి నాయుడుపేట వరకు కూడా నాలుగు లైన్ల రహదారిని చేయాలి. అది కూడా జాతీయ రహదారి అయింది. అక్కడ కూడా ఎక్కువ ప్రమాదాలు జరిగి ఎక్కువ మంది చనిపోతున్నారనే విషయాన్ని నిన్న బాబు రాజేంద్రప్రసాద్ గారు కూడా చెప్పారు. దానిని కూడా నాలుగు లైన్ల రహదారిగా చేయడానికి ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా? మూడవది, చిత్తూరు నుండి కడపకు వెళ్లే జాతీయ రహదారిని కర్నూలు వరకు నాలుగు లైన్ల రహదారిగా చేయాలి. అదే విధంగా, అక్కడ 20 కిలోమీటర్ల రేడియస్‌లోనే మూడు రైల్వే గేట్లు వస్తున్నాయి. ఏదైనా రైలు వస్తున్నప్పుడు ఆ

మూడు గేట్లను మూసివేస్తే అక్కడ గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. అది చిత్తూరు నుండి తిరుపతికి వెళ్లే మార్గం. ఆ రహదారిలో బెంగుళూరు నుండి, చిత్తూరు నుండి , రాయవేలూరు నుండి వచ్చే వాహనాలన్నీ అక్కడ నిలిచిపోయి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి కాబట్టి ఆ జాతీయ రహదారి మీద ఆ మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలను ఎప్పుడు నిర్మిస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. పలమనేరు-చిత్తూరు-రాణిపేట రోడ్డును ఎప్పుడు 4 లైన్ల రహదారిగా చేస్తారు? నాయుడుపేట, పూతలపట్టు రోడ్లు కూడా జాతీయరహదారులే. వాటిని ఎప్పుడు నాలుగు లైన్ల రహదారిగా చేస్తారో చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు (నామినేటెడ్) : అధ్యక్షా, అనంతపూర్ -కుప్పం- కృష్ణగిరి రోడ్డును జాతీయ రహదారిగా చేసే విషయంలో ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని మంజూరు చేయించినందుకు ముందుగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రహదారి మధ్యలో వి.కోట అనే పట్టణం ఉంది. వి.కోటకు బై-పాస్ రోడ్డు లేకుండా ఉండడంతో చాలా ట్రాఫిక్ నిలిచిపోతుంది. వి.కోట దగ్గర బై-పాస్ రోడ్డు చాలా ముఖ్యం. ఈ జాతీయ రహదారిలో భాగంగానే వి.కోట దగ్గర బై-పాస్ రోడ్డును మంజూరు చేయించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రెడ్డపరెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, అనంతపూర్ నుండి కృష్ణగిరి వెళ్ళే రహదారి మొత్తం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదే. దీనికి కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం లేదు. ఇప్పుడు 7 మీటర్ల నుండి 10 మీటర్ల వరకు రోడ్డును వెడల్పు చేస్తున్నామంటున్నారు. Is it from Anantapur to Krishnagiri? ఇంతకుముందు శ్రీనివాసులు గారు చెప్పినట్లుగా.. బై-పాస్ రోడ్లను వి. కోట మరియు పుంగనూర్ల వద్ద ఏర్పాటు చేయాలి. పుంగనూరు వద్ద చిన్న, చిన్న వాహనాలు, జీపులు వెళ్లడం కూడా కష్టంగా ఉంటే అటువంటి రోడ్డు మీద పొడవైన వాహనాలు రావడంతో అక్కడ పరిస్థితి చాలా horrible గా ఉంది. అక్కడ బై-పాస్ రోడ్డు కోసం సర్వే కూడా నిర్వహించారు. That is entirely in the State jurisdiction. It has nothing to do with Centre. ఎంత త్వరగా expedite చేస్తే అంత త్వరగా you will save so many lives. అదే విధంగా ఎన్.హెచ్-4 గురించి దాదాపు 10 సంవత్సరాల నుండి ప్రశ్న వేస్తూనే ఉన్నాము. నేను అప్పుడు కూడా చెప్పాను. It is a shame on our part that when Tamilnadu has completed the Road and Karnataka has completed the Road, Andhra Pradesh part has remained like that. Mainly it is concerned with the Central Government. Correspondence is going on between Central Government and State Government. కొంత కాలమేమో ఎన్.హెచ్ చేయాలని, కొంతకాలమేమో ఎన్.హెచ్.ఎ. ఐ. చేయాలని చెప్పి కాలయాపన చేస్తూ ఒక నిర్ణయానికి రాలేక, మరల ఆలోచనలను మార్చుకుంటున్నారు. బంగారుపాళ్యం, పలమనేరు ఏరియాలో రోడ్డు ప్రమాదాల వల్ల అయితే చాలామంది చనిపోతున్నారు. ఇది ఒక టైం ఫ్రేం. కాబట్టి, ఎన్.హెచ్.219ను సుమారుగా ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అదే విధంగా, ఎన్.హెచ్-4 గురించి ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పెద్ద ఎస్టాబ్లిష్‌మెంట్ ఉంది. అక్కడ దాదాపు 10, 15 మంది కమీషనర్లు, ప్రత్యేక కమీషనర్లుగా చేస్తున్నవారున్నారు. కేంద్రప్రభుత్వంతో కో-ఆర్డినేటు చేసుకొని వీలైనంత త్వరగా అనుమతులు పొందే విధంగా ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఎన్.హెచ్-216 కోసం రూ.2200కోట్లు కేటాయించినట్లు, అనుమతులు మంజూరు అయినట్లు మీడియాలో వార్తలు రావడం చూశాను. I don't know whether it is correct or not. అది మంజూరు అయిందా లేదా తెలియజేయాలని కోరుతున్నాను. రెండవది, దానిని నాలుగు లైన్లగా చేస్తే ఎన్.హెచ్.-5 నుండి కాకుండా ఎన్.హెచ్.-216 ద్వారా వాహనాలు వెళితే కలకత్తా వెళ్లడానికి దాదాపు 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఎన్.హెచ్.-5 మీద ట్రాఫిక్ ఒత్తిడి కూడా

తగ్గుతుంది. కాబట్టి ఎస్.హెచ్.216 పరిస్థితి ఏమిటి? దానిని త్వరగా నాలుగు లైన్ల రహదారిగా చేయడానికి ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా దయచేసి చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్ (స్థానిక సంస్థలు, అనంతపురం) : అధ్యక్షా, అనంతపూర్ నుండి కృష్ణగిరి రోడ్డు అంటే బళ్లారి బోర్డరు మొదలుకొని అనంతపూర్ వరకు రోడ్డును వెడల్పు చేయడానికి అనుమతులు మంజూరు చేయబడ్డాయి. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. పనులు కూడా ప్రారంభించబోతున్నారు. మంత్రి గారిని ఈ సందర్భంగా కోరేదేమిటంటే.. ఆ రోడ్డు నా నియోజక వర్గంలోని ఉరవకొండ టౌన్ లిమిట్స్‌లో పాస్ అవుతుంది. అక్కడ ఆ రోడ్డు పాస్ అయ్యే దగ్గర ఐదారు కిలోమీటర్లు మాత్రం నాలుగు లైన్ల రహదారిగా చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే.. ఈ రోడ్డు మొత్తం 7 మీటర్ల నుండి 10 మీటర్ల వరకు వెడల్పు చేయాలని ప్రతిపాదనలు పెట్టారు. టౌన్ లిమిట్స్‌లో నాలుగు లైన్ల రహదారిగా వెడల్పు చేస్తే అక్కడ ట్రాఫిక్ తగ్గుతుంది కాబట్టి దీనిమీద ప్రత్యేకంగా నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు, కృష్ణ) : అధ్యక్షా, మచిలీపట్టణం కృష్ణా జిల్లాకు జిల్లా కేంద్రం. విజయవాడ రాజధానిగా అభివృద్ధి చేయబడుతోంది. మచిలీపట్టణంలో పోర్టు రాబోతుంది. విజయవాడ నుండి మచిలీపట్టణం వరకు నాలుగు లైన్ల రహదారి చేస్తామని చెప్పి ఎస్.హెచ్-9లో కలిపారు కానీ, గత పది సంవత్సరాలుగా వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారు. దానిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే, విజయవాడకు అవుటర్ రింగ్ రోడ్డు చాలా కాలం నుండి పూర్తి కాకుండా ఉంది. సగం పూర్తయి, సగం పూర్తి కాకుండా ఉంది కాబట్టి అది ఎప్పటిలోపు చేస్తారు? అలాగే నేను నిన్న అత్యంత ముఖ్యమైన దాని గురించి అడిగాను. తిరుమల కొండకు వెళ్లే భక్తులకు ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తున్నాయి. నాయుడుపేట-పూతలపట్టు రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా?

శ్రీ సిద్ధా రాఘవరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు గాలి ముద్దు కృష్ణమనాయుడు గారు మాట్లాడుతూ, కర్ణాటక నుండి రాణిపేట వరకు నాలుగు లైన్ల రహదారి ఉందా? లేదా? అని అడగడం జరిగింది. అలాగే, నాయుడుపేట నుండి పూతలపట్టుకు వెళ్లే రహదారిని కూడా నాలుగు లైన్ల రహదారిగా చేయాలని అడగడం జరిగింది. వీటిని నాలుగు లైన్ల రహదార్లుగా చేయడానికి ప్రతిపాదనలు డిపిఆర్ ప్రిపరేషన్‌లో ఉన్నాయి. అక్కడ చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. అది యాక్సిడెంట్ జోన్ అయిపోయింది. డిపిఆర్స్ వచ్చిన వెంటనే టెండర్లను పిలిచి వీలనైంత త్వరగా నాలుగు లైన్ల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుంటాము. అలాగే, చిత్తూరు నుండి తిరుపతి వచ్చే మార్గంలో మూడు రైల్వే గేట్లు ఉన్నాయి. నిన్న జరిగిన రోడ్డు సేఫ్టీ మీటింగ్‌లో కూడా వీటి గురించి ముఖ్యమంత్రి గారు కూడా ప్రస్తావించడం జరిగింది. అక్కడ మూడు ఆర్ఓబిలను నిర్మించడానికి వెంటనే Detailed Project Reports ను తయారుచేయించి, వెంటనే టెండర్లను పిలవాలని ముఖ్యమంత్రి గారు రాత్రి జరిగిన సమావేశంలో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏమైనప్పటికీ, రోడ్లకు సంబంధించి ఎక్కడైతే ఇబ్బందులున్నాయో వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను. అలాగే, శ్రీనివాసులు గారు వి.కోట బై-పాస్ గురించి అడగడం జరిగింది. వి.కోట బై-పాస్‌కు సంబంధించి డిపిఆర్‌ను తయారుచేయడం జరుగుతోంది. డిపిఆర్ వచ్చిన వెంటనే టెండర్లను పిలవడం జరుగుతుంది. అలాగే, రెడ్డప్ప రెడ్డి గారు ఎస్.హెచ్-4

గురించి అటు తమిళనాడు గాని, ఇటు కర్ణాటక గాని, బంగారు పాళ్యం దగ్గర సమస్య ఉందని వారు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అటు తమిళనాడు పార్ట్, కర్ణాటక పార్ట్ క్లియర్ అయినా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పార్ట్ క్లియర్ కాలేదని వారు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీని మీద వెంటనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగా, కేశవ్ గారు మాట్లాడుతూ, అనంతపూర్ నుండి కృష్ణగిరి రోడ్డు మొత్తం తమ నియోజకవర్గం నుండే వెళుతుందని వారు ప్రస్తావించడం జరిగింది. ఉరవకొండ పట్టణం దగ్గర తప్పకుండా ఐదు కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని ఇవ్వాలని వారు కోరడం జరిగింది. దీనికి సంబంధించి కూడా డిపిఆర్‌ను తయారుచేయించి ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది. రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రస్తావించిన విజయవాడ అవుటర్ రింగ్ రోడ్డు గురించి కాని, నాయుడుపేట-పూతలపట్టు రోడ్డు నాలుగు లైన్ల రహదారిగా చేయడానికి అవసరమైన డిపిఆర్‌ను తయారుచేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వాటి మీద తప్పకుండా చర్యలు తీసుకొని ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. విజయవాడ-మచిలీపట్టణం రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరించే విషయంలో ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగింది. డిపిఆర్స్ పూర్తి అయినాయి. గతంలో పిలిచిన టెండర్లు ఏ కారణం వల్లనో రద్దు చేయడం జరిగింది. మరల ఇప్పుడు కొత్తగా ప్రతిపాదనలు పంపించి, టెండర్లను పిలవడం జరిగిన తరువాత పనులను వెంటనే ప్రారంభించడం జరుగుతుంది. ఎన్.హెచ్-216 మీద ఒకసారి రెవ్యూ చేసి సభ్యులు చెప్పిన సమస్యలన్నింటిని పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏదేమైనప్పటికి, గత 10 సంవత్సరాల నుండి రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం 15 నెలల్లో దాదాపు రూ.8000కోట్లు రోడ్లపై వెచ్చించి, రాష్ట్రంలో ఎక్కడైతే రోడ్లు బాగా లేవో వాటిని బాగు చేయించడం జరుగుతోంది. వాటి మీద ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేకమైన దృష్టిని పెట్టడం వల్ల ఆయా ప్రాంతాలలో పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వాటిని వెంటనే పరిష్కరిస్తామని సభకు హామీ ఇస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

## ప్రైవేటు ఆసుపత్రులలో కన్సల్టేషన్ ఛార్జీలు

ప్రశ్న నెం. 8435 (23)
శ్రీ టి.డి.జనార్ధన్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రైవేటు ఆసుపత్రులలో కన్సల్టేషన్ ఫీజులు మరియు డయాగ్నోస్టిక్ ఛార్జీలను వసూలు చేయడానికి సంబంధించి ఏవేని నియమ, నిబంధనలు ఉన్నాయా?

ఆ) అయితే ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డాక్టర్. కామినేని శ్రీనివాస్)

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అయితే, “2007, ఆంధ్రప్రదేశ్ అల్లోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థలు (నమోదు మరియు క్రమబద్ధీకరణ) నియమావళిలోని 9(ఎ) నియమం ప్రకారంగా” సంస్థలు రోగుల ప్రయోజనార్థం వారికి సమకూరుస్తున్న సేవలకు సంబంధించి ప్రతీ సేవకు ఛార్జీ చేస్తున్న రేట్లను స్థానిక మరియు ఆంగ్ల భాషలలో రిసెప్షన్ కౌంటర్ వద్ద ప్రదర్శించాలి.

శ్రీ టి.డి. జనార్ధన్ (నామినేటెడ్): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తమ సమాధానంలో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని, అవకాశం లేదని చెప్పారు. దీనికి అవకాశం లేకపోతే ప్రజలు ప్రమాదంలో పడతారని నేను తెలియచేస్తున్నాను. ఎందుకంటే, కార్పొరేట్ ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా డబ్బు వసూలు చేస్తూ, ప్రజలను లూటీ చేస్తున్నాయి. గత పది సంవత్సరాల నుండి అసలు వాటిపై ఎలాంటి నియంత్రణే లేకుండా పోయింది. ఒక మంచి ఉద్దేశ్యంతో పెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ఒక ట్రస్టును బాగు చేయడానికి ఉపయోగపడింది కాని ప్రజలకు ఉపయోగపడింది తక్కువ. ఇలాంటి విపరీత పోకడల వల్ల, కార్పొరేట్ ఆసుపత్రులు చేసే ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే చివరకు ప్రజలు తమ తమ ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకోవలసిన పరిస్థితి వస్తుంది. అలాంటి పెద్ద ఆసుపత్రులకి వెళ్లాలంటే వారు భయపడుతున్నారు. గతంలో ఏమి జరిగినా సరే, ఈ ప్రభుత్వం మాత్రం వీటిమీద దృష్టిని పెట్టి ప్రజలకు సరసమైన ధరలకు, నాణ్యమైన వైద్య సేవలు అందించే విధానాన్ని తీసుకురావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే, వారిచ్చిన సమాధానంలో సెంట్రల్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ని అమలుచేయాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. దాని వల్ల నియంత్రణ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం అనుకుంటే చట్ట సభలో ఏ చట్టం చేసినా అది అమలులోకి వస్తుంది. ఇది బాగుంటుందా, అది బాగుంటుందా వారే ఆలోచించి చేయాలి. ఇప్పటికే సెంట్రల్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ను మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఏది ఏమైనా సరే, కార్పొరేట్ ఆసుపత్రుల బారి నుంచి ప్రజలను కాపాడవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ఇంతవరకు నియమనిబంధనలు లేవండీ అని అంటే అది ఓ.కె. కాని ఇకముందైనా వాటిని రూపొందించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా తెలుపవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైద్య పరీక్షల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ఇందులో ఎంత స్కామ్ జరుగుతున్నదంటే డాక్టర్ ఒక ప్రిస్క్రిప్షన్ రెండువేల ఐదు వందల రూపాయలకు రాసినట్లయితే, అందులో వెయ్యిరూపాయల ముడుపులు చేతులు మారుతుంటాయి. ఈ విధంగా డాక్టర్లకి అనైతికంగా ముడుతున్న కిక్‌బ్యాక్స్ గురించి ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. అలాగే డాక్టర్ల కన్సల్టేషన్ ఫీజుల విషయంలో కూడా ఎవరి ఇష్టమొచ్చినట్లు వారు ఛార్జ్ చేస్తున్నారు. ఇది మానవతకు సంబంధించిన విషయం. ఎందుకు ఇటువంటి తేడాలుంటున్నాయి? ఎందుకు ఇటువంటి అక్రమాలు జరుగుతున్నాయి? ఈ కిక్‌బ్యాక్స్ ఏమిటి? డాక్టర్లు వసూలు చేసే ఫీజుల విషయంలో తేడాలు ఎందుకు? దీనిని ఒక అవకాశంగా తీసుకొని, వీటన్నింటి మీద ప్రభుత్వం స్పందించి ఒక కమిటీని వేసి, ఒక విధాన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, పాథలాజికల్ ల్యాబ్స్ విషయంలో కాని, వైద్య పరీక్షల విషయంలో ఎంత ఛార్జ్ చేయాలనే విషయంలో CGHS గాని, ESI కార్పోరేషన్ వాళ్లు గాని వాళ్ల పేషంట్లకు రీఇంబర్స్‌మెంట్ చేసే సమయంలో కొన్ని స్టాండర్డ్ రేట్లను వాళ్లు ఎస్టాబ్లిష్ చేసి ఉన్నారు. అవి కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాటిల్లో కూడా చాలా అక్రమాలు జరుగుతున్నాయి. ఇంతకుముందు

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కన్సల్టేషన్‌కు సంబంధించి, వైద్య పరీక్షలకు సంబంధించి అవి ఎక్కడ జరిగినా సరే ఎవరి ఇష్టమొచ్చినట్లు వారు ఫీజులు వసూలు చేయకుండా, ఇంతకంటే ఎక్కువ తీసుకోడానికి వీలు లేదు అంటూ ఒక ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందా?

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం (స్థానిక సంస్థలు, తూర్పుగోదావరి): అధ్యక్షా, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జి.ఓ. నెం.48 , తేదీ 13.5.2015న జారీ చేయడం జరిగింది. దానికి అనుబంధంగా ఈ ఆసుపత్రులను మెరుగుపరచాలనే మంచి ఉద్దేశ్యంతో వేసిన ఈ కమిటీలు ఎనిమిది కేటగిరీలకు సంబంధించి ఉన్నాయి. ఎప్పటిలోగా ఈ 8 కేటగిరిలలో కమిటీలను ఏర్పాటు చేసి, ఆసుపత్రులను అభివృద్ధి చేయగలరో తెలుపవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధన్ గారు చెప్పినట్లు అవకాశం లేదని నేను చెప్పలేదు. నిజంగా ఈరోజు చూస్తే ఎన్.టి.ఆర్ వైద్య సేవ (ఒకప్పుడు దీనిని రాజీవ్ ఆరోగ్య సేవ అని పిలిచేవారు) చాలా పేరు పొందిన పథకం. కానీ, ఈ పథకాన్ని ప్రారంభించి దాదాపు 8 సంవత్సరాలైనా ఈ పథకం క్రింద విడిపోయిన రాష్ట్ర జనాభాలో 3.2 శాతం మందికి మాత్రమే ట్రీట్‌మెంట్ చేయడం జరిగింది. అంటే ఒక సంత్సరంలో 250 మందిలో ఒక్కరికి మాత్రమే ట్రీటీమెంట్ ఇవ్వడం జరిగింది. అంటే ఇది 0.04 శాతం అన్న మాట.

ఉ. 11.00

కానీ, అది చాలా పాపులర్ అయింది. ఊళ్లో అపోలో మరియు ఇతర పెద్ద పెద్ద హాస్పిటల్స్‌కు వెడుతున్నామని చెప్పుకోవడం ఉన్నది. అందుచేత, ప్రైమరీ సెక్టార్‌లో ఈ స్కీము కొంత నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవం. దానిని రెక్టిఫై చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రులకు 21 శాతం మంది ప్రజలు వెడితే, ప్రైవేటు హాస్పిటల్స్‌కు 79 శాతం వెళతారు. అందుకని, ప్రభుత్వంలో ఏవైతే కామన్‌గా చేయగలుగుతామో అటువంటి 133 సేవలను గుర్తించి వాటిని ప్రభుత్వ ఆసుపత్రులలో పెట్టాము. వాటిని తప్పకుండా చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : తమరు గతంలో ఈ సభలో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. జిల్లా స్థాయిలోని జనరల్ హాస్పిటల్స్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. ఖాళీలు లేకుండా డాక్టర్లను భర్తీ చేస్తామని కూడా అన్నారు. దాని గురించి చెప్పండి.

డా. కామినేని శ్రీనివాస్ : ఇప్పటికే, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ స్థాయిలో అన్ని రిక్రూట్‌మెంట్స్ జరిగాయి. ఇప్పుడు డైరెక్టర్, ఏపివివిపి కింద ఉన్నటువంటి పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నాము. తరువాత డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కింద అంటే ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లను తీసుకుంటాము. డా. ఎమ్. గేయానంద్ గారు చెప్పినట్లు ఇవన్నీ మా దృష్టికి వస్తున్నాయి.

డా. ఎమ్. గేయానంద్ : ఎంతమందికి పోస్టింగ్స్ ఇచ్చారు. గత సభలో కూడా ఇదే చెప్పారు.

MR. CHIARMAN : Let the Minister complete his answer.

డా. కామినేని శ్రీనివాస్ : గౌరవ సభ్యులను నేను సభాముఖంగా నేను ఆహ్వానిస్తున్నాను. ఈ విషయం మీద మనం చర్చించాలి కాబట్టి రేపు సా.4.00గం.లకు సెక్రటేరియట్‌లో సమావేశం అవుదాము.

సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో చర్చిద్దాము. సెంట్రల్ యాక్టుని ఇప్పటివరకూ అమలు చేయలేదు. రేటు విషయంలో యూనిఫార్మిటీ లేదు. ఎంత వసూలు చేస్తున్నారో, ఎంత రేటు పెడుతున్నారో తెలియడం లేదు. ఇష్టం ఉంటే వైద్యం చేయించుకుంటున్నారు, లేదా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళుతున్నారు. సెంట్రల్ యాక్టుపైన సభ్యులు శ్రీ గేయానంద్ గారు చెప్పిన అంశాలపైన తప్పకుండా కూర్చుని మాట్లాడుకుందాము. చంద్రశేఖర రావుగారు, రెడ్డి సుబ్రహ్మణ్యం గారు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మేము జీ.వోలు జారీ చేశాము. ఫిలాంత్రఫిస్ట్లు, ఎన్.జి.వోలతో కలిపి హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీలు త్వరలో ఏర్పాటు చేయడానికి జి.వో.లు ఇచ్చాము. పి.హెచ్.సిలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులవరకూ సేవలను మెరుగు పరచేందుకు గాను ఈ కమిటీలను ఏర్పాటు చేయడానికి జీ.వోలను ఇచ్చాము. అందుకు సంబంధించి త్వరలోనే చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి : సార్, ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : రేపు సాయంత్రం 4.00గం. లకు మంత్రిగారితో సమావేశం ఉంది కదా, అప్పుడు మాట్లాడండి.

డా. కామినేని శ్రీనివాస్ : ఇవాళ అన్ని హాస్పిటల్స్ సూపరింటెండెంట్లతో, అలాగే ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో హాస్పిటల్లో శానిటేషన్ను మెరుగుపరచేందుకు గాను సమావేశం ఉన్నది. ఈ రోజు ఈ సమావేశం అయిన తరువాత రేపు సభ్యులతో సమావేశమవుతాము.

డా. ఎమ్. గేయానంద్ : ప్రభుత్వాసుపత్రులలో వైద్యుల ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? గతంలో కూడా నెలలో పూర్తిచేస్తామని చెప్పారు. ఇప్పుడైనా కనీసం ఎప్పటిలోగా ఖాళీలను భర్తీ చేస్తారో చెప్పండి.

డా. కామినేని శ్రీనివాస్ : అసిస్టెంట్ ప్రొఫెసర్లు డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా 320 మందిని ఇప్పటికే రిక్రూట్ చేశాము. అయితే, వీళ్లల్లో ఎక్కువమంది గైనకాలజిస్టులు ఉన్నారు. ఎందుకంటే ఈ రాష్ట్రంలో ఐఎమ్ఆర్, ఎమ్ఎమ్ఆర్ ఎక్కువ ఉంది. గైనకాలజిస్టులను, peediatrician లను కలిపి ఎమ్సిహెచ్ టీములని అంటాము. కాబట్టి వారిని ఎక్కువమందిని తీసుకుని వాళ్లందరినీ ముందు మెడికల్ కాలేజీలలో నియమించాము. ఈ స్పెషలిస్ట్లను నియమించుకోవడం మరియు ఎమ్ సిహెచ్ టీమ్స్ వల్ల మదర్స్ అండ్ చిల్డ్రన్ మోర్టాలిటీ రేటును తగ్గించుకోవచ్చు. ఇప్పటికి 320 మంది జాయిన్ అయ్యారు. మళ్లీ ఇంకొంతమంది జాయిన్ అవడం కోసం రీ-నోటిఫికేషన్ ఇస్తున్నాము. 541 మంది నియామకం కోసం ఫైల్ ఫైనాన్స్లో ఉన్నది. రేపు ఆర్థిక శాఖ వారితో కూడా సమావేశం ఉన్నది.

## అంబేద్కర్ ఫార్మింగ్ సొసైటీకి భూ కేటాయింపు

ప్రశ్న నెం. 8215 (24)
శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రాపురం మండలం, ద్రాక్షారామం గ్రామంలోని అంబేద్కర్ వ్యవసాయ సొసైటీకి పట్టాలను జారీ చేయాలని హైకోర్టు ఆదేశించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఇప్పటివరకూ పట్టాలను జారీ చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి, సొసైటీ సభ్యులకు ఎప్పటిలోగా పట్టాలను అందిస్తారు?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి):

అ) అవునండీ.

ఆ) 27-08-2013 వ తేదీగల రిట్ పిటీషన్ నెం. 30565 / 2012లో జారీ చేసిన ఉత్తరువులను గౌరవ హైకోర్టు, 14-11-2013వ తేదీ గల డబ్ల్యు.ఎ.నెం.1960 / 2013లో సవరించింది. సదరు ఉత్తరువుల ప్రకారం, 1980 నుండి 2011 వరకు వారు క్లెయిం చేసిన విధంగా భూముల సాగు / స్వాధీనతపై దస్తావేజుల సాక్ష్యాన్ని దాఖలు చేయడంలో, అంబేద్కర్ వ్యవసాయ సొసైటి విఫలమయింది. తదనుసారంగా సదరు సొసైటి సమర్పించిన దరఖాస్తును తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం మండల తహసీల్దార్ తిరస్కరించారు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలోని రామచంద్రాపురం మండలం, ద్రాక్షారామం గ్రామంలోని సర్వే నెం. 135 4 / 2, 135, 410, 144, 162 లలో దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. దానికి సంబంధించి పట్టాలు ఎసైన్ చేయడంలేదని ట్రయల్ కోర్టు వారిని కోరగా, వారు పరిశీలించి పట్టాలు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చారు. అయినా, ప్రభుత్వం స్పందించకపోతే, మరల సింగిల్ జడ్జి దగ్గర రిట్ పిటీషన్ ఫైల్ చేశారు. The Hon'ble High Court directed the assignment of the above mentioned land to the Petitioner 's Society, if necessary, by changing the classification of the land within three months from the date of receipt of this Order అని హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది. అవసరమైతే క్లాసిఫికేషన్ మార్పు చేసైనా సరే వాళ్లకు ఎసైన్ చేయమని ఆర్డర్ ఇచ్చింది. దాని మీద ఆర్‌డివో డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తే, ఆ డివిజన్ బెంచ్ కూడా upheld the order of the single judge అని ఇచ్చారు. కానీ, ఇప్పటివరకూ పట్టాలు మాత్రం ఇవ్వలేదు. All the Members of Ambedkar Farming Society belong to Scheduled Caste. అక్కడ అదే సమాధానం, ఇక్కడ మంత్రిగారు కూడా అదే సమాధానం చెబుతున్నారు. పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లు అయింది మా పని. ఒక భూస్వామి చేతిలో ఉన్న ఐదెకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని వెంటనే షెడ్యూల్డు కులాల వారికి పట్టాలు ఇవ్వమని హైకోర్టువారు ఆర్డర్ ఇచ్చినా కూడా, స్థానికంగా ఉండే ఆర్‌డివో ఆ భూస్వాములతో కొల్యూడ్ అవుతున్నారు. కాబట్టి, మంత్రిగారు దృష్టి సారించి మరొకసారి ఒక అధికారిని పంపించి వెరిఫికేషన్ చేయాలని కోరుతున్నాను. కాకపోతే, మేము కంటెంప్ట్‌కి వెళతాము. అందులో ఏమీ అనుమానం లేదు. అంతవరకూ తెచ్చుకోవద్దు. ఒక భూస్వామి దగ్గర ప్రభుత్వ భూమి ఉండడం ఎంతవరకు ధర్మం? హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పుడు కూడా దానిని పాటించకపోవడం న్యాయం కాదు సార్, కాబట్టి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ. 11.10

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, దానిపై హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఆ హైకోర్టు ఆర్డర్‌ను అమలుచేయలేమని చెప్పడం అధర్మం సార్. అలా అయితే ఎలా సార్?

మిస్టర్ ఛైర్మన్: పరిశీలించండి.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డి గారు అప్పీలుకు వెళితే సింగిల్ జడ్జి ఆర్డర్‌ను వెకేట్ చేయలేదు. అదికాక, పోరంబోకు భూమిలో ఫీల్డ్ ఛానెల్ ఉన్నప్పుడు ఎటువంటి అనుమతులు

ఇవ్వడకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయి. అయినప్పటికీ, ఆ భూములు స్వాధీనం అయిననాటి నుంచి వారు సాగుచేస్తున్నారు. కాబట్టి ఆర్డర్స్ ప్రకారం వారివద్ద ఉన్న దరఖాస్తులు, మొదలైన వివరాలను ఒకసారి వారు ప్రొడ్యూస్ చేయగలిగితే మరొకసారి పరిశీలించడానికి మేము అనుమతిస్తాము.

శ్రీ ఎం. సుధాకర్‌బాబు: (లేచి నిలబడి) అధ్యక్షా, అది దళితులకు సంబంధించిన సమస్య.

MR. CHAIRMAN: Please take your seat, I am not allowing you. Your name is not there. Please take your seat first. Everybody must cooperate with me. అమ్మా, మీరు చెప్పండి.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: అధ్యక్షా, శాసనసభలో కూడా క్వశ్చన్ అవర్ అయిన తర్వాత మిగిలిన ప్రశ్నలకు సింగిల్ సప్లిమెంటరీ వేయడానికి మొదట ఉన్న సిగ్నేటరీకి మాత్రమే గౌరవ సభాపతి అవకాశం ఇవ్వవలసి ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్: నేను మూడు రోజుల నుంచి అదే చెబుతున్నాను కదా?

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: అధ్యక్షా, తమరు పదేపదే చెబుతున్నారు. ఇది పెద్దల సభ. మీరు చెప్పిన దానిని గౌరవించవలసిన బాధ్యత మాపై ఉంది. అందుకని మేము తప్పకుండా గౌరవిస్తామని కూడా గౌరవ ఛైర్మన్‌గారికి తెలియజేస్తున్నాను.

## నకిలీ పట్టాదారు పుస్తకాలు

ప్రశ్న నెం.8317(25)
శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి గారు (రెవెన్యూ శాఖ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో అనేక నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలను గుర్తించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ; ఆ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ ) అనంతపురము జిల్లాలో జరిగిన నకిలీ పట్టాదారు పాసు పుస్తకాల జారీపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) (శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి):

అ) అవునండీ.

ఆ & ఇ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

**శాసన ప్రశ్న నెం. 8317లోని (బి), (సి) ఖండాలకు సమాధానం**

---

| | |
|---|---|
| బి) అయితే ఆ వివరాలు ఏమిటి, ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి | బి & సి |
| సి) అనంతపురము జిల్లాలో జరిగిన నకిలీ పట్టాదారు పాసు పుస్తకాల జారీ అంశంపై తీసుకున్న చర్య ఏమిటి. | 1) పోలీసు శాఖ అనంతపురము జిల్లాలో 17,100 ఖాళీ, నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను స్వాధీనం చేసుకుంది. ఇంకనూ, రెవెన్యూ డివిజినల్ అధికారులు మరియు ప్రత్యేక బృందాలు బ్యాంకులను తనిఖీ చేసి, 1843 నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను గుర్తించడమయింది. గుంటూరు జిల్లాలో 39 నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను (వినుకొండ పోలీసు స్టేషన్ పరిధిలో 35, నూజెండ్ల మండలం, పెదకూరపాడులో 4) స్వాధీనం చేసుకోవడమయింది. ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో 14 నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలను గుర్తించడమయింది (కొండాపురం మండలంలో 1, కనిగిరి మండలంలో 13). |
| | 2) అనంతపురము జిల్లాలో, ఎఫ్ఐఆర్‌లో చేర్చిన 20 మందిలో 7గురు గ్రామ రెవెన్యూ అధికారులు (ప్రస్తుతం పనిచేస్తున్నవారు 6, పదవీ విరమణ చేసిన వారు 1) ఒక గ్రామ రెవెన్యూ సహాయకుడు, ఒక జూనియర్ అసిస్టెంట్ ఉన్నారు. వారెవరంటే 1. బి. జగన్ మోహన్ రెడ్డి, 2. వి. బాల పెద్దన్న, 3. ఎస్. గోపాల్, 4. ఎ. మధుసూధన్ నాయుడు, 5. ఎం. నాగరాజారావు, 6. ఎం. రమేష్, 7. ఎం. ఆదినారాయణ, 8. వి. వెంకటపతి, జూనియర్ అసిస్టెంట్, 9. ఎ. మల్లేష్ నాయుడు, గ్రామ రెవెన్యూ సహాయకుడు. |

...2

గుంటూరు జిల్లాలో, ఒక మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పెద్దారపు సాంబశివరావు, 5గురు వి.ఆర్.ఓలు వారెవరంటే; 1. బి. సురేష్ బాబు, 2. డి. నాసర్ సాహెబ్, 3. బి. మారుతి సురేష్, 4. జె. రామస్వామి, 5. పి. శామ్యూల్‌ల ప్రమేయమున్నది. ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలో శ్రీమతి వి. లావణ్య అనే పేరుగల ఒక తహసీల్దారుతోసహా 5గురు వ్యక్తుల ప్రమేయమున్నది.

3) అనంతపురము మరియు ఇతర జిల్లాల్లో ప్రభుత్వం క్రింది చర్యలు తీసుకున్నది.

i. ప్రమేయమున్న వ్యక్తులందరిపై క్రిమినల్ కేసులను దాఖలు చేయడమయింది. సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడమయింది.

ii. ఈ విషయంలో ప్రమేయమున్న బాతలపల్లిలోని "శ్రీ సాయి మీ-సేవా కేంద్రం" అనే పేరుగల ఒక మీ-సేవా కేంద్రాన్ని మూసివేసి, శ్రీ పరశురాం అనే పేరుగల మీ-సేవా కేంద్రం నిర్వాహకుడిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.

iii. అనంతపురము ప్రత్యేక బృందాలు వారి అధికార పరిధిలోని బ్యాంకులను తనిఖీ చేసి, మండలంలోని నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను/ హక్కు దస్తావేజులను గుర్తించడం జరిగింది. 25 మండలాల్లో నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను పొందిన వ్యక్తులపై క్రిమినలు కేసులను దాఖలు చేయడమయింది.

...3

iv. సంఘటన జరిగిన వెంటనే భూమి సమాచారం కంప్యూటీకరణను తాజా పరచడానికి, సంబంధిత రికార్డులన్నింటిని తగురీతిగా తనిఖీ చేస్తూ

మాన్యూవల్ 1.బిలో వెబ్ ల్యాండ్ 1-బిని సమన్వయం చేయడం ద్వారా, భూమి రికార్డులను శుద్ధిచేయడం కోసం అనంతపురము జిల్లాలో "నవీకరణం" పేరుతో ఒక కార్యక్రమాన్ని చేపట్టడమయింది. తదానుసారంగా 24-07-2015 నుండి 03-08-2015 వరకు గ్రామ సభల కోసం కార్యక్రమాన్ని రూపొందించి, పూర్తి చేయడమయింది. భూమి కంప్యూటరీకరణను తాజాపరచిన తరువాత 2014, ఖరీఫ్ ఇన్‌పుట్ సబ్సిడీ జాబితాను కంప్యూటరీకరించిన భూమి సమాచారంతో సరిపోల్చగా మొత్తం రూ.7.76కోట్లు వర్తింపుతో 7532 ద్వంద మరియు నకిలీ కేసులను గుర్తించి, ప్రభుత్వ ఖజానాకు ఆ మొత్తాన్ని ఆదా చేయడమయింది.

v. అన్ని మండలాలలో లభ్యమయ్యే వినియోగించని మాన్యువల్ పట్టాదారు పాస్ పుస్తకాలను స్వాధీనపరచుకొని, వాటిని సంకలనం చేసి సంయుక్త కలెక్టర్ల సురక్షిత వ్యక్తిగత ఆధీనంలో ఉంచుకోవాలని భూ పరిపాలన ప్రధాన కమీషనర్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

vi. మాన్యువల్ పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయరాదని ఒక నిర్ణయం తీసుకోవడమయింది. ఇ-పట్టాదారు పాసు పుస్తకాలను మాత్రమే జారీ

-: 4 :-

vii. రాష్ట్ర వ్యాపితంగా రికార్డులను తాజాపరచడం కోసం 10-08-2015 నుండి 31-08-2015 వరకు "మీ ఇంటికి మీ భూమి" (ఎంఐఎంబి) అనే ఒక రాష్ట్ర వ్యాపిత కార్యక్రమాన్ని ప్రారభించడమయింది. కార్యక్రమంలో భాగంగా కంప్యూటీకరించిన భూమి సమాచారం దిద్దుబాటు మరియు తాజా పరచడం కోసం "1-బి ఎక్స్ట్రాట్" ని రైతులందరికి పంపిణీ చేయడమయింది.

**(దీనిని గౌరవ ఉప-ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) గారు ఆమోదించారు.)**

శ్రీ గుండుమల తిప్పేస్వామి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, అనంతపురం జిల్లాలో దాదాపు 20 వేల నకిలీ ఖాళీ పట్టాదారు పాస్ పుస్తకాలను కనుగొనడం జరిగింది. ఇటువంటి పెద్ద కుంభకోణాన్ని బయటకు తీసినందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి గారికి మరియు జిల్లా యంత్రాంగాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎందుకంటే, 20 వేల పాస్‌పుస్తకాలలో భూమి లేకపోయినా వాటిపై కొంతమంది లోన్లు తీసుకోవడం జరిగింది. ఆ 20 వేల నకిలీ పాస్‌పుస్తకాల ద్వారా ఎంత రుణాన్ని బ్యాంకుల ద్వారా వారు తీసుకున్నారు? ఎంత రుణాన్ని రుణమాఫీ ద్వారా వారు దరఖాస్తు చేశారు? ఆ మొత్తాన్ని రికవరీ చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. రెండవది, రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు తీసుకోవాలంటే గగనం కనపడుతోంది. ఈరోజు రెవెన్యూ శాఖ అధికారులు అనేక అవినీతి ఆరోపణలతో వణికిపోతున్నారు. శాశ్వతంగా పట్టాదారు పాస్ పుస్తకాలను ఇచ్చి రైతులను విముక్తి చేయడం కోసం ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, సభ్యులు అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానం, జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలను నిర్వహించి దాదాపు 1,843 నకిలీ పాస్ పుస్తకాలను మరియు టైటిల్ డీడ్‌లను గుర్తించడం జరిగింది. 25 మండలాల్లో నకిలీ పాస్ పుస్తకాలు కలిగివున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులను నమోదుచేయడం జరిగింది. ఖరీఫ్ పంటకు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం వెబ్‌ల్యాండ్‌లో వివరాల కోసం చూసినపుడు మొత్తం 7,532 నకిలీ వివరాలు రెండు సార్లు ఉన్నట్లుగా గుర్తించి వీటిని

తొలగించడం జరిగింది. దీనివల్ల ప్రభుత్వానికి రూ. 7.76 కోట్లు ఆదాయం ఆదా అయిందని కూడా తమరిద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

## దేవాలయ ఆస్తులు

ప్రశ్న నెం. 8482 (26)
శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని అనేక దేవాలయ ఆస్తులు అక్రమ ఆక్రమణ క్రింద ఉన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, దేవాలయ ఆస్తులను కాపాడడానికి తీసుకున్న చర్యలతోపాటు ఆ విషయమై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు):

అ) అవునండీ.

ఆ) ఆక్రమణదారులను ఖాళీ చేయించడానికి 1987, దేవాదాయాల చట్టంలోని 83వ విభాగం క్రింద కోరిన విధంగా దేవాదాయల ట్రిబ్యునల్ సమక్షంలో తొలగింపు పిటీషన్లను దాఖలు చేయడమయింది.

శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, దేవాలయాల కోసం ఎంతోమంది మహనీయులు ధార్మిక చింతనతో లక్షలాది ఎకరాల భూమిని దేవాలయాలకు అంకితం చేయడం జరిగింది. ఈనాడు మన రాష్ట్రంలో మొత్తం 11 వేల దేవాలయాలకు 3.32 లక్షల ఎకరాల భూములుండగా, వాటిలో సుమారు 20 వేల ఎకరాల వరకూ భూమి అన్యాక్రాంతం అయినట్లుగా సమాచారముంది. అత్యధికంగా కృష్ణాజిల్లాలో 6,951 ఎకరాలు, గుంటూరులో 2,242 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాలో 2,108 ఎకరాలు, విజయనగరం జిల్లాలో 2,093 ఎకరాల భూమి, ఈ రకంగా దేవాలయాలకు చెందిన సుమారు 20 వేల ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. దేవాలయ ఆస్తులను పరిరక్షించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని మంత్రిగారు చెబుతున్నారు. ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారు, ఎంత త్వరగా ఈ సమస్య పరిష్కారమవుతుందో స్పష్టంగా వివరించవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దీనిపై రెవెన్యూశాఖ మీ ఇంటికి మీ భూమి అనే ఒక సరికొత్త కార్యక్రమాన్ని ప్రజల కోసం చేపట్టింది. ఈ దేవాలయాల భూమి ఆక్రమణ విషయంలో దీనిని ఉపయోగించుకుని వాటియొక్క స్థితిగతులను కూడా మనం తీసుకునే అవకాశముంది కాబట్టి ఆదిశగా ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటుందా తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**ఉ.**11.20

ఈ మధ్యనే సింహాచలం దేవస్థానం భూమి వివరాలు పరిశీలిస్తే ఆ దేవస్థానానికి మొత్తం 9000 ఎకరాల భూమి ఉండగా, అందులో సుమారు 1500 ఎకరాలు అన్యాక్రాంతమైంది. అందులో 417 ఎకరాలలో అక్రమ కట్టడాలుంటే వాటినన్నింటినీ క్రమబద్ధీకరించడానికి ఒక నిర్ణయం తీసుకున్నట్లు

తెలిసింది. అయితే వారు క్రమబద్ధీకరించుకోవడానికి ఉన్న విధి విధానాలేమిటి? వాటికి రూపొందించిన మార్గదర్శకాలేమిటి? వాటిలో ఎంతమంది లబ్ధిదారులు దీనిమీద లబ్ధి పొందుతున్నారనే వివరాలను తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా హథీరాంజీ మఠానికి సంబంధించిన విషయంలో కూడా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: గౌరవసభ్యులు రాష్ట్రంలో మొత్తం 11000 దేవాలయాలు ఉన్నాయని అన్నారు. కానీ 25000 దేవాలయాలున్నాయి. అలాగే అన్నింటికీ కూడ సెక్షన్ 83 ప్రకారం ట్రిబ్యునల్‌లో 2469 ఓ.యస్.లున్నాయి. అయితే ఈ ట్రిబ్యునల్ విషయానికి వచ్చేటప్పటికి రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఉన్న ట్రిబ్యునల్ తెలంగాణా రాష్ట్రంలోకి వెళ్లిన కారణంగా, ప్రస్తుతం మనం ఆంధ్రప్రదేశ్‌లో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాం. అలాగే కొంత దీనికి సంబంధించి రెవెన్యూ రికవరీ యాక్ట్ లాంటి యాక్ట్ దేవాదాయశాఖకు లేనికారణంగా కేవలం సెక్షన్ 83 క్రింద మనం ట్రిబ్యునల్‌కు వెళ్ళాల్సిన పరిస్థితి ఉంది. దీనిమీద కూడా న్యాయమూర్తులతో సంప్రదించి అలాంటి రెవెన్యూ రికవరీ యాక్ట్‌లాంటి యాక్ట్ దేవాదాయ శాఖకు అవసరమన్నది కూడా అనుకోవడం జరిగింది. దీని విషయంలో కూడా మనం సంప్రదింపులు జరిపి అవసరమైతే చట్టపరంగా ఈ మార్పులకోసం కూడా ప్రయత్నంచేసి తప్పనిసరిగా దాతలు ఏదైతే దేవాలయాల అభివృద్ధికోసం, నిర్వహణ కోసం ఇచ్చిన ఆస్తులు ఏవైతే ఉన్నాయో వాటిని ఖచ్చితంగా పరిరక్షించవలసిన అవసరముంది. ఆ దిశగా అన్ని రకాల చర్యలకు ఉపక్రమిస్తున్నాం. అలాగే సింహాచలం దేవస్థానానికి సంబంధించి మొత్తం 419 ఎకరాలలో 12149 అక్రమ కట్టడాలున్నాయి.

మిస్టర్ ఛైర్మన్: ఆక్రమణలను ఎంత మేరకు తొలగించారని వారడిగారు.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: 419 ఎకరాలు ఇప్పటికే ఆక్రమణలో ఉండడం జరిగింది. దీనికి సంబంధించి 2000 సంవత్సరంలో 578 జీ.ఓ ఇవ్వడం జరిగింది.

శ్రీ వట్టికూట వీర వెంకన్న చౌదరి: 419 ఎకరాలలో అక్రమ కట్టడాలున్నాయి. వీటిని తొలగించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమేమిటి?

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: తొలగించడం కాదండీ. క్రమబద్ధీకరిస్తున్నాం.

శ్రీ వట్టికూట వీర వెంకన్న చౌదరి: అయితే, ఆ భూమికి ప్రత్యామ్నాయంగా ఆ దేవస్థానానికి వేరే భూమి ఏమైనా ఇస్తారా?

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: 60 గజాలలోపు చిన్న ఇళ్ళు ఉన్న వారందరికీ కూడా ఉచితంగా ఇవ్వాలని, 61 నుంచి 300 గజాలలో ఉన్న వారికి 1998 సంవత్సరంలో బేసిక్ వ్యాల్యూ ఏదైతే ఉందో ఆ విలువ ఆధారంగా ఇప్పటిదాకా 9 శాతం వడ్డీతోపాటు తీసుకుని వారికి ఇవ్వాలని, 300 గజాలపైన వారెవరైతే ఉన్నారో వీరికి సంబంధించి ప్రభుత్వ విలువ ప్రకారం వారికివ్వాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ డబ్బు సింహాచలం దేవాలయానికి జమ చేయడం జరుగుతుంది. అలాగే 560 ఎకరాలు ప్రభుత్వం కూడా భూమికి భూమి రూపేణా అప్పజెప్పే కార్యక్రమం చేస్తుంది. దానితోపాటు ఈ రెవెన్యూ ఎంతైతే వస్తుందో దానిని కూడా దేవాలయానికే జమ చేయడం జరుగుతుంది.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు

ప్రశ్న నెం. 8407 (27)
సర్వశ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, విటపు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఇంకా పాఠ్యపుస్తకాలను సమకూర్చలేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ పుస్తకాలను ఎప్పటిలోగా సమకూర్చడమవుతుంది?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి తరఫున (డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి)

ఊ) లేదండీ. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు అన్ని పాఠ్యపుస్తకాలనూ సమకూర్చడమయింది.

ఎ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: ఈ ప్రశ్న వేసే రోజుకి దాదాపు 30 శాతం పాఠ్యపుస్తకాలు సరఫరా చేయడం జరగలేదు. గత 2014-15 సంవత్సరంలో శ్రీమతి పూనం మాలకొండయ్య గారు ఉన్నతాధికారిగా ఈ పాఠ్యపుస్తకాల సరఫరాను పరిశీలించి విద్యాసంవత్సరం చివరి పని దినాన్నే పూర్తిస్థాయిలో సరఫరా చేయడం జరిగింది. ఏదైనా మిగిలిపోయిన అరకొర పాఠ్యపుస్తకాలుంటే విద్యాసంవత్సరం ప్రారంభమైన రోజునే సరఫరా చేయడం జరిగింది. కానీ ఇప్పుడు ఆగస్టు వచ్చినా ఇట్లా ఆలస్యంగా పాఠ్యపుస్తకాల సరఫరా కారణంగా పేద, బడుగు, బలహీన వర్గాలు చదువుతున్న ఈ ప్రభుత్వ పాఠశాలలకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందలేదని, వీటిలో చేరిక కూడా చాలా తగ్గుతున్నదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తూ ప్రతీ సంవత్సరం గతంలో ఉన్న ఆనవాయితీ ప్రకారం విద్యాసంవత్సరం చివరి పనిదినాన కానీ, లేదంటే విద్యసంవత్సరం ప్రారంభమైనరోజున కానీ పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని 13 జిల్లాలలో 671 మండలాలలో ప్రభుత్వ పాఠశాలలు, లోకల్‌బాడీ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, కెజిబివి, ఎ.పి.ఆర్.ఇ.ఎస్ ఇటువంటివి ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ మొత్తం 48,376 పాఠశాలలున్నాయి. వీటిలో 40,37,965 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్నారు. వీళ్ళందరికీ కూడా 3.5కోట్ల పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. 80 శాతం పుస్తకాలను తేదీ. 30.06.2015లోపున పంపిణీ చేశాము. మిగిలిన 20శాతం కూడా తేదీ. 8.7.2015 నాటికి సరఫరా చేయడం జరిగింది. అన్ని పుస్తకాలను ఉచితంగా సరఫరా చేశాము. ఒరియా, కన్నడ భాషలలో కూడా ముద్రించడం జరిగింది. ఈ ముద్రణ కొరకు రూ.93కోట్లు, రవాణాకు రూ.1.30కోట్లు మొత్తం కలిపి 94.30కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. ఇప్పటికీ రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు తు.చ

తప్పకుండా పంపిణీ చేయడం జరిగింది. అంతేగాకుండా మీరు అనుమతిస్తే ఏ, ఏ జిల్లాకు ఎన్ని పుస్తకాలు పంపించామనేది తేదీలను కూడా ఇస్తాము.

అదేవిధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా, ఈసారి మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఉచితంగా పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.

డా. ఎం. గేయానంద్: ఉర్దూ మీడియం వాళ్ళకు ఇచ్చారో, లేదో చెప్పమనండి సార్.

డా. పల్లె రఘునాథరెడ్డి: ఉర్దూ, ఒరియా, కన్నడ మీడియం వాళ్ళకు కూడా ఇచ్చాము.

శ్రీ బి.చంగల్‌రాయుడు: ఒక మంత్రి బదులు ఇంకొక మంత్రి సమాధానం చెప్పేది ఉందా?

డా. పల్లె రఘునాథరెడ్డి: శాసనసభలో ఇదే సమయంలో మంత్రిగారికి ప్రశ్న ఉంది. మనవాళ్ళకు ఇబ్బంది కలగకుండా చేయాలనే ఆలోచనతోనే చెప్పడం జరిగింది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: రెండుచోట్లా మంత్రిగారికి ప్రశ్నలు ఒకేసారి ఎలా వస్తున్నాయి సార్.

శ్రీ బి.చంగల్‌రాయుడు: మంత్రిగారైతే నిన్న రాలేదు. ముఖ్యమంత్రిగారైతే బిజీగా ఉంటారు. విద్య అనేది ముఖ్యమైన పోర్టుఫోలియో. ఆయన రాకుండా ఉండడమనేది ఎక్కడైనా మన రూల్స్‌బుక్‌లో ఉంటే చెప్పండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: మేము ఏదైనా టెక్నికల్‌గా అడగాలంటే ఇబ్బంది వస్తుంది. విద్యాశాఖ అధికారులు మాత్రం ఎట్లా వస్తారు సార్.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: నేను అడిగిన ప్రశ్నకు విద్యా సంవత్సరం ప్రారంభమైనరోజుకు కానీ, చివరిరోజుకుకానీ పాఠ్యపుస్తకాలు సరఫరా చేసే ఆనవాయితీ గతంలో ఉండేది. శ్రీమతి పూనం మాలకొండయ్యగారి ఆధ్వర్యంలో అది జరిగింది. ఇకమీదట కొనసాగిస్తారా అని అడిగాను. దానికి స్పష్టమైన సమాధానం రాలేదు. ఆగస్టు 15కు సరఫరా చేస్తే 15శాతం విద్యా సంవత్సరం పూర్తయినట్లే.

డా.పల్లె రఘునాథరడ్డె: సభ్యులు సూచించిన ప్రకారం పాఠశాలలు ప్రారంభం కాకముందే వచ్చే సంవత్సరం నుంచి పుస్తకాలన్నీ తప్పకుండా పంపిణీ చేస్తాము.

**పాఠశాలల మూసివేత**

ప్రశ్న నెం. 8337 (28)
శ్రీ మేకా శేషుబాబు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)	హేతుబద్ధీకరణ కారణంగా అనేక పాఠశాలలను మూసివేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, జిల్లా వారీగా మూసివేసిన పాఠశాలల సంఖ్య ఎంత?

ఇ) పేద పిల్లలకు విద్యను అందించడంలో ప్రభుత్వం తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యలేమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి తరఫున (డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి)

అ)	30 మంది కంటే తక్కువ నమోదుతో, 1 కి.మీ దూరం పరిధి లోపల ఉన్న మొత్తం 7616 ప్రాథమిక పాఠశాలలను హేతుబద్ధం చేసి, 4897 ప్రాథమిక పాఠశాలలుగా ఏర్పాటుకావడానికి దోహదపడేలా ఏకీకృతం చేయడమయింది.

ఆ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.11.30

శ్రీ మేకా శేషుబాబు (స్థానిక సంస్థలు, పశ్చిమగోదావరి)ః అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. 'బి' ప్రశ్నకు సమాధానం ఉత్పన్నం కాదు అన్నారు. ఎన్ని పాఠశాలలు మూసివేశారో చెప్పలేదు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 36 పాఠశాలలు మూతపడ్డాయి. అదేవిధంగా మూసివేసిన పాఠశాలల్లోని విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు, రక్షణ కల్పించారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే దళితులు, బి.సిలు, బలహీనవర్గాలు, పేదవారి పిల్లలందరూ కూడా గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్నారు. వీరి తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. ఈ పరిస్థితులలో వారు ఏ రకంగా చదువు కోసం తమ పిల్లల్ని దూర ప్రాంతాలకు పంపిస్తారనే విషయాన్ని ఒకసారి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయుట వలన ప్రైవేటు స్కూల్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. చిన్న చిన్న గ్రామాలలో కూడా ప్రైవేటు స్కూల్స్ ఎక్కువగా ఉంటున్నాయి. దీనివలన ఈ పాఠశాలలు అన్నీ కూడా మూతపడుతున్నాయి. 13 జిల్లాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు స్కూల్స్ వస్తున్నాయి. మంత్రిగారేమో 'బి' ప్రశ్నకు సమాధానం ఉత్పన్నం కాదు అన్నారు. మొత్తం 13 జిల్లాలలో సుమారు 2వేల పాఠశాలలు మూసివేశారు. దీని గురించి పూర్తి వివరణ ఇవ్వాల్సిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో 11 పాఠశాలలు, 2 యు.పి స్కూల్స్‌ని మూసివేశారు. ఒకేసారి ఒకేరోజున ప్రభుత్వం నుండి గాని, కమీషనరు నుండి గాని ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే మూసివేశారు. లోకల్‌గా ఉండే వారు పాఠశాలలు మూసివేశారు. దానిగురించి మంత్రిగారిని సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నారు.

డా. పల్లె రఘునాథ రెడ్డి ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 31,320 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 7,616 పాఠశాలలు హేతుబద్ధీకరణ చేయాలని నిర్ణయించాము. కారణం ఏమంటే కొన్ని పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు ఒకే తరగతి గది ఉండడం, అన్ని తరగతుల విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు బోధించడం వలన విద్యార్థులలో క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ తగ్గిపోతోంది. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఉపాధ్యాయులందరి సలహాలు తీసుకుని, ప్రభుత్వం హేతుబద్ధీకరణ

ప్రక్రియను ప్రారంభించింది. దీనిలో కొన్ని నియమాలు పాటిస్తున్నాము. అంటే 30 మంది కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలు ఒక కిలో మీటరు పరిధిలో ఉంటే అటువంటి వాటిని మెర్జ్ చేసి, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా గుర్తిసున్నాము. కానీ వీటిల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీలు, కొండలు,వాగులు, కాలువలు ఉంటే కిలోమీటరు పరిధిలో ఉన్నప్పటికీ హేతుబద్ధీకరణ క్రిందకు రావు. ఈ నియమాలు ఖచ్చితంగా పాటిస్తూ వస్తున్నాము. హేతుబద్ధీకరణ చేసిన తరువాత 20మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉండే స్కూల్స్ వస్తాయి. కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు, మౌలిక సదుపాయాలు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ లాంటి సదుపాయాలు కల్పించి క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెంచాలి. ప్రైవేటు పాఠశాలలను తట్టుకునే విధంగా వారి కంటే బాగా చదువు చెప్పాలని 3,544 ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా 80 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్న 1,353 పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిల్లో కూడా ముగ్గురు టీచర్స్‌ని నియమిస్తాము. దీనివలన 2,719 పాఠశాలలు ఏకీకృతం చేయడం జరిగింది. అంటే మొత్తం 7,616 పాఠశాలల్లో 4,897 పోగా, 2,719 పాఠశాలలు మిగిలాయి. వీటిని చైల్డ్ కేర్ సెంటర్లు గాను, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సెంటర్లుగా మార్చాలని భావించాము. ఈ విధంగా చేయడం వలన క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరగడమే కాకుండా ప్రమాణాలు పెరుగుతాయి. పిల్లలలో కూడా ఇంగ్లీషు మీడియంను తట్టుకునే శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా విద్యా హక్కు చట్టం ప్రకారంగా ప్రతీ ఒక్క అంశాన్నీ ఫాలో కావాలనే ఆలోచనలో వెళుతున్నాము.

చిత్తూరు జిల్లాలో 11 పాఠశాలలు మూసివేతపై సంబంధిత అధికారులను వివరాలు అడుగుతాము. ఎటువంటి ఉత్తర్వులు లేకుండా క్లస్టర్స్ ఏర్పాటుపై డి.ఈ.వో, పి.వో లను వివరణ అడిగాము. ఒకవేళ అవి నియమాలకు వ్యతిరేకంగా ఉంటే తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : పాఠశాలల హేతుబద్ధీకరణ అంశాన్ని మేము కూడా బలపరుస్తున్నాము సార్.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : పాఠశాలల హేతుబద్ధీకరణను సమర్థించినందుకు ధన్యవాదాలు, చిత్తూరు జిల్లాలో మూసివేసిన 11 పాఠశాలల వివరాలు కూడా త్వరలోనే సేకరించి తగు చర్యలు తీసుకుంటాము.

MR. CHAIRMAN: The remaining two questions i.e. Q.Nos.8354 (29) and 8202 (30) are deemed to have been answered.

Now, the House is adjourned Tea Break for 15 minutes.

(Then, the House adjourned at 11.38 a.m.)

**12-10 p.m.**

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12-16 P.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

## 3. ప్రత్యేక ప్రస్తావనలు :

MR. CHAIRMAN: Now, Special Mentions.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ముఖ్యంగా జీ.వో.ఎం.ఎస్ నెం.23 వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ 2007 సంవత్సరంలో మైనారిటీ వర్గాల వారికి ముఖ్యంగా ముస్లింలకి విద్యా ఉద్యోగంలో 6 శాతం రిజర్వేషన్ కల్పించే అవకాశం ఉంది. ఇప్పుడు మాకు తెలిసిన ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు విద్యావకాశాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించాలి, అలా కల్పించడం లేదని తెలిసింది. 4 శాతం రిజర్వేషన్ తూ.చ తప్పకుండా అమలుచేసేలా ప్రభుత్వానికి వర్తమానం పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, నేను వార్తాపత్రికలో వచ్చిన ఒక అంశాన్ని ఆధారంగా చేసుకుని, రెవెన్యూ డిపార్టుమెంటు ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ దగ్గరనుంచి దాని వివరాలు తీసుకున్నాను. ఈ మధ్యనే కోడూరు మండలం మైసూరు వారి పల్లి గ్రామపంచాయితీలో 33 కె.వి సబ్‌స్టేషన్ కట్టారు. ఆ స్థలంలో రెవెన్యూ వాళ్లు బీదలకు పట్టాలు ఇచ్చారు. తీరా విచారిస్తే సుప్రీంకోర్టు డైరెక్షన్స్ వల్ల రెవెన్యూ ఇళ్ల స్థలాల్లో బిల్డింగులు కట్టకూడదని అన్నారు. హౌసింగ్ వాళ్లు ఇళ్లు మంజూరు చేసినా కూడా కట్టలేదు. దానిలో సబ్‌స్టేషన్ కట్టేశారు. ఇది సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకం. దీనిమీద రెవెన్యూ వాళ్లు, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వాళ్లు తీసుకున్న చర్యల చట్టబద్ధత ఏమిటి? ఒక సిస్టమ్‌ని అభివృద్ధి చేయడానికి మనం ఇవన్నీ చేస్తున్నాము. కాబట్టి, దీనిపై విచారించి తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

## 4. అర్జీ సమర్పణ :

MR. CHAIRMAN: Presentation of Petitions.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, ఇది డిగ్రీ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలోని అధ్యాపకుల సర్వీసుకు సంబంధించిన విషయం. 2010 సంవత్సరానికి ముందు యు.జి.సికి సి.ఏ.ఎస్ గైడ్‌లైన్స్ ఉండేవి. 2010 సంవత్సరం తరువాత యు.జి.సి కి సంబంధించి సి.ఏ.ఎస్ గైడ్‌లైన్స్ ఇంతవరకు రాలేదు. మాకున్న సమాచారం ప్రకారం దానికి సంబంధించిన ఫైలు మీద ముఖ్యమంత్రిగారి సంతకం కూడా అయిపోయిందని తెలిసింది. కానీ ఇంతవరకు అది జీ.వో రూపంలో బయటకు రాలేదు. మీద్వారా నేను కోరేదేమంటే తొందరగా జీ.వోను విడుదల చేసి అధ్యాపకులకు న్యాయం చేయవలసిందిగా వాళ్లిచ్చిన పిటీషన్‌ను మీకు సమర్పిస్తున్నాను.

(అర్జీని గౌ. ఛైర్మన్ గారికి సమర్పించారు)

శ్రీ ఎం.సుధాకర్ బాబు ః 1986 కి ముందు పదవీవిరమణ చెందిన అధ్యాపకులు దాదాపు 119 మంది మాత్రమే మిగిలారు. ఈ సంవత్సర కాలంలో దాదాపు 31 మంది చనిపోయారు. వాళ్లకు చెల్లించాల్సిన పెన్షన్లలో కోతలు, రికవరీలు పెట్టారు. దయచేసి వాళ్లకు కోతలు, రికవరీలు లేకుండా పెన్షన్ సరిగా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

ఉ.12.20

MR CHAIRMAN ః We will go for regular discussion. Now, item number 2. short discussion Reply by the Deputy Chief Minister.

శ్రీ గుండుమల తిప్పేస్వామి ః సార్, నిన్న కరవు గురించి కొంత మంది సభ్యులే మాట్లాడారు మిగిలిన వారికి ఇవాళ మాట్లాడటానికి గౌరవ డిప్యూటీ ఛైర్మన్ గారు ఎలౌ చేస్తామన్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః ఆ సమయంలో డిప్యూటీ ఛైర్మన్ గారు సభలో ఉన్నారు, వారు నాతో ఈ విషయం గురించి చెప్పారు. But I have not allowed also.

శ్రీ గుండుమల తిప్పేస్వామి ః కరువుపైన అనంతపురం జిల్లా వాళ్లు మాత్రమే మాట్లాడితే ఎలా ? అందరూ మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః అనంతపురం గురించి కాబట్టి అందరూ మాట్లాడుతారు. You can't dictate terms like that.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ః నిన్న సభలో ఎవరెవరు మాట్లాడాలనుకున్నామో వాళ్లందరి పేర్లు ఇచ్చాము.

MR CHAIRMAN ః We have called every name. నిన్న కరువు గురించి డా. ఎం. గేయానంద్ గారు మాట్లాడారు కదా!

శ్రీ గుండుమల తిప్పేస్వామి ః వారు మాట్లాడితే సరిపోతుందా?

మిస్టర్ ఛైర్మన్ ః వారు అనంతపురం జిల్లాకు సంబంధించిన వారే కదా!

శ్రీ గుండుమల తిప్పేస్వామి ః సార్, నేను రైతు కుటుంబం నుంచి వచ్చాను, నాకు ఆ బాధలు తెలుసు, నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః డా. ఎం. గేయానంద్ గారు కూడా రైతు మరియు పాపులర్ డాక్టర్. సమయం ఎక్కువగా లేదు, సభను కొనసాగించుకుందాము.

శ్రీ గుండుమల తిప్పేస్వామి ః సార్, నన్ను మాట్లాడనివ్వండి.

Sri Venkata Satish Kumar Reddy Singa Reddy : Three people were left over yesterday, please give them five five minutes each. They belong to the forming community and from the affected area.

## 5. రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితిపై లఘు చర్చ కొనసాగింపు :

మిస్టర్ ఛైర్మన్ : ఇలా సమయం వారికి కేటాయిస్తూ పోతే పుష్పక విమానం లాగా ఇంకా చాలా సభ్యులు మాట్లాడుతాము అని ముందుకు వస్తారు. కాబట్టి, తిప్పేస్వామి గారు అనంతపురం జిల్లాలోని అందరు సభ్యుల తరఫున మీరు ఒక పది నిమిషాలు మాట్లాడండి.

శ్రీ గుండుమల తిప్పేస్వామి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన అనంతపురం జిల్లా కరవుకు నిలయమైనటువంటిది. అందుకని ప్రియతమ ముఖ్యమంత్రి గారు కరవు జిల్లాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాడు తాను ఏదైతే మాట ఇచ్చారో, దానికి అనుగుణంగా రైతాంగానికి రుణమాఫీ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాంతో లక్షా యాభైవేలు బకాయి పడ్డ వ్యవసాయదారుల్లో దాదాపు 96శాతం మంది రుణమాఫీ పొందడం జరిగింది. ఆ విధంగా రూ.24,000కోట్ల రుణాన్ని మాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అందులో రూ.50వేల లోపు చెల్లించాల్సి ఉన్న రైతాంగ రుణాన్ని పూర్తిగా ఒకే విడతలో మాఫీ చేయడంతో దాదాపు 17లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం జరిగింది. మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వ సహాయం గానీ రిజర్వుబ్యాంకు సహాయం గానీ లేకపోయినా కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.8,500కోట్లు నిధులతో రుణమాఫీ చేయడం జరిగింది.

ఈరోజు చాలామంది రుణమాఫీ జరగలేదని అంటున్నారు. కానీ, యాభైవేల లోపు రుణాలు ఉన్న వారిలో 71శాతం మందికి రుణమాఫీ చేయడం జరిగింది. ఆవిధంగా ఒక్క అనంతపురం జిల్లాలోనే దాదాపు రూ.1600కోట్లు రుణాన్ని తీసుకున్న రైతాంగానికి రుణ మాఫీ చేయడం జరిగింది. ఇది రైతుకు చాలా ఉపశమనం. కానీ కేవలం రైతుకు రుణమాఫీ చేయడం వల్ల రైతు కష్టాలు తీరిపోవు. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. కరవు రైతుల్ని, వెనుకబడిన రైతుల్ని కాపాడుకోవడమనేది రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూడా ఇదొక చక్కని చర్య.

డ్వాక్రా మహిళా సంఘాల్లోని ప్రతి మహిళా సభ్యురాలుకు రూ.10వేలు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. మొదటి విడతగా ప్రతి సభ్యురాలుకు రూ.3,000 చొప్పున దాదాపు రూ.2,660కోట్ల నిధులను విడుదల చేయడం జరిగింది. దాంతో పాటు మహిళా సభ్యులు చెల్లించాల్సిన వడ్డీకీ కూడా ప్రభుత్వం దాదాపు రూ.1,330కోట్లు మహిళా సంఘాల అకౌంట్స్‌లో వేయడం జరిగింది. మొత్తంగా రూ.3,970కోట్లు మహిళా సంఘాల అకౌంట్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిధులను జమ చేయడం జరిగింది.

ఈరోజు చూస్తే రైతులు చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా అనేకమైనటువంటి కారణాలతో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ప్రక్కనున్నటువంటి కర్ణాటక రాష్ట్రంలో చెరుకు పండించే రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అనేక సదుపాయాలున్నా కూడా ఈరోజు రైతాంగం ఆత్మహత్యలు

చేసుకోవడం జరుగుతోంది. ఆత్మహత్యలు చేసుకోవడం సరైనది కాదు. ఆత్మహత్యలు చేసుకోకూడదని ఈ సభాముఖంగా రైతాంగానికి తెలియజేయడం జరుగుతుంది. అందుకోసమే గతంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతంగానికి ప్రభుత్వం రూ.1.50లక్షలు ఇచ్చేవారు. ఇప్పుడు దాన్ని ప్రభుత్వం దాదాపు రూ.5లక్షలకు పెంచి ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి శాశ్వతంగా కరవు నివారణ కావాలి. ఇవన్నీ ఉపశమన పథకాలు. శాశ్వతంగా కరవు నివారణ కావాలంటే రాయలసీమ జిల్లాలకు హంద్రీ –నీవా , గాలేరు– నగరి సుజల స్రవంతి పథకం తీసుకురావాలి.

దీనిలో హంద్రీ–నీవా కెనాల్ కర్నూలు జిల్లాలోని మల్యాలలో ప్రారంభమై అనంతపురం, చిత్తూరు జిల్లాలకు చేరుతుంది. ఇందులో గతంలో కొన్ని పనులు చేపట్టినప్పటికీ, గత ఆరు మాసాల నుండి మాత్రం పనులు ఇంకా వేగవంతమయ్యాయి. గతంలో ఎప్పుడూ నీటి రాక లేనటువంటి కడప జిల్లాలోని పులివెందులకు గత సంవత్సరం దాదాపు 18టిఎంసీల నీటిని తీసుకురావడం జరిగింది. నీటిని తీసుకురావడమే కాకుండా కర్నూలు, అనంతపురం మరియు చిత్తూరు జిల్లాలోని చెరువులను నింపాల్సిన అవసరం ఉంది. కారణమేమంటే, ఈరోజు ఆ ప్రాంతంలో త్రాగునీటి కొరకై 15 వందల అడుగుల లోతు బోర్లు వేసినా త్రాగడానికి నీళ్లు లేవు. కొన్ని వందల, వేల గ్రామాల్లో త్రాగడానికి నీటిని ఇతర ప్రాంతాల నుండి తెచ్చుకోవడం జరుగుతోంది. అందుకని వెంటనే ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన హంద్రీ–నీవా పథకాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను.

అనంతపురం జిల్లా కరవుని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. దయచేసి సభలో సభ్యులందరినీ కోరేదేమంటే అనంతపురం జిల్లా కరవుని జాతీయ విపత్తుగా ప్రకటించి, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకమైన సహాయాన్ని కోరే విధంగా ఒక తీర్మానాన్ని చేయడానికి సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

**మ. 12.30**

దానితోపాటు పోలవరానికి కూడా మొదటి ప్రాధాన్యత ఉండాలి. ఆ ప్రాజెక్టును కట్టడానికి ఇంకా 4, 5 సంవత్సరములు పడుతుందన్న ఉద్దేశంతో మన ముఖ్యమంత్రిగారు ఒక ఆలోచన చేసి, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని తీసుకురావడం జరిగింది. గోదావరి నీళ్ళను కృష్ణా డెల్టాలో కలపడం ద్వారా అక్కడ ఉన్న నీటిని వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమకు ఇవ్వాలనే ఉద్దేశంతో దీనిని తీసుకురావడం జరిగింది. హంద్రీ–నీవా, పట్టిసీమ, గాలేరు–నగరి ప్రాజెక్టులు శాశ్వతంగా ఉండేటట్లుగా త్వరగా పూర్తిచేస్తే, రాయలసీమకు శాశ్వత కరవు నివారణ చేపట్టినట్లు అవుతుంది. ఈ విధంగా కరవు నివారణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకురావడం జరిగింది. అయినా, కూడా ఇవన్నీ చాలవు. ఇంకా పెద్దఎత్తున మరిన్ని కార్యక్రమాలను తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. దానికి కావలసిన నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలను ప్రతిపక్ష సభ్యులు కూడా ప్రభుత్వానికి అందిస్తే, తప్పకుండా ప్రభుత్వం స్వీకరించి, శాశ్వతంగా కరవును నివారించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇంతవరకు కరవుకు సంబంధించి అనేకమంది మాట్లాడడం జరిగింది. కానీ, రాయలసీమ రత్నాల సీమ అన్న పేరు గతంలో ఉండేది. కానీ, ఈ తరంలో అది రాళ్ళసీమగా మారిపోవడం జరిగింది. అందులో భాగంగా రాయలు

ఏలిన రాజ్యంలో బుక్కరాయలుగారి భార్య అనంతమ్మ పేరిట మా అనంతపురం జిల్లా వెలిసింది. కానీ, అనంతమ్మపురం అనేది అనంతపూర్‌గా మారిపోయింది. కరవుతో నిరంతరం బాధపడడం వల్ల, అనంత పూర్‌గా (poorగా) అది మారిపోవడం జరిగింది. ఈ మధ్యకాలంలోనే శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి నాయకత్వంలో దానిని మళ్ళా అనంతపురంగా మార్చుకోవడానికి మేము ప్రయత్నాలు చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : అనంతం అంటే విశ్వం.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : అంతులేని పేదరికం కూడా సార్.

శ్రీమతి పమిడి శమంతకమణి : అవును అధ్యక్షా, అంతులేని పేదరికంలోనే మా అనంతపురం జిల్లా వాసులు ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ప్రత్తికొండ కూడా పేదరికంలో ఉంది. ఈ మధ్య డెప్యూటీ సిఎం గారి ద్వారా ఆ ఊరుకు వెళ్ళాను.

డా. ఎం. గేయానంద్ : అవును సార్, ప్రత్తికొండ అనంతపురం కన్నా చాలా ఘోరంగా ఉంది.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, మధ్యలో మీ కామెంట్సుతో నా సమయం అంతా అయిపోతోంది.

శ్రీ ఎం. సుధాకర బాబు : (మైకు లేదు) శమంతకమణి గారిని, తిప్పేస్వామి గారిని చూసి అనంతపురంలో ఎవరూ కరవు ఉందని అనుకోరు...

శ్రీమతి పమిడి శమంతకమణి : నిన్ను చూస్తే కనపడదా, నన్ను చూస్తేనే కనపడుతుందా? నిన్ను చూస్తే కనపడదు కాక కనపడదు...

అధ్యక్షా, మా ప్రజలు కరవుకు భయపడతాము తప్ప, తుఫానుకు, వరదలకు భయపడరు. కాబట్టి, మాకు వర్షాలు లేవనేదే బాధ. మా ప్రాంతంలో వర్షపాతం చాలా అత్యల్పంగా ఉంది కాబట్టే, మన దేశంలో జైసల్మీర్ తరువాత అనంతపురం జిల్లానే కరువులో రెండవ స్థానంలో ఉంది. కాబట్టి, ఈనాటి ప్రభుత్వం శ్రీ ఎన్. చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో మంత్రుల ద్వారా ఆయా శాఖలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. శాశ్వత కరవు నివారణపై అనేకమంది సభ్యులు సభలో మాట్లాడడం జరిగింది. అందులో భాగంగానే శాస్త్రజ్ఞులు కరవు నివారణకు సంబంధించి మేఘమధనం గురించి కూడా చెప్పడం జరిగింది. కానీ, గతంలో మేఘమధనంలో కూడా భయంకరమైన అవినీతికి పాల్పడడం జరిగింది. ఇప్పుడు మా జిల్లాలో మేఘమధనం లేదు. కానీ, చెట్లు నాటడం ద్వారా ఆ చెట్లు పెద్దవై, వర్షాలకు అనుకూలంగా వాతావరణాన్ని మారుస్తాయనే ఉద్దేశంతో ఈసారి నీరు-చెట్టు కార్యక్రమం క్రింద మన ప్రభుత్వం లక్షలాది ఎకరాలలో మొక్కలు నాటడం జరుగుతోంది. మొన్ననే మన ఉప ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాను సందర్శించడం జరిగింది. కోస్తాంధ్రలో రైతులు ఏ విధంగా వరి పంటల మీద ఆధారపడతారో, మా ప్రాంతంలోని రైతులు వేరుశనగ పంటపై ఎక్కువగా ఆధారపడతారు. వర్షాలు పడినప్పుడు వేరుశనగ పంట వేయడం జరుగుతుంది. మా ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు కొన్ని పొలాలకు వారిని మేము తీసుకువెళ్ళడం జరిగింది. అక్కడ కొన్ని

మొక్కలు పీకగానే చెట్ల ఆకులు మాత్రం ఆకుపచ్చగా ఉన్నాయి. చెట్టు పీకగానే క్రింద ఊడల్లో ఏ మాత్రం వేరు శనగలు లేకుండా పోయాయి. కారణమేమంటే, లోపల వేర్లు ఎండిపోయి ఉన్నాయి. పైన పడ్డ వర్షానికి ఆకులు పచ్చగా ఉన్నాయి కానీ, లోపల వేర్లు మాత్రం ఎండిపోయినందువల్ల ఆ వేరుశనగ కాయలు రాకుండా ఉన్నాయి. రైతులు ఎంతో ఆశపడి వేరుశనగ విత్తనాలు వేసుకుంటే, ఒక్కొక్కసారి చాలా చక్కగా పండినట్లు కనపడుతుంది గానీ, చిట్టచివర ఆ పంటను ఇంటికి తీసుకు వచ్చే సందర్భంలో నీలం, పైలాన్ అనే తుఫానుల వల్ల అక్కడే ఆ విత్తనాలకు మొలకలు రావడం జరుగుతుంది. అలాగే పశువుల మేతకు కావలసిన ఆకు అంతా పాచిపోవడం జరుగుతోంది. ఈరకంగా మేము మా ప్రాంతంలో అనేక బాధలు పడుతున్నాము.

ఈ మధ్యనే సింగనమల నియోజక వర్గంలోని ఎల్లనూరు అనే ప్రాంతంలో నదిలోనే భూమి దాదాపు 20 మీటర్లు క్రుంగిపోవడం జరిగింది. అంటే, తీవ్రత ఎంత ఉన్నదో ప్రభుత్వం ఒకసారి గమనించాలని కోరుతున్నాను. సుమారు 1500 అడుగుల లోతుకు బోర్లు వేసినా కూడా చారెడు నీళ్ళు దొరకని పరిస్థితి మా ప్రాంతంలో ఉంది. మా ప్రాంతాలలో పెన్నా, అహోబిలం, మిడ్ పెన్నార్, చాగల్లు, గండికోట మొదలైన ప్రాంతాలలో రిజర్వాయర్లు కూడా ఉన్నాయి. కానీ, మా అనంతపురం జిల్లాకు శాశ్వత కరవు నివారణ కావాలనుకుంటే, ఆ రిజర్వాయర్ల ప్రక్కన ఉన్న మండలాలకు పైప్‌లైన్ల ద్వారా త్రాగునీటినైనా సరఫరా చేయవలసిందిగా నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆయా ప్రాంతాలలో రిజర్వాయర్లకు ఆనుకుని ఉన్న మండలాలకు అయినా, త్రాగు నీరు అందిస్తే, అక్కడ ఉన్న ప్రజలకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేసినట్లు అవుతుంది.

అదేవిధంగా గతంలో అపర భగీరథుడు అని చెప్పుకునే ఒకాయన జీడిమెట్ల వరకు నడచి వచ్చాడు. ఆ ప్రాంతం నుంచి వెళ్ళే పైప్‌లైన్లు నాసిరకంవి వేయడం వల్ల కళ్యాణ దుర్గము, మడకశిర వరకు వెళ్ళవలసిన నీళ్ళు వెళ్ళకుండా, ఒక ఫౌంటెన్ లాగా అంటే, నాసిరకం పైపులు కావున ఒకసారి తొక్కితే ఫౌంటెన్‌లాగా నీళ్ళు చిమ్ముతాయి కానీ, క్రింద నీరు ఉండదు. దయచేసి చెఱువులకు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే, హంద్రీ-నీవా, సుజల స్రవంతి అని మంచి మంచి పేర్లు పెట్టారు. హంద్రీ-నీవా నుంచి వచ్చే నీళ్ళను జలవనరుల శాఖా మంత్రిగారి కృషి వల్ల గత 10 సంవత్సరములుగా రాని నీళ్ళు ఈ సంవత్సరం ఆ చెఱువులన్నీ నీటితో నింపుకోవడం జరిగింది. అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ విధమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అధ్యక్షా, ఆయా చెఱువులను నీటితో నింపాలి. కాబట్టి, ఆయా చెఱువులకు ఎన్ని నీళ్ళు అందించాలో దానిని జీవో ప్రకారంగా ఏర్పాటు చేస్తే మేలవుతుంది. మా జిల్లా నుంచే కడప, పులివెందుల కాలువ వెళుతుంది. కాబట్టి, అలొకేషన్ ఆఫ్ వాటర్ ఉంటే, ఆయా చెఱువులకు ఎన్ని క్యూసెక్కుల నీరు ఇస్తారో దాని ద్వారా చెఱువులను నింపుకోవడం జరుగుతుంది.

అదేవిధంగా, నదుల అనుసంధానానికి సంబంధించి మన ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం ఒక బృహత్తరమైన సంకల్పం. పట్టిసీమ ద్వారా మా జిల్లాలన్నీ సస్యశ్యామలం చేయాలనే ఒక బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శ్రీశైలం ద్వారా ద్వారా హంద్రీ-నీవాకు, అక్కడ నుంచి మా జిల్లాకు నీరు వస్తే, భవిష్యత్తులో ఆ ప్రాంతం సాగునీరు, త్రాగునీరుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

అంతేగాకుండా, మా ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, వర్షాన్ని నువ్వు పడూ, పడవద్దని ఎవరూ ఆర్డర్ చేయలేరు. అత్యల్ప

వర్షపాతం ఉన్న మా జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని మొన్ననే ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చి చెప్పారు. కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే, మంచి పరిశ్రమలను నెలకొల్పితే నిరుద్యోగ సమస్యను తీర్చడానికి వీలవుతుంది. అక్కడి యువతకు ఉద్యోగావకాశాలను కల్పించినట్లు అవుతుంది. తద్వారా ఆయా కుటుంబాలు కనీసం మూడు పూటలా భోజనం చేయడానికి అవకాశం ఉంటుంది.

అలాగే, వలసలకు సంబంధించి చూస్తే, నిన్న సభలో చాలామంది మాట్లాడారు. బెంగుళూరు, కర్ణాటక ప్రాంతాలలో మా అనంతపురం జిల్లాకన్నా, ఎక్కువ కూలీ ఇవ్వడం జరుగుతుంది. మా జిల్లాలో సుమారు రూ.150, రూ.100లు ఇస్తే, బెంగుళూరు, కర్ణాటకలలో రూ.500లు కూలీ ఇస్తున్నారు. అక్కడికి వెళ్ళి బాగుపడిన వారు ఇక్కడకు వచ్చి, జాతర్లు మొదలైనవి జరుపుతున్నారు. ఈప్రభుత్వంలోనే చాలామంది వలసలు వెళుతున్నారని చెప్పడం కన్నా, కడపలో చాలామంది సౌదీకి వలసలు వెళుతున్నారని సభ్యులు చెప్పారు. 1966వ సంతవత్సరం నుంచే సౌదీకి వలసలు వెళ్ళడం కడప వాసులకు అలవాటు. ఆ ప్రాంతంలో కడప నుంచి సౌదీకి వెళ్ళిన వారు అత్యంత సుందరమైన భవనాలను కూడా ఏర్పాటు చేసుకున్నారు.

మ.12.40

అటువంటి దాన్ని ఏదో రాజకీయంగా మాట్లాడటం కాదు గానీ, సమస్య శాశ్వత పరిష్కారానికి ఏం సలహాలు ఇవ్వాలో అవిస్తే బాగుంటుంది. ఏదో కరువు చూసి భయపడి అనేది కాదు. అధ్యక్షా, గతంలో ఒక నాయకుడు పగ్గెలు చీలిన భూమి మీద నడుస్తుంటే ఒక్క అడుగు వేయగానే బుస్సుమని నీళ్లు వచ్చిన రోజు మేము చూడటం జరిగింది. కాబట్టి, ఈ కరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాల్సిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీనివాసులు రెడ్డి గారూ..

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా..

MR.CHAIRMAN: I have already called Mr. Srinivasula Reddy.

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా.. ఒక్క నిమిషం. ఇక్కడ లేని వాళ్ల గురించి ఆమె మాట్లాడుతున్నారు. కర్నూలు జిల్లా మల్యాల నుండి అనంతపురం జిల్లా జీడిమెట్ల వరకు......

మిస్టర్ ఛైర్మన్: ఏం మాట్లాడతారండీ?

శ్రీ బి. చంగల్ రాయుడు: ఆమె మాట్లాడినదే నేను మాట్లాడుతున్నాను సార్.

మిస్టర్ ఛైర్మన్: మినిష్టర్‌కు బదులు మీరు రిప్లై ఇస్తారా?

శ్రీ బి. చంగల్ రాయుడు: అనంతపురం జిల్లా జీడిమెట్ల వరకు నీళ్లు వదిలారు. నీళ్లు వదిలిన విషయం మీరు (శ్రీమతి పి. శమంతకమణి గార్ని ఉద్దేశించి) చూడలేదా? నిన్న హంద్రీనీవా గురించి

మీరు ప్రశ్న వేశారు. మీరిద్దరూ కనపడకుండా పోయారు. మంత్రి గారు నిన్న రిప్లైకి రెడీగా ఉంటే, ప్రశ్న వేసిన వాళ్లు సభలో లేరు. ఇప్పుడు నాసిరకం పైపులని అంటున్నారు. ప్రశ్న వేసినప్పుడు మీరు ఏమైపోయారు? సభలో కనపడకుండా పోయారు. (మైకు లేదు)

శ్రీమతి పి. శమంతకమణిః మీ వాళ్లే వెళ్లిపోయారు. నన్ను రెచ్చగొట్టకండి. లక్షల కోట్లు తిని పేదల నోళ్లు కొట్టారు. మళ్లా తగుదునమ్మా అని చెబుతున్నారు. అనంతపురం జిల్లాకు రండి చూపిస్తాము. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాసులు రెడ్డి గారూ.. మాట్లాడండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః కరువుపై మాట్లాడేందుకు నన్ను అనుమతించినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం)ః సార్, మీరు చెప్పింది you should make applicable at all times to everybody. When I was standing on my legs and beseeching you that I am not yielding, you allowed the other Member to speak… (Without mike)

మిస్టర్ ఛైర్మన్ః ఇప్పుడు మీరు మాట్లాడతారా?

శ్రీ సి.రామచంద్రయ్యః మాట్లాడటం కాదండీ. We have got full respect to the Chair. (Without mike)

MR.CHAIRMAN: Everybody, including the Ministers will have the respect towards the Chair. There is no doubt about it.

SRI.C.RAMA CHANDRAIAH: Yes.. everybody including the Ministers Sir. వాళ్లేమీ సెపరేట్ కాదు. నేను నిలబడి ఉండి, రిక్వెస్ట్ చేశాను. Sir, I am not yielding అన్నాను. The other gentleman, is he a Minister to give reply? What is the logic you applied now. ఇప్పుడు మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు, మీరు మాట్లాడాల్సిన అవసరం లేదు, కూర్చోండి అన్నారు. మీరు కీన్‌గా వాచ్ చేయండి. ఒకరికొక రూల్, ఇంకొకరికి ఇంకో రూలు అప్లై చేస్తే చాలా కష్టం. ఇలాగైతే మీరు హౌస్‌ని కంట్రోల్ చేయలేరు. (మైకు లేదు)

MR.CHAIRMAN: I have noted your point.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, కరువు మీద నన్ను చర్చకు అనుమతించినందుకు మీకు నా ధన్యవాదాలు. కరువు అనగానే అనంతపురం జిల్లా పేటెంట్‌లాగా అయిపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అనంతపురం జిల్లాతోపాటు, చిత్తూరు జిల్లాలోని పడమట మండలాల దుస్థితి ఎడారిని తలపిస్తోంది. అక్కడ 2500 గ్రామాలకు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న పరిస్థితే అందుకు చక్కని ఉదాహరణ. ఇదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిస్థితులు తీసుకుంటే, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరులతోబాటు, ఒకప్పుడు కర్నూలు జిల్లాలో భాగాలైన ప్రకాశం జిల్లాలోని మండలాల పరిస్థితిని కూడా ఒకసారి పరిగణనలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ప్రకాశం జిల్లాలోని 56 మండలాల్లో 31 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం వారు ప్రకటించారు. ముఖ్యంగా కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి, ఒంగోలు-2 మున్నగు ప్రాంతాల్లో కూడా తీవ్రమైన మంచినీటి

ఎద్దడి ఉంది. దాదాపు ఈ సీజన్‌లో వేయవలసిన పంటలు పూర్తిగా వేయలేని పరిస్థితి ఉంది. ఈ రోజున ఆ ప్రాంతంలోని 500 పంచాయతీల్లో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఉంది. 126 చెరువులు ఎన్నడూ లేనంతగా ఎండిపోయిన పరిస్థితులున్నాయి. 17 సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో పూర్తిగా చుక్కనీరు లేని పరిస్థితి ఉంది.

కొన్ని, కొన్ని మండలాల్లో ఫ్లోరోసిస్‌తో కూడుకున్న నీటిని త్రాగడం వల్ల, భయాందోళనకు గురి చేసే ఫ్లోరోసిస్ వ్యాధి బారినపడ్డ బాధితులు ఉన్న పరిస్థితులున్నాయి. ఆ జిల్లా కలెక్టర్ గారు నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి 1.5 టిఎంసిల నీరు అత్యవసరంగా కావాలని రికమెండ్ చేసినప్పటికీ విడుదల కాని పరిస్థితులు ఉన్నాయి. అదే విధంగా చాలా రిపిటీషన్స్ వచ్చిన అంశాలున్నాయి కాబట్టి, వాటి జోలికి నేను వెళ్లడం లేదు. నెల్లూరు జిల్లా అంటే చాలా ఆనందదాయకమైన జిల్లా, హెవెన్‌తో కూడుకున్న వాతావరణమని మనం అనుకుంటుంటాము.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు, నెల్లూరు)ః నెల్లూరు జిల్లాలో కోవూరు ప్రాంతం ఒక్కటే డెల్టా ప్రాంతం.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అవునండీ. అటువంటి జిల్లాలో కూడా 20 మండలాల్లో పూర్తి స్థాయిలో అనావృష్టి వాతావరణం కనపడుతోందంటే మనమందరం ఆశ్చర్యపడవలసిన అవసరం ఉంది. ఉదయగిరి నియోజకవర్గంలోని మొత్తం 8 మండలాల్లో 500 అడుగుల లోతున బోర్లు వేసినా సరే, ఒక్క డ్రాపంటే ఒక్క డ్రాప్ కూడా నీరు లేని పరిస్థితి ఉంది. కావలి, ఆత్మకూరు, వెంకటగిరి, గూడూరుపేట, సూళ్లూరుపేట ప్రాంతాల్లో సైతం భూగర్భ జలాలు పూర్తి స్థాయిలో అడుగంటిపోయిన పరిస్థితి ఉంది. పంటలు లేవు. ఉపాధి హామీ పనులు గతంతో పోల్చుకుంటే పూర్తి స్థాయిలో తగ్గించేశారు. మరి నెల్లూరు జిల్లాలో కరువు మండలాలను డిక్లేర్ చేయాలంటే, చాలా మండలాలను సెప్టెంబరు-31 ప్రాతిపదికగా తీసుకుంటున్న పరిస్థితి ఉంది. ఈ జిల్లాల నుండి కూడా ప్రజలు మద్రాసు, బెంగుళూరు, హైదరాబాదులకు వలసలు వెళ్లినటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ సందర్భంగా పూర్తి స్థాయిలో ఈ కరువు కేవలం ప్రకాశం జిల్లా వరకే, రాయలసీమ జిల్లాల వరకే వ్యాపించిందని అనుకుంటే పొరపాటు. పూర్తిగా ఇవాళ గుంటూరు జిల్లాలోని పల్నాడు, మాచర్ల ప్రాంతాల్లో దుర్భరమైన త్రాగునీటి ఎద్దడి ఉంది. ఉభయ గోదావరి జిల్లాల్లోనూ అతివృష్టి, అనావృష్టితో అలమటిస్తున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వంటి జిల్లాల్లో కూడా తీవ్రమైన కరువు ఛాయలను ఈ రోజు రాష్ట్రం ఎదుర్కొంటున్న నేపథ్యం ఉంది. సాధారణ పంటలతోబాటు, ఉద్యానవన పంటలైన మామిడి, బత్తాయి, చీనీ తోటలు ఏ పరిస్థితుల్లో ఎండిపోయాయో ఒకసారి దృష్టికి తెచ్చుకోవాల్సిన ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి. చిత్తూరు జిల్లా మ్యాంగో నగరం అనే పేరు దామల్‌చెరువు ప్రాంతానికి ఉంది. అక్కడ దాదాపు పది వేల ఎకరాల్లోని మామిడి తోటలు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి ఉంది.

నిన్న నేను ఫోటోలు కూడా తీసుకువచ్చాను. ఈ రోజు మరి అనుమతిస్తారో లేదోనన్న సందేహంతో తీసుకురాలేదు. అక్కడ పూర్తిగా మామిడి చెట్లు నరికి కలపగా అమ్ముకుంటున్న దుస్థితి ఉంది. అనంతపురం జిల్లాలో బత్తాయి తోటలు సుమారు 50 వేల ఎకరాల పైచిలుకు నాశనమైన పరిస్థితి ఉంది. కడప జిల్లాలో కూడా బత్తాయి, చీనీ నిమ్మ తోటలన్నీ కూడా పూర్తిగా నాశనమైన పరిస్థితి ఉంది. ఈ రోజు ఇంత పెద్ద ఎత్తున భారతదేశంలో ఎన్నడూ లేని కరువు పరిస్థితుల్ని ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటోంది. ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న కరువును జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునేలా ఒత్తిడి తీసుకురాకపోతే చాలా కష్టం. ఈ రోజు పూర్తి స్థాయిలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఎవరు

అవునన్నా, కాదన్నా హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులకు అత్యధికమైన ప్రాధాన్యతనివ్వవలసిన అవసరముంది. అయినప్పటికీ, పట్టిసీమ ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చారు. అందుకు మనమంతా సంతోషించవలసిందే. అది నేను కూడా కాదనడం లేదు. కానీ, రూ.1260 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే పూర్తయ్యే హంద్రీనీవాను మొదటి ప్రయారిటీగా ఎందుకు పూర్తి చేయలేదని రాయలసీమలోని అన్ని జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లా ప్రాంతీయులు భగభగ మండుతున్నారనేది మాత్రం ఈ ప్రభుత్వం గుర్తించవలసిన అవసరమున్నది.

ఇటువంటి సందర్భంలో వేరు శెనగ విత్తనాలకు ఇచ్చిన రాయితీ, మార్కెట్ రేటును రూ.7,160/- గా ప్రకటించారు. రైతులు మార్కెట్ రేటుకే విత్తనాలను కొనుక్కున్నారు. 33 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. ఆ దిశగా రూ.2,160/- రూపాయలు ధరకు, ప్రతి రైతుకు మూడు, మూడు బస్తాల చొప్పున 30 కిలోలు ఇచ్చారు. వాటి పేమెంట్ ఇంతవరకు జరగలేదు. పరిస్థితులు ఇట్లా కొనసాగుతున్నాయి. వీటికి శాశ్వత పరిష్కారం అంటే ప్రాజెక్టులు కట్టినాసరే, వర్షాభావ పరిస్థితులు, వర్షాల మీద ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. మరి ఈ నేపథ్యంలో ఈ ప్రాంతాలన్నింటినీ ఎట్లా అభివృద్ధి చేసుకోవాలి? అభివృద్ధికి అవకాశాలున్న నేపథ్యం ఏమిటి? మీకు తెలుసు కర్నూలు జిల్లాలో నేషనల్ సీడ్ కార్పోరేషన్ ఉంది. అది 8 రాష్ట్రాలకు కావాల్సిన విత్తనాలను సరఫరా చేస్తున్నది. అటువంటి దానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యత తగ్గించారనేది వాస్తవం. చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో ఏపీ సీడ్స్ సెంటర్ ఉంది. అది కేవలం వరి విత్తనాలను మాత్రమే సరఫరా చేసేది. ఈ రోజు ఆ పరిస్థితి కూడా పూర్తి స్థాయిలో లేదు. తిరుపతిలో అగ్రికల్చర్ కాలేజీ ఉంది. ఆ కాలేజీకి కావాల్సిన స్థలాన్నంతా ఒక పర్యాయం 150 ఎకరాలను తిరుపతి జూకి ఇచ్చాము. ఇంకొక పర్యాయం గాలేరు-నగరి ప్రాజెక్టు కోసమని 50 ఎకరాలిచ్చారు. ఇప్పుడక్కడ క్షేత్ర స్థాయి పరిశోధనల కోసం సుమారు 50 ఎకరాలు జూ సెంటరులో నిరుపయోగంగా ఉన్న దాన్ని ఇవ్వండని అడుగుతున్న పరిస్థితి ఉంది.

మ. 12.50

ఈ ప్రత్యామ్నాయాలను ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ప్రాంతంలో ప్రాజెక్టులతోబాటు పరిశ్రమలను కూడా తీసుకురావలసిన అవసరం ఉన్నది. రాజస్థాన్‌లో ఎడారి ఉంది. అయినా సరే, ఆ రాష్ట్రానికి తగిన విధంగా వారు ఏ విధంగా పంటలు వేస్తున్నారు, ఏ విధంగా వారి జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారో మనం గమనించాలి. మన రాష్ట్రంలో కూడా వ్యవసాయం పూర్తి స్థాయిలో జరగడానికి మొదటి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉన్నది. అందులో సందేహమే లేదు. అయితే, పరిశ్రమలకు కూడా అవకాశం ఇవ్వాలి. ఈ రోజు నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన శ్రీ సిటీని మొన్న టూర్ సందర్భంగా చూడడం జరిగింది. అంతకుముందు కూడా మేము గమనించాము. అక్కడ 6,500 ఎకరాల భూమిని ఇచ్చారు. సత్యవేడు, వరదాయపాలెం, తడ మండలాలు అందులో ముఖ్యమైనవి. రైతులు పెంచుకున్న ఉద్యానవన పంటలు, మామిడి, జీడిమామిడి తోటలతో సహా రైతులు తమ భూములను ఇచ్చారు. కానీ, ఈనాడు అక్కడ ఈ రెండు జిల్లాలకు చెందినవారు 200మంది కంటే ఎక్కువ లేరు. మద్రాస్ నుండి బస్సు వస్తుంది. పదివేల ఉద్యోగాలు, పదిహేనువేల ఉద్యోగాలు వాళ్లకే వస్తాయి. అదేమని అడిగితే, ఇక్కడ స్కిల్డ్ వర్కర్లు లేరని అంటారు. స్కిల్డ్ వర్కర్లు ఏమన్నా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి పుట్టుకొస్తారా? నైపుణ్యాలను పెంచుకోవలసిన బాధ్యత మనమీద లేదా? పోనీ, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ ఉద్యోగాలైనా ఇవ్వవచ్చు కదా! అవి కూడా ఇవ్వకుండా రైతుల దగ్గర నుండి భూములు మాత్రం స్వాధీనం చేసుకుని ఈ విధంగా చేయడం వారి త్యాగాలకు అర్థం లేని పరిస్థితి నెలకొని ఉన్న మాట వాస్తవం కాదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రాజకీయాలకు, అధికారాలకు అతీతంగా యుద్ధప్రాతిపదికన తీసుకోవలసిన చర్యలు ఏవైతే ఉన్నాయో వాటికి మొదటి ప్రాధాన్యతనివ్వాలి.

మూడు పూటలా తినేవాళ్లను, అసలు తినకుండా పస్తులుండేవాళ్లను ఒకే విధంగా చూడడం అన్యాయమని నేను మనవి చేస్తున్నాను.

హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలి. ఇప్పటికే ఇచ్చిన గడువు దాటిపోయింది. 14 నెలలైంది, ఇంతవరకూ అతీగతీ లేదు. ఎవరు అవునన్నా, కాదన్నా 75 శాతం పనులు పూర్తయ్యాయి. 25 శాతం పనులను మాత్రమే మనం పూర్తి చేసుకోవాలి. వాటిని పట్టుదలగా మనం పూర్తిచేసుకోగలగాలి. ప్రతి సంవత్సరం కరవు గురించి, పెండింగ్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుకుంటూనే ఉన్నాము. ఎప్పుడో ఒకప్పుడు ప్రాజెక్టులు నిండుతున్నాయి గానీ, రిజర్వ్ చేసుకోవడానికి నీలు లేని పెండింగ్ ప్రాజెక్టులను మనం చూస్తున్నాము. ఈ పరిస్థితులలో ఎగువ స్థాయిలో ఉన్న ఆలమట్టి డ్యాంలో నీళ్లున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నీటి నిల్వలు చూస్తే భయమేస్తున్నది. సాగునీరు కాదు కనీసం త్రాగునీటికైనా సరిపోతాయా అనిపిస్తున్నది. ఇప్పటికే మా జిల్లాలో త్రాగునీరు లేదు. చిత్తూరు జిల్లాలో ఒక లక్ష బోర్లు ఎండిపోయాయి. అనంతపురం, కడప, కర్నూలలో మూడు లక్షల బోర్లు ఎండిపోయాయి. నేను నివసించే పడమట ప్రాంతం నుండి తీసుకుంటే ఆ ప్రాంతాలు నీటికి ఎంత ఇబ్బందిపడుతున్నామో తెలుస్తుంది. మా ప్రాంతంలో చెబితే సిగ్గు చేటు గానీ, పాడి ఆవుల మీద, అది కూడా కేవలం ఒక ఆవు మీద ఆధారపడి జీవనం చేసుకుంటున్న కుటుంబాలున్నాయి. నీరు కొనుక్కుని త్రాగుతూ కూడా బిడ్డలను చదివించుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. ఆ బిడ్డలకు కూడా ఉద్యోగాలు లేక ఆఖరుకి రక్తం అమ్ముకుని జీవనం గడుపుతున్న పరిస్థితి నెలకొని ఉంది.

మా జిల్లాలో గుర్రంకొండలో అమలేపల్లి అని ఒక పల్లె ఉంది. ఒకప్పుడు 700మంది జనాభాతో రైతులతో కళకళలాడే పల్లె అది. ఈనాడు ఒక్కసారి ఆ ఊరు వెళ్లి చూస్తే, మిద్దెలు కనిపిస్తాయి కానీ, మనుషులు కనిపించరు. ఆ పల్లెలో50మందికి మించి ప్రజలు కనిపించని పరిస్థితి నెలకొంది. తంబాలపల్లి, కదిరి, మొలకల చెరువు వంటి ప్రాంతాలలో ఉన్న ప్రజలు తమ దగ్గర ఉన్న ఆవులను, దూడలను కబేళాలకు తరలిస్తూ కాలం గడుపుతున్నారు. కోళ్ల వ్యాపారం అయిపోయింది, పాడి వ్యాపారం చేసుకోవడానికి నీళ్లు లేవు. పశుగ్రాసం లేదు. అయ్యో అంటే ఆదుకునే దిక్కే లేదు. అయినా బోర్లు వెయ్యద్దంటే వేయకుండా ఉంటారా? ఎవరం ఏమీ చేయలేము. అయినా, ఏదో ఆశ. త్రాగునీటికోసం వెయ్యి అడుగులు బోర్లు వేసినా ఒక్క చుక్క కూడా నీరు రాని పరిస్థితి ఉంది. నేనింతకుముందు కరవు మీద మాట్లాడినప్పుడు కూడా కంబాలపల్లి ప్రాంతంలో ఒక వ్యక్తి 1500 అడుగుల బోర్లను 7 సార్లు వేసి నీళ్లు పడక, ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి నేను ఇక్కడ ప్రస్తావించాను. ఆ మండలాలన్నింటిలో కూడా కొంతమంది చేబదులు వెయ్యో, రెండు వేలో తీసుకుని ఊరు వదిలి వెళ్లిపోయి అదృశ్యమయ్యే పరిస్థితుల ఉన్నాయి. ముసలివాళ్లు మాత్రమే మిద్దెలకు దిక్కయ్యారు. అధ్యక్షా, ఈనాడు వాతావరణం ఈ విధంగా ఉన్నటువంటి నేపథ్యంలో కరవును జాతీయ విపత్తుగా ప్రకటించి ఆలమట్టి డ్యాం నుండి త్రాగునీటి కోసం తక్షణం విడుదల చేయడానికి మనం డిమాండ్ చేయాలి. కరవు ప్రాంతాలలో పరిశ్రమలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఆలోచించాలి. ఇప్పటికే పరిశ్రమలు ఉన్నవాటిల్లో ఏ విధంగా ఉద్యోగాలు ఇవ్వాలో చూడాలని ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అనంతపురం, కడప, కర్నూలు వంటి ఖనిజాలు లభించే జిల్లాలలో కూడా పరిశ్రమలు స్థాపించకుండా వేరే జిల్లాలకు పరిశ్రమలు తరలిపోతున్నాయెందుకు? ఆ ప్రాంతాలలోని పరిశ్రమలను కూడా క్రైటీరియాగా తీసుకుని కరవుకు తగిన ఉపశమనం కలిగించాలని కోరుతున్నాను. కరవుతో రాజకీయాలు చేయవద్దని మనవిచేస్తూ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులను నాలుగు నెలలలోపల పూర్తి చేయవలసిందిగా మరొకసారి హంబుల్‌గా విజ్ఞప్తి చేస్తూ, బోర్లు ఎండిపోయినవాళ్లకు రెమ్యూనరేషన్ ఇవ్వాలని

కోరుతున్నాను. అలాగే, వేరుశనగ విత్తనాలు వేశారు గానీ, పంట పోయింది వారికి కూడా పంట నష్టపరిహారం ఇవ్వాలి, బోర్లు వేసి చనిపోయిన కుటుంబాలను కూడా ఆదుకోవాల్సిన ప్రత్యేక పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొని ఉంది. యావత్తు రాష్ట్రం కరవుమయం అయింది. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పటికే చాలామంది సభ్యులు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అదే పాయింట్ రిపీట్ చేయవద్దండీ. కొత్త పాయింట్స్ ఏమైనా ఉంటే మాట్లాడండి. అందుకు ప్రభుత్వం సమాధానమిస్తుంది.

శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి : అధ్యక్షా, మొదటిసారిగా ఈ చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కరవు, తీవ్ర వర్షాభావ పరిస్థితులు దానికనుగుణంగా ఉత్పన్నమైన భయానక పరిస్థితులన్నింటినీ నా సహచర మిత్రులందరూ సవివరంగా ఆవిష్కరించారు. నేను మరల వాటి జోలికి వెళ్లకుండా మాట్లాడతాను. ఒక దశాబ్ద కాలంగా కేవలం రెండు సంవత్సరాలు తప్ప మిగిలిన అన్ని సంవత్సరాలలో కూడా ఈ రాష్ట్రంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు, కరవు యొక్క విలయ తాండవం అందరికీ తెలిసిన విషయమే. దీనికి ప్రభుత్వం యొక్క బాధ్యత, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి కూడా సహచర సభ్యులు వివరించారు. ఇందుకు ఒక షార్ట్ టర్మ్ యాక్షన్, లాంగ్ టర్మ్ యాక్షన్ తీసుకోవాలి. కరవు ద్వారా ఉత్పన్నమైన సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఒకటి, రెండవది – శాశ్వతంగా ఈ కరవును నివారించడానికి లాంగ్‌టర్మ్ విజన్ ఉన్న విధానాలను తీసుకోవడం ప్రధానమైన సూచనగా నేను భావిస్తున్నాను. ఈ కరవు గురించి ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ప్రభుత్వం వారికి భరోసా కల్పించాలి. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది అనే కాన్ఫిడెన్స్ కల్పించాలి. కరవే మనలను చూసి భయపడే పరిస్థితిని మనం కల్పించుకోగలగాలి. అయితే, అందుకనుగుణంగా ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటుందని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. రాబోయే రోజులలో కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో, దృఢ నిశ్చయంతో మన ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు దృష్టిపెట్టారు. కానీ, వాటికి కూడా కొంతమంది పెద్దలు వక్రభాష్యం చెబుతూ, వ్యంగ్యాస్త్రాలను సంధించడాన్ని వారి విజ్ఞతకే నేను వదిలివేస్తున్నాను. అయితే, ఈ సందర్భంగా శాశ్వత కరవు నివారణ చర్యల కోసం ప్రభుత్వం ఏఏ కార్యక్రమాలు రూపొందించిందో అందరికీ తెలిసిందే. అందులో ప్రధానంగా నీరు–చెట్టు కార్యక్రమం, వాటర్ హార్వెస్టింగ్ వంటి లాంగ్‌టైం విజన్ ఉన్న కార్యక్రమాలను ప్రవేశపెట్టడం మనం చూస్తున్నాము. అంతేగాకుండా, తక్షణ సహాయక చర్యల గురించి సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారు చాలా చక్కగా చెప్పారు. త్రాగునీటి సమస్యను నివారించడానికి, అదే విధంగా సాగునీటి సమస్యను అధిగమించేందుకు మరియు ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షించవలసిన అవసరం ఉన్నది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చర్యలకు అభినందనలు తెలియచేయవలసిన అవసరం ఉందని మనవిచేసుకుంటూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

శ్రీ సోము వీర్రాజు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ప్రధానంగా ఈ చర్చలో చెట్టు-నీరు గురించి ఎక్కువగా చర్చ జరుగుతోంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సోషల్ ఫారెస్ట్రీ గానీ, అటవీ శాఖ గానీ విపరీతంగా చెట్లను పెంచుతున్నాయి. కానీ, ఆ చెట్లన్నీ బ్రతికి ఉంటే మనం రాష్ట్రమంతా అడవి అయిపోయి ఉండేది, వర్షాలు విస్తృతంగా కురవడానికి అవకాశముండేది. ఇప్పుడు మళ్లీ మన ముఖ్యమంత్రిగారు చెట్టు-నీరు కోసం ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. చెట్ల పెంపకం కోసం మా జిల్లాలో కడియం నర్సరీ ఉన్నది. వారికి ఈ బాధ్యతను అప్పజెప్పి, చెట్లు బ్రతికిన తర్వాతనే డబ్బులిచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లయితే కరవుకు సంబంధించి చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి (స్థానిక సంస్థలు, కర్నూలు) : అధ్యక్షా, ముందుగా నాకీ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అన్ని జిల్లాలకంటే మా కర్నూలు జిల్లాలో వర్షపాతం చాలా తక్కువగా ఉంది. మా వెనుకబడిన జిల్లా అభివృద్ధి గురించి మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు వారికి మాజిల్లా తరఫున నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధికారులను, కాంట్రాక్టర్లను సమన్వయపరచి పెండింగ్‌లో ఉన్న అనేక ప్రాజెక్టులను శీఘ్రగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మా రాయలసీమ రైతాంగం తరఫున ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. మాజిల్లాలో 53 మండలాలు ఉన్నాయి. ఆ 53 మండలాల్లో నేటికి కూడా వర్షాలు లేక తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. గత సంవత్సరం కంటే 47.4 శాతం వర్షపాతం నేటికి తక్కువగా నమోదైంది. 17 మండలాల్లో ఇప్పటివరకూ 60 శాతానికి పైగా తక్కువ వర్షపాతం నమోదైంది. గత సంవత్సరం 6,26,465 హెక్టార్లలో పంటలు సాగుచేయగా ఈ సంవత్సరం 2,25,653 హెక్టార్లలో మాత్రమే సాగుచేయడం జరిగింది. ఇప్పటికే రైతన్నలు పంటలను దున్నడం జరిగింది. మరో నాలుగైదు రోజుల్లో లక్ష ఎకరాలను దున్నే పరిస్థితి ఉంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకంటే మా జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని గౌరవ సభ్యులు శ్రీ తిప్పేస్వామి గారు కూడా చెప్పడం జరిగింది. కాబట్టి మా కర్నూలు జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించవలసిందిగా మా రైతాంగం తరఫున నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, రాయలసీమ జిల్లాల్లో ప్రత్యేకించి గత రెండు దశాబ్దాలుగా నైరుతి రుతుపవనాలు గానీ, ఈశాన్య రుతుపవనాలు గానీ రెండూ కూడా సరిగా రావడం లేదు. సాధారణంగా, రాయలసీమ జిల్లాల్లో జూన్ నెలాఖరున లేదా జూలై నెలలో విత్తనాలు నాటే పరిస్థితి ఉంటుంది. కానీ, ఆ సీజన్ పూర్తిగా డిస్టర్బ్ అయిపోయింది. ఈసారి జూలై నెలలో వర్షం పడితే, పరిస్థితి ఆశాజనకంగా ఉందని, రైతులంతా విత్తనాలు వేసిన తర్వాత కంటిన్యూగా 40 నుంచి 50 రోజులు dry spell రావడం, వేసిన విత్తనాలు ఎండిపోయి, చనిపోవడంతో నేడు రాష్ట్రంలో చాలా ఇబ్బందికర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వారం రోజుల క్రిందట మంచి వర్షమైతే వచ్చింది కానీ, అప్పటి వరకూ వచ్చిన పంటంతా పూర్తిగా నాశనమైన పరిస్థితి ఉంది. కరవు వచ్చినపుడు రెండు పద్ధతుల ద్వారా డీల్ చేయాలి. ఒకటి, దీర్ఘకాలిక ప్రణాళిక, రెండవది, యుద్ధప్రాతిపదికన చేయవలసిన తాత్కాలికమైన ప్రణాళిక. దీర్ఘకాలిక ప్రణాళిక కోసం ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి చర్యలపై ఎవరూ ఎటువంటి సందేహాలు పెట్టుకోవలసిన అవసరం లేదు. ఎందుకంటే, నేను ఆయనతో సమావేశాలకు వెళ్లినపుడు, టి.డి.ఎల్.పి. సమావేశాలలో, స్థానికంగా జిల్లాలను సందర్శించినపుడు కూడా ఆయన చేస్తోన్న ప్రయత్నాలను నేను స్వయంగా చూడడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఈనాడు రాష్ట్రంలో ఉన్న నదులన్నింటినీ అనుసంధానం చేసి ముఖ్యంగా ఎక్కడైతే నీటివనరులు ఉన్నాయో అక్కడ నుంచి మరియు గోదావరి నదీజలాల నుంచి అన్ని ప్రాంతాలకు నీటిని తీసుకురావాలనే ఒక సంకల్పం, అదే కాకుండా ఇటీవల మాట్లాడినపుడు, ఎక్కడైతే నీరు ఉన్నదో, ఆ నీటినంతా కూడా లిఫ్ట్‌చేసి, ఏర్లు ఎక్కడెక్కడ ఉన్నాయో, ఆ ఏర్లు అన్నింటిలో కూడా, ప్రతి ఒక్క ఏటిలో కూడా ఒక టి.ఎమ్.సి. లేదా రెండు టి.ఎమ్.సి.ల నీటిని పారించి భూగర్భ జలాలన్నింటినీ కూడా 3 నుంచి 8 మీటర్ల లోతుకు తీసుకుపోవాలనే ఆయన సంకల్పాన్ని, నిజంగా రాయలసీమ వాసులు మరియు ప్రతి ఒక్కరూ మెచ్చుకోవలసిన అవసరముంది.

పది సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టులన్నీ కూడా నత్తనడక నడుస్తోంటే వాటన్నింటనీ వేగవంతం చేయడంకోసం కాంట్రాక్టర్లు కొన్ని విచిత్రమైన కోరికలు కోరినప్పటికీ, ఏదో విధంగా ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి ఈ సంవత్సరమే నీరందించాలని డెడ్‌లైన్ పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం అయిపోయింది కదా, ఇంకా నీరివ్వలేదని మాజిల్లాలో కొంతమంది మాట్లాడుతున్నారు. గత పది సంవత్సరాల నుంచి ఎవ్వరూ కూడా సాహసం చేయలేదు. ఈ సంవత్సరంలోనే నీరివ్వాలని ఆయన చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తూ ఉంటే, హర్షించడానికి బదులు దానిని కూడా రాజకీయం చేసే పరిస్థితిలో కొంతమంది ఉన్నారు. దీర్ఘకాలికంగా చేసే అన్ని అంశాల్లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిమీద ప్రజలందరికీ పూర్తి విశ్వాసముంది. తప్పకుండా ఆయన అవన్నీ పూర్తిచేస్తారు. కానీ, తాత్కాలికంగా యుద్ధప్రాతిపదికన చేయవలసిన కొన్ని అంశాలపై నేను కొన్ని సూచనలను ఇవ్వదలచుకున్నాను. ప్రతిసారీ విత్తనాలు విత్తేటపుడు ప్రభుత్వాలు సబ్సిడీపై రైతులకు విత్తనాలు ఇవ్వడం జరుగుతోంది. ఉదాహరణకు, 50 శాతం సబ్సిడీ అంటే, వేరుశనగ బయట మార్కెట్‌లో రూ. 2 వేలు ఉంటే, రూ. 1500 లు లేదా రూ. 1600 లు సబ్సిడీకి ఇస్తామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఈ సబ్సిడీ ఎవరికి పోతోంది? దీనిపై ప్రభుత్వాలన్నీ ఆలోచన చేయాలి. ఈ సబ్సిడీ మొత్తాన్ని మధ్యవర్తులు, దళారీలు తీసుకునిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. దీనికంటే, విత్తనాలను రైతులే కొనుక్కుని, వారికే డైరక్టుగా సబ్సిడీ మొత్తాన్ని చెల్లిస్తే బాగుంటుందని నేను ఒక సలహా ఇస్తున్నాను.

**మ. 1.10**

తాగునీరు చాలా తీవ్రమైన సమస్యగా ఉంది. తిండికి లేక గంజి తాగుతున్నారని, చాలామంది చనిపోతున్నారని కొంతమంది అంటున్నారు. కానీ దీనికి నేను ఒప్పుకోను. ఇప్పుడున్న ప్రభుత్వంవల్ల ప్రజలు ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. ప్రభుత్వం అందచేసే సబ్సిడీ బియ్యం వల్ల ఆకలితో ఎవరూ బాధపడడం లేదు. అయితే కరవు ఉన్నప్పుడు మిగతా యాక్టివిటీలన్నీ ఆగిపోతాయి. దానివల్ల మాకుండాల్సిన హోదా పూర్తిస్థాయిలో తగ్గిపోతుంది. తాగునీళ్ళ గురించి మేము ప్రధానంగా బాధపడుతున్నాము. గ్రామాలలో 1400, 1500 అడుగుల వరకూ తవ్వినా నీళ్ళు పడడంలేదు. ఇప్పుడు అనేక ప్రాంతాల్లో పెద్ద పెద్ద రిజర్వాయర్లున్నాయి. ఆ రిజర్వాయర్లను ఉపయోగించుకుని ఎందుకు తాగునీటిని ఇవ్వకూడదనే విషయాన్ని ఒకసారి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే 1000, 1500 అడుగులు బోర్లు వేసినా కూడా ప్రభుత్వానికి నష్టం రావడమే గాకుండా మోటార్లకు విపరీతమైన విద్యుత్ అవుతోంది. అందుకే ఉన్న ప్రాజెక్టులను సోర్సెస్‌గా తీసుకుని ఒక గ్రిడ్ తయారు చేసినట్లయితే సమస్య పరిష్కారమయ్యే ఆస్కారముంది.

అంతేగాకుండా తాగునీటి పథకాలన్నింటినీ కూడా జిల్లా పరిషత్ ఆధిపత్యం కింద వారు తీసుకుంటారు. మా పులివెందుల పట్టణం, దాని చుట్టుపక్కల ఉన్న పల్లెలన్నింటికీ కూడా సి.డబ్ల్యు.సి

స్కీము ఉన్నా కూడా 20, 30 గ్రామాలకు కూడా నీళ్ళు రావడంలేదు. ఎందుకంటే అక్కడున్న మోటార్లు చెడితున్నాయి. ఒక రెండు మోటార్లను పూర్తిగా మరమ్మత్తు చేస్తే నియోజకవర్గానికంతటికీ నీళ్ళు అందచేయవచ్చు. కానీ జిల్లా పరిషత్తు అధికారుల విపరీతమైన అవినీతివల్ల వాటిని మరమ్మత్తు చేయడంలేదు.

13వ ఆర్థిక సంఘంలో విపరీతంగా నిధులొచ్చాయి. ఆ డబ్బుల్ని ఖర్చు పెట్టి నీటి సమస్యను పూర్తిగా పరిష్కారం చెయ్యాలి. ఇందాక శమంతకమణిగారు కూడా అనంతపురం జిల్లాలోని గ్రామాలలోని పరిస్థితి గురించి చెప్పారు. అలాగే కడపజిల్లాలో కూడా గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, అన్నమయ్య ప్రాజెక్టు ఇలా ఎన్నో ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వీటన్నింటినీ ఉపయోగించుకోవాలి.

అంతేగాకుండా ఇటీవల కడపలోని రిమ్స్ ఆసుపత్రిలో ఒక పేషెంట్‌ను చూడడానికి వెళ్తే అక్కడ డయాలసిస్ చేయడానికి కానీ, పేషెంట్లకు అవసరమైన నీళ్ళుకానీ లేని పరిస్థితి ఉంది. కడపలో పెన్నానది మీద చిన్న డ్యామ్‌కానీ, రిజర్వాయర్‌కానీ కట్టి తాగునీటి ఎద్దడి నివారించడానికి ప్రయత్నం చెయ్యాలని కోరుకుంటూ ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను.

**6. "రాష్ట్రంలో కరువు పరిస్థితి" పై స్వల్ప వ్యవధి చర్చకు ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తులో ఉప–ముఖ్యమంత్రి (హోం & విపత్తు నిర్వహణ శాఖ) శ్రీ ఎన్. చినరాజప్పగారు చేయు వివరణ**

## కరవు – 2014

**2014 – నైరుతి రుతుపవనాల కాలంలో లోటు వర్షపాతంః**

2014 – నైరుతి రుతు పవనాల కాలంలో (1–6–2014 నుండి 30–09–2014 వరకు) (–) 32 శాతంల లోటుతో సాధారణ వర్షపాతం 554 మిల్లీమీటర్లకుగాను రాష్ట్రంలో 375.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. 2013 సంవత్సరంలో తత్సమాన కాలానికి (–) 7 శాతం వ్యత్యాసంలో 514.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది.

**కరువు మండలాలను ప్రకటించడంః**

పంటల మొదలగువాటి దిగుబడిలో తీవ్ర తగ్గుదల, లోటు వర్షపాతం దృష్ట్యా, కరవు ప్రభావిత మండలాలను ప్రకటించడం కోసం జిల్లా కలెక్టర్ల నుండి నివేదికలు అందిన మీదట 7 జిల్లాలలోని 238 మండలాలను కరవు ప్రభావిత మండలాలుగా జి.ఓ.ఎం.ఎస్.నెం. 17, 2 మరియు 3 ద్వారా ప్రభుత్వం ప్రకటించింది.

రూ. 1532 కోట్ల ఆర్థిక సహాయాన్ని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి 26–02–2015 తేదీగల లేఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014, కరవుపై ఒక విజ్ఞాపనను సమర్పించింది. దీనిని ఎన్‌డిఆర్‌ఎఫ్ క్రింద సవరించిన సహాయ శ్రేణి ప్రకారం రూ. 1924.58 కోట్లకు సవరించడం జరిగింది.

2015, ఏప్రిల్ 1–3 తేదీలలో కరవు ప్రభావిత ప్రాంతాలలో అంతర్ మంత్రిత్వ కేంద్ర బృందం (ఐఎంసిటి) సందర్శించింది. తక్షణ విపత్తు కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ ఖాతాలో లభ్యంగా ఉంచదగు నిల్వగా 75 శాతం నిమిత్తం రూ. 55.88 కోట్లను సర్దుబాటు చేసిన మీదట కేంద్ర ప్రభుత్వం ఎన్‌డిఆర్‌ఎఫ్ నుండి రూ. 237.51 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసి, రూ. 181.63 కోట్ల మొత్తాన్ని మాత్రమే విడుదల చేసింది.

**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలు ః**

రాష్ట్ర ప్రభుత్వం కరవును నేర్పుతో పరిష్కరించడానికి కేంద్ర సహాయం కోసం వేచి చూడకుండా అనేక చర్యలను చేపట్టింది.

**గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ః**

10,196 దుర్భల జనావాసాలను తగురీతిగా గుర్తిస్తూ, రవాణా, ప్రైవేటు వనరులను అద్దెకు తీసుకోవడం, బోరుబావులు / బావులను శుభ్రపరచడం / లోతు చేయడం, వేసవి నిల్వల చెరువులను నింపడం వంటి తాత్కాలిక చర్యలను తక్షణమే చేపట్టేందుకోసం రూ. 123.54 కోట్ల మొత్తంతో రాష్ట్రంలోని గ్రామీణ

ప్రాంతాలలో త్రాగునీటి సమస్యను తగ్గించేందుకు 2015, కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగింది.

- రాష్ట్ర స్థాయిలో రోజువారీ ప్రాతిపదికపై ఎద్దడివున్న ప్రాంతాలలో క్రమబద్ధ పర్యవేక్షణను చేయడం జరిగింది.

- సాగునీటి శాఖతో తగురీతిగా సమన్వయిస్తూ కాలువ మూసే ముందు పూర్తి సామర్థ్యానికి వేసవి నిల్వ చెరువులను నింపేందుకోసం తగిన మేరకు శ్రద్ధ తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్&ఎస్ సూపరింటెండింగు ఇంజనీరులకు ఆదేశాలను జారీ చేయడమయింది.

- 45 రోజుల కాలానికి 2015, ఫిబ్రవరి 15వ తేదీ నుండి క్రాష్ ప్రోగ్రామ్‌ను చేపట్టి, ఆ కాలంలో ప్రతి త్రాగునీటి వనరు, వ్యవస్థలను పరిశీలించి, తనిఖీ చేసి, చేతి పంపుల కోసం నివారణ / బాగుచేసే నిర్వహణలను చేపట్టడమయింది.

- త్రాగునీటి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి, ప్రత్యేక కృషితో త్రాగునీటి ఇబ్బందులను నివారించడానికి జిల్లా స్థాయిలో పర్యవేక్షణ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది.

- ప్రస్తుత వేసవి నెలలల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా కొనసాగుతున్న పథకాలను పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యను చేపట్టడమయింది.

- త్రాగునీటి సరఫరా పథకాలను బలోపేతం చేయడానికి మరియు ఎంవిఎస్‌ల మెరుగైన పనితీరు కోసం సమకాలీనతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడమయింది.

**నిధుల స్థితిః**

2015, వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యను తగ్గించడానికి 13 జిల్లాల కలెక్టర్లందరికీ రూ. 104.78 కోట్ల మొత్తాన్ని 26-11-2014 తేదీగల జి.ఓ.ఆర్.టి.నెం. 291, 27-02-2015 తేదీగల జి.ఓ.ఆర్.టి.నెం. 36, 16-04-2015 తేదీగల జి.ఓ.ఆర్.టి.నెం. 61 ద్వారా విడుదల చేయడమయింది.

**పట్టణ నీటిసరఫరాః**

పట్టణ స్థానిక సంస్థలన్నింటిలో త్రాగునీటి సమస్యను తగ్గించడానికి 2015 సంవత్సరానికి రూ. 110 కోట్లకు వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది.

- ఎద్దడి వున్న పట్టణ స్థానిక సంస్థలన్నింటిలో కనీసం 2 లేదా 3 రోజులకు ఒకసారి నీటి సరఫరా విధానాన్ని తీసుకురావడానికి అన్ని చర్యలను చేపట్టడం జరిగింది.

- త్రాగునీటి రవాణా, ప్రైవేటు వనరులను అద్దెకు తీసుకోవడం / నీటిని శుభ్రపరచడం / నీటి వనరులను లోతు చేయడం, చేతి మరియు విద్యుత్ బోరుల విడిభాగాలు, పైప్‌లైన్ల / బోరుబావుల / పంపు సెట్లకు మరమ్మతులు, బోరుబావులు / ఫిల్టర్ పాయింట్ల డ్రిల్లింగ్ వంటి అన్ని తక్షణ తాత్కాలిక చర్యలను చేపట్టడమవుతున్నది.

- 572 సమస్యాత్మక ప్రాంతాలలో రోజుకు 3367 ట్రిప్పులతో త్రాగునీటిని సరఫరా చేయడం కోసం 458 వాటర్ ట్యాంక్లను అద్దెకు తీసుకోవడమయింది.

**నిధుల పరిస్థితిః**

2015, వేసవి కాలంలో పట్టణ స్థానిక సంస్థలలో త్రాగునీటి సమస్యను తగ్గించడానికి అన్ని పట్టణ స్థానిక సంస్థలకు రూ. 40.00 కోట్ల మొత్తాన్ని 09-03-2015 తేదీగల జి.ఓ.ఆర్.టి.నెం.48 ద్వారా విడుదల చేయడమయింది.

**పశు సంవర్ధకః**

- పశు శిబిరాలు / పశు గ్రాస మరియు పశువైద్య సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నుండి కరవు వివరణలో రూ. 413.76 కోట్లను కోరడమయింది. 141.86 లక్షల పశుగణ యూనిట్లకుగాను, 2015, జూన్ నాటికి 127.68 ఎల్ఎంటిల పశుగ్రాస ఆవశ్యకత ఉంది.

- సాగునీటి వనరుల క్రింద సాధ్యమైనంత విస్తీర్ణం మేరకు వ్యక్తిగత రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాన్ని సరఫరా చేయడం ద్వారా పశుగ్రాస అభివృద్ధిని చేపట్టడమయింది. 5.49 ఎల్ఎంటిల ఆపేక్షిత పశుగ్రాస దిగుబడితో 137340 ఎకరాలకు వర్తింపుస్తూ ఇప్పటివరకూ 2746.00 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేయడమయింది.

- 1582 ఎకరాలకు వర్తింపుచేస్తూ 11 చెరువు గట్లలో అనంతపురములో చెరువు గట్టు సాగును కూడా చేపట్టడమయింది. దాని ద్వారా ఎండబెట్టిన ప్రాతిపదికపై అంచనా వేసిన 3164.00 మెట్రిక్ టన్నుల పశుగ్రాస దిగుబడి చేకూరింది.

- పశు శిబిరాలను నిర్వహించడం కోసం అనువైన ప్రాంతాలను గుర్తించడమయింది.

- గ్రామాలలో పశు త్రాగునీటి ఆవశ్యకతల కోసం గ్రామీణ నీటి సరఫరా శాఖ జాగ్రత్తలను తీసుకుంటున్నది. కాగా, ప్రజలకు నీటి రవాణాను ఇప్పటికే చేస్తున్నది. ఆశించిన వ్యయం సుమారు రూ. 19.00 కోట్లు.

- 75 శాతం సబ్సిడీపై మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ. 5800/-ల వ్యయంతో 270.00 మెట్రిక్ టన్నుల ఎండు పశుగ్రాసంను పంపిణీ చేయడమయింది.

- 'క్షీరసాగర్' పథకం క్రింద చిత్తూరు జిల్లాలో 10,000 పశువులకు 900.00 మెట్రిక్ టన్నుల సాంద్రీకరణ దాణాను సరఫరా చేయడమయింది.

- చిత్తూరు జిల్లాకు “సునందిని” పథకం క్రింద 1080.00 మెట్రిక్ టన్నుల దూడల దాణాను సరఫరా చేయడమయింది.

**నిధుల స్థితిః**

కరవు ప్రభావిత జిల్లాలలో ఎండుగ్రాసాన్ని, పశుగ్రాసాన్ని తక్షణం సరఫరా చేయడానికి ఆర్థికశాఖ రూ.33.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమవుతున్నది.

**వ్యవసాయం ః**

లోటు వర్షపాతం దృష్ట్యా, ఖరీఫ్–2014లో అగంతుక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. మొక్కజొన్న, కందులు, ఉలవలు, జొన్న, శనగలు, పెసలు, మినుములు, కొర్రలు, సజ్జలు, ఆముదం, నువ్వులు, వేరుశనగ, వరి (స్వల్ప కాలావధి) రాగి, రాజ్మా వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయవలసిందిగా రైతులకు సూచించడమయింది.

**వ్యవసాయ పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీః**

కరవు ఖరీఫ్ – 2014 వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పంటల కోసం ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించే నిమిత్తం ఎన్‌డిఆర్ఎఫ్ నుండి రైతు సాధికార సంస్థ సిఇఓకు రూ. 692.67 కోట్ల మొత్తాన్ని విడుదల చేస్తూ 22–07–2015 తేదీగల రెవెన్యూ (డిఎం.।।) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం. 108 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది.

**ఉద్యానవనంః**

ఖరీఫ్–2014 కాలంలో వర్షాలు రావడంలో ఆలస్యం కారణంగా 2013లో 81476 హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి గాను (20–08–2014 నాటికి) 78274 హెక్టార్ల విస్తీర్ణంలో కూరగాయలను విత్తడమయింది. లోటు వర్షపాతం కారణంగా, గత సంవత్సరంతో పోల్చినప్పుడు విత్తిన విస్తీర్ణం తక్కువగా ఉన్నది. ఏమైనప్పటికీ, నర్సరీలను పెంచడమయింది. పంట నర్సరీ దశలో వుంది. విపత్తు అగంతుక ప్రణాళికలో భాగంగా ఒక లక్ష కూరగాయల మినీ కిట్లను పంపిణీ చేయడం జరిగింది.

- కరవు ఖరీఫ్–2014 వల్ల దెబ్బతిన్న ఉద్యానవన పంటల కోసం ఇన్‌పుట్ సబ్సిడీ నిమిత్తం రూ. 23.65 కోట్లు మంజూరు ప్రతిపాదన ప్రాసెస్‌లో ఉంది.

**ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద ఉపశమన ఉపాధి ః**

- రాష్ట్రంలో లోటు వర్షపాతం స్థితి దృష్ట్యా, 13–03–2015 తేదీగల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి.।।) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం. 23 ద్వారా 2014–15 సంవత్సరంలో 100

పనిదినాల అర్హతకు మించి, ఆపైగా కుటుంబానికి 50 అదనపు పనిదినాలను సమకూర్చడానికి ఉత్తరువులను జారీ చేసింది.

- ఆంధ్రప్రదేశ్‌లో నెలకొనివున్న వడగాడ్పుల పరిస్థితులను దృష్టిలో వుంచుకొని తీవ్ర వడగాడ్పుల సమయంలో పనిచేయడాన్ని నివారించడానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనివేళలను కూడా మార్చడం జరిగింది. 2015, ఫిబ్రవరి నుండి 2015, జూన్ 30 వరకు (ఫిబ్రవరి – 20 శాతం, మార్చి – 25 శాతం, మే – 30 శాతం, జూన్ – 20 శాతం) ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద నైపుణ్యం లేని వేతన పనులపై డ్రై సీజనల్ భత్యాన్ని అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది.

## 2015 ప్రతికూల సీజనల్ పరిస్థితులు

**వర్షపాతం ః**

- రాష్ట్రంలో వర్షపాతాన్ని నైరుతి రుతుపవనాలు, ఈశాన్య రుతుపవనాలు రెండు ప్రభావితం చేస్తాయి.

- 966 ఎంఎం సాధారణ వార్షిక వర్షపాతానికిగాను నైరుతి రుతుపవనాల ద్వారా (57శాతం), ఈశాన్య రుతుపవనాల ద్వారా (31శాతం) నమోదయింది.

**31–08–2015 వరకు నైరుతి రుతుపవనాల కాలంలో వర్షపాతం ః**

- రాష్ట్రంలో (–) 8 శాతం వ్యత్యాసంతో 403.3 ఎంఎం సాధారణ వర్షపాతానికి గాను 31–08–2015 తేదీనాటికి 372.8 ఎంఎం సగటు వర్షపాతం నమోదయింది.

- గత సంవత్సరం (204–15) లో తత్సమాన కాలానికి (–) 37 శాతం లోటుతో 254.7 ఎంఎం వర్షపాతం నమోదయింది.

- కోస్తా ఆంధ్రాలో (+) 2 శాతం వ్యత్యాసంతో 457.3 ఎంఎం సాధారణ వర్షపాతానికిగాను (31–08–2015 తేదీనాటికి) 467.2 ఎంఎం వర్షపాతం నమోదయింది.

- రాయలసీమ ప్రాంతంలో (–) 29 శాతం వ్యత్యాసంతో 281.8 ఎంఎం సాధారణ వర్షపాతానికిగాను 200.7 ఎంఎం వర్షపాతం నమోదయింది.

**జిల్లాల యొక్క స్థితిః**

- 31–08–2015 తేదీనాటికి కోస్తా జిల్లాలన్నింటిలో సాధారణ వర్షపాతం నమోదయింది.

- 4 రాయలసీమ జిల్లాలలో లోటు వర్షపాతం నమోదయింది.

**31-08-2015 నాటికి రాష్ట్రంలోని మండలాల స్థితి ః**

670 మండలాలకుగాను, 126 మండలాలలో అధిక వర్షపాతం, 288 మండలాలలో సాధారణ వర్షపాతం, 229 మండలాలలో (కోస్తాంధ్రా ప్రాంతంలో 103 మండలాలు, రాయలసీమలో 126 మండలాలు) లోటు వర్షపాతం మరియు 27 మండలాలలో (కోస్తాంధ్రాలో 3 మండలాలు, రాయలసీమలో 24 మండలాలు) అత్యల్ప వర్షపాతం నమోదయింది.

మ. 01.20

**(26-08-2015 తేదీనాటికి) పంట విత్తడం మరియు నిర్వహణలు ః-**

రాష్ట్రంలో 42.56 లక్షల హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి గాను, 26.05 లక్షల హెక్టార్లు (61 శాతం) మొత్తం విస్తీర్ణంలో విత్తడమయింది. ఆ తేదీ నాటికి సాధారణ తత్సమాన విస్తీర్ణం 31.54 లక్షల హెక్టార్లు (83శాతం)గా ఉంది.

**ఎండిపోయిన పరిస్థితులు ః**

ప్రకాశం, నెల్లూరు,అనంతపుర,కర్నూలు జిల్లాలలో కొన్ని వర్షాధార పంటలు కొన్ని ప్రదేశాలలో ఎండిపోయిన పరిస్థితులు/లక్షణాలు కనబడుతున్నవి.

**భూగర్భ నీటి మట్టాలు ః-**

- భూగర్భ నీటిమట్టాలు 2015,మేలో 0.53ఎం నికర పెరుగుదలను,2015, జూన్‌లో 0.17ఎం నికర తగ్గుదలను మరియు 2015, జులైలో నికర తగ్గుదలను చూపించాయి.
- 2015, జులై వరకు కోస్తా ఆంధ్రా ప్రాంతంలో సాధారణ వర్షపాతం కంటే 25 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. కాగా, మునుపటి నీటి సంవత్సరంలో తత్సమాన కాలానికి ఇది 39 శాతం లోటుగా ఉంది. ఫలితంగా నీటి స్థాయి 2015, మే నుండి 0.89ఎం నికర పెరుగుదలను, నీటి స్థాయిలు 2014,జులై నుండి 2015, జులై వరకు 4.07 ఎం నికర తగ్గుదలకు దారి తీసింది.

**కరవు మాదిరి పరిస్థితి ః-**

రాష్ట్రంలోని 4 రాయలసీమ జిల్లాలలోను, 670 మొత్తం మండలాలకు గాను 256 మండలాలో నమోదైన లోటు వర్షపాతం దృష్ట్యా వర్షాధార పంటలలో ప్రత్యేకించి 4 రాయలసీమ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలో ప్రకాశంలో పంట విత్తన విస్తీర్ణం తగ్గడం, పంటలు ఎండిపోవడం దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం కరవు ప్రకటించడం కోసం ప్రతిపాదనలకు సమకూర్చవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరడమయింది.

**ప్రభుత్వం తీసుకున్న చర్య ః**

**పశుసంవర్థక ః**

- వ్యక్తిగత రైతులకు 1225.00 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయడం ద్వారా పశుగ్రాస అభివృద్ధిని చేపట్టడమయింది. 2.45 ఎల్ఎంటిల ఆపేక్షిత దిగుబడితో 24,500హెక్టార్లలో పశుగ్రాస సాగును ప్రోత్సహించడమయింది.
- చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో ఉపశమన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇక్కడ రైతులకు కిలో రూ. 4/- చొప్పున పశుదాణాను సబ్సిడీ రేటుతో పంపిణీ చేయడమవుతున్నది.
- పశుగ్రాస లోటు మండలాలు/గ్రామాలను గుర్తించి, పశుగ్రాస అగంతుక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది. పశుగ్రాస అభివృద్ధి కార్యకలాపాలను ముమ్మరం చేయడమయింది.
- నిర్ధారిత సాగు సదుపాయాలను కలిగివుండి బై బ్యాక్ హామీ క్రింద పశుగ్రాస ఉత్పత్తిని చేపట్టడానికి అంగీకరిస్తున్న ప్రగతిశీలక రైతులను గుర్తించడమయింది.
- పశుగ్రాస ఉత్పత్తిని పెంచడానికి అనంతపురము, చిత్తూరు జిల్లాలలో చెరువుగట్లపై సాగు చేయడం జరుగుతున్నది.
- పశువుల దురవస్థ విక్రయాలపై నిరంతర నిఘాను ఉంచడమయింది.
- అనంతపురము, చిత్తూరు, కడప జిల్లాలలో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న నీటి తొట్టిల ద్వారా పశువులకు త్రాగునీటిని సమకూర్చడమవుతున్నది.
- 40,000 పాలిచ్చు పశువులకు వర్తింపు చేయడానికి బిపిఎల్ కుటుంబాలకు చెందిన రైతులకు సబ్సిడీ రేటుపై పచ్చగడ్డి, పశుదాణాను సరఫరా చేయడం కోసం రూ.38.00కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం కోసం ప్రతిపాదనలను తయారు చేయడమయింది.
- పశుగ్రాస భద్రతా విధానం – 2015-2020 కాలానికి పశుగ్రాస అభివృద్ధి నిమిత్తం రూ.250కోట్ల మొత్తంతో (ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నుండి రూ.150కోట్లు, శాఖీయ గ్రాంటు నుండి రూ.100కోట్లు) కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించడమయింది.రూ.70.96కోట్లను2015-16సంవత్సరానికిసూచించడమయింది.

**గ్రామీణ నీటి సరఫరా ః**

- ఈ తేదీ నాటి వరకు చిత్తూరు (2375), అనంతపురం (255), కడప (279), ప్రకాశం (187), గుంటూరు (80), నెల్లూరు (49), కర్నూలు (32), కృష్ణా (16), జిల్లాలలోని 3273 జనావాసాలకు త్రాగునీటిని సరఫరా చేయడమవుతున్నది.
- చిత్తూరు (771), అనంతపురం(96), జిల్లాలలో 105257 పశువులకు వర్తింపుతో 867 జనావాసాలకు నీటిని సరఫరా చేయడమవుతున్నది.
- చిత్తూరు (364), కడప (169), అనంతపురము (22), ప్రకాశం (11), నెల్లూరు (3), కర్నూలు (9) జిల్లాలలోని 573 జనావాసాలలో త్రాగునీటి సరఫరా కోసం 578 ప్రైవేటు బోరుబావులను కూడా అద్దెకు తీసుకోవడం జరిగింది.
- నిధులు ః- దీర్ఘకాలిక కరువు పరిస్థితి, ఎన్ఎస్‌పి కాలువ నీటి విడుదలలో జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యను తగ్గించడానికి ఎస్‌డిఆర్ఎఫ్ నుండి ఆయా జిల్లాలకు(చిత్తూరు,కడప,కర్నూలు,అనంతపురం,ప్రకాశం,గుంటూరు)రూ.85.94కోట్ల మొత్తాన్ని విడుదల చేయాలని ప్రతిపాదించడమయింది. రూ.16.00కోట్ల మొత్తానికి ఆర్థిక శాఖ బిఆర్ఓను విడుదల చేసింది.

**పట్టణ నీటి సరఫరా :-**

- ఎస్‌డిఆర్‌ఎఫ్ నుండి 7 జిల్లాలలో 36 కరువు ప్రభావిత యుఎల్‌బిలకు రూ.31.68కోట్ల మొత్తాన్ని విడుదల చేయడానికి ప్రతిపాదనలు ప్రాసెస్‌లో ఉన్నాయి.

**వ్యవసాయం :-**

ఆరు జిల్లాలలో 14 పంటల కోసం రూ.33.52 కోట్ల విత్తన సబ్సిడీతో 1.39 లక్షల క్వింటాళ్ల ప్రత్యామ్నాయ పంట విత్తన అవసరతతో 9.1లక్షల హెక్టార్ల విస్తీర్ణానికి వ్యవసాయశాఖ అగంతుక పంట ప్రణాళికను రూపొందించింది. ఇప్పటివరకు 10,417 క్వింటాళ్ల విత్తనాన్ని పంపిణీ చేయడం జరిగింది.

**ఉద్యానవనం :**

- రూ.26.32 కోట్ల ఆర్థిక సహాయంతో 3,510 సాగు కుంటలను చేపట్టాలని ప్రతిపాదించడమయింది.
- రూ.2.10కోట్ల ఆర్థిక పెట్టుబడి వ్యయంతో 7,000 హెక్టార్లలో హైబ్రిడ్ కూరగాయల సాగు కోసం ప్రణాళికను రూపొందించడమయింది.
- రూ.18.14 కోట్ల పెట్టుబడి వ్యయంతో 11,334 హెక్టార్లలో ప్లాస్టిక్ మల్చింగ్ ప్రత్యేకించి కూరగాయలు, మిరపలలో ప్రతిపాదించడమయింది.
- ప్రధానమంత్రి కృషిసించాయ్ యోజన (పిఎంకెఎస్‌వై) పథకం క్రింద రూ.628.88కోట్ల పెట్టుబడి వ్యయంతో 1,00,000 హెక్టార్లలో సూక్ష్మసాగును (బిందు,స్పింక్లర్స్) చేపట్టాలని ప్రతిపాదించడమయింది.
- కూరగాయలు, పూల సాగును మెరుగుపరచడానికి రూ.50.32కోట్ల పెట్టుబడి వ్యయంతో 15,68,500 చదరపు మీటర్లలో రక్షిత సాగును(పాలీ హౌసెస్, షేడ్‌నెట్ హౌసెస్, వాక్ ఇన్ టన్నెల్స్)ప్రతిపాదించడమయింది.

**ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ :-**

రాష్ట్రంలో లోటు వర్షపాత స్థితి దృష్ట్యా, 31-08-2015తేదీ గల పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి.11)శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం 85 ద్వారా 2015 - 16 సంవత్సరానికి అర్హతగల 100 పనిదినాలకు మించి కుటుంబానికి అదనపు 50పని దినాలను కల్పించడానికి ఉత్తరువులు జారీ చేయడమయింది.

అలాగే గౌరవసభ్యులు చాలామంది సూచనలు ఇచ్చారు. శ్రీ సి. రామచంద్రయ్య గారు కూడా రైతులకు విత్తనాల సరఫరా గురించి చెప్పడం జరిగింది. మొత్తం ఆరు జిల్లాలకు 14పంటల కోసం 33.52కోట్ల రూపాయల విత్తనాలు సబ్సిడీ ద్వారా 1.39లక్షల క్వింటాళ్లు సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ప్రత్యేక పంటలకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. రైతులకు కల్పించవలసిన సౌకర్యాలు అన్నింటిని ప్రభుత్వం చేపడుతుందని తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగారు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు. పట్టిసీమ ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని చెప్పారు. 2014వ సంవత్సరంకు గాను రూ.692.67కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. అలాగే పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా త్వరలోనే నీటిని ఆందజేస్తామని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ సోము వీర్రాజు గారు కేంద్రప్రభుత్వ నిధుల గురించి అడిగారు. కేంద్రప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకునే విధంగా కృషి చేస్తామని వారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, డా.ఎం.గేయానంద్ గారు గ్రామాలలోని వాస్తవ పరిస్థితులను చెప్పడం జరిగింది. రాయలసీమ కరవుని జాతీయవిపత్తుగా ప్రకటించమని కోరారు, తప్పనిసరిగా దానిని కూడా పరిశీలించడం జరుగుతుంది. ఎప్పుడూ లేని విధంగా కరవు బాగా పెరిగింది కాబట్టి తప్పనిసరిగా దానిని పరిగణనలోకి తీసుకుని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతామని తెలియజేస్తున్నాను. అలాగే రాయలసీమకు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలని, ప్రజలు వలసలు పోకుండా చూడాలని అన్నారు. వలసలు తగ్గించడం కోసమే 100రోజుల పనిదినాలను 150రోజులకు పెంచడం జరిగింది. రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు జిల్లాలలో నేను కూడా పర్యటించాను, అయితే, అక్కడ వాస్తవ పరిస్థితి ఏమిటంటే నైపుణ్యం ఉన్న కార్మికులు కూడా వలసలు వెళుతున్నారు. ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు నా విన్నపమేమంటే, గ్రామాలలో పర్యటించినప్పుడు గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులు కల్పిస్తున్నాము కాబట్టి అందులో పాల్గొనవలసిందిగా ప్రజలకు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. పంటలకు గ్యారెంటీ ఇచ్చేందుకు ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. గౌరవసభ్యులు హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల గురించి చెప్పడం జరిగింది. ఆ ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

అలాగే సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు అడిగినదానికి సమాధానంగా, 6,354 వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది, ఇప్పటికే 2,117 మందిని నియమించింది. మిగిలిన వారిని కూడా త్వరలోనే నియమించడం జరుగుతుంది. ఇప్పటికే పశు సంవర్ధక శాఖకు సంబంధించి గాని, అలాగే మత్స్య శాఖను కూడా వృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక శాఖలను వృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు.

గౌరవ సభ్యులు శ్రీ జి. తిప్పేస్వామి గారు గాలేరు- నగరి,హంద్రీనీవా గురించి కూడా చెప్పారు, అవికూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. శ్రీమతి పమిడి శమంతకమణి గారు నీటి సమస్య విషయమై శాశ్వత నివారణకోసం రిజర్వాయరు ప్రక్కన ఉన్న మండలాలకు పైప్‌లైన్ల ద్వారా నీటిని తీసుకోవాలని కోరారు. ఏ చెరువుకు ఎంత నీరు కేటాయించాలనే అంశాన్ని పరిశీలిస్తాము. చిత్తూరు జిల్లాలోని ప్రస్తుత పరిస్థితిని శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పారు. లోటు వర్షపాతం, సాగుపంటల విస్తీర్ణం తక్కువగా ఉండటం అనే అంశాలు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయి. అలాగే చాలా మంది పెద్దలు మాట్లాడారు. అందరి సలహాలు పరిగణనలోకి తీసుకుంటాము. రాష్ట్రంలో కరవు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. దీనిని అధిగమించడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ దీనిని ఎలా అధిగమించాలి అనే విషయమై కలెక్టర్స్‌కు కూడా ఆదేశాలు ఇచ్చాము. పశుగ్రాసం గురించి గానీ, మంచినీటి సౌకర్యాల గురించి గానీ, కరవు నివారణ కోసం ఏ కార్యక్రమాలు చేపట్టినా మీకు కావాల్సిన నిధులు ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు డైరెక్షన్ ఇచ్చారు. మనందరం కూడా జిల్లాస్థాయిలో

పర్యటించినప్పుడు ఏదైనా సమస్య మీ దృష్టికి వస్తే దయచేసి మాదృష్టికి తీసుకురండి, వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరించుటకు కృషిచేద్దాము. అనంతపురంలో చినీ చెట్లు చనిపోతున్నాయనే ఉద్దేశంతో 100 లీటర్ల నీటిని అదనంగా ఇవ్వాలని ఆదేశాలు ఇస్తాము. అలాగే ఎక్కడ మంచినీటి బొట్టు దొరికినా, ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించుకుని ఈ కరవుని అధిగమించడానికి కృషి చేయాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. కరవు నివారణకు ఏర్పాటు చేయబడిన శాఖ ఫుల్‌టైమ్ అందుబాటులో ఉండేలా చూసి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాము. కరవు నివారణా మంత్రిగా నేను కూడా అన్ని జిల్లాలకు తిరిగి కరవుకు సంబంధించిన సమస్యలు తెలుసుకుంటున్నాను. ఈ సమస్యలన్నింటిని కూడా పరిష్కరించడానికి కృషి చేస్తాము. ఈ రోజు గౌరవ సభ్యులు మంచి సలహాలు ఇచ్చారు, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.30

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, రాష్ట్రానికి ఒక బర్నింగ్ ఇష్యూ ఏమిటంటే బచావత్ అవార్డు అలొకేషన్స్ అయిపోయిన తరువాత బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చిన తరువాత ఆల్‌మట్టి 519 అడుగుల నుంచి 524 అడుగులకి పెంచినటువంటి నేపథ్యంలో ఇటువంటి కరవు పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు వచ్చేటట్లయితే వాళ్లకి ఎన్ని అవార్డులు ఉన్నా కూడా ఆల్‌మట్టి నుంచి, నారాయణ్ పూర్ నుంచి కిందకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదనేది ఈ సంవత్సరం ప్రత్యక్షంగా కనపడింది. మనకు శ్రీశైలంలో ఈనాడు కూడా కేవలం 8 టి.ఎం.సిల నీరు మాత్రమే ఉంది. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, తెలంగాణా ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ఒక లేఖ రాసిందని తెలిసింది. ఈ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అలొకేషన్స్ గురించి ఇప్పుడు మళ్లీ ఒక ట్రిబ్యునల్ వేయండి. ప్రపోర్షనేట్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ తీసుకువస్తేనే తప్ప, వేరే పరిష్కారం లేదు. వాళ్లకి ఆల్‌మట్టి నిండిన తరువాత క్రింది రాష్ట్రాలకు నీరు వదలాలంటే వాళ్లు వచ్చినవి వచ్చినట్లు మిగతా వాటికి వాడుకుంటున్నారు, అది బ్యాలెన్సింగ్ రిజర్వాయరైనా. అక్కడ నుంచి నారాయణ్‌పూర్‌కు వచ్చి, అనేక లిఫ్ట్ ఇరిగేషన్స్ పెట్టి వాడుకుంటున్నారు. అది నిండిన తరువాత పైనుంచి నీరు వచ్చే అవకాశాలు భవిష్యత్తులో ఎక్కడా కనపడడం లేదు. కాబట్టి ప్రతి పదిహేను రోజులకు ఒకసారి వాటర్ ఫిల్లింగ్ అసెస్‌మెంట్ చేసి, అలొకేషన్స్ ప్రకారం ప్రపోర్షనేట్‌గా దిగువకు నీరు వదులుతుంటే కొంతనీరు సకాలంలో వస్తుంది. సెప్టెంబరు, అక్టోబరు వరకు నీళ్లు పైనుంచి కిందికి రాని పరిస్థితులలో ఉంటే, ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే ఇక్కడ నుంచి కూడా ప్రతి పది, పదిహేను రోజులకు నీటిని అలొకేట్ చేయాలని నేను కోరుకుంటున్నాను. లేకపోతే దీనికి పరిష్కారం లేదు.

రెండవ విషయం, పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుద్వారా వెంటనే నీరు ఇస్తామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. అక్కడ పరిస్థితులు చూస్తే, వెంటనే నీరు ఇచ్చేలా లేదు. అక్కడ జాతికి అంకితం చేసినా కూడా వెంటనే నీరిచ్చే పరిస్థితి లేదు. మనకు అనవసరమైన ఆశలు రేపడం తప్ప, పట్టిసీమకు నీళ్లు తీసుకువచ్చి వెంటనే ఇవ్వడానికి వీలులేదు, దానికి చాలా సమయం పడుతుంది. పోలవరం ప్రాజెక్టుకు ఉన్న డిజైన్ వేరు, దాని వెడల్పు వేరు. నేడు వారు తవ్వుతున్న వెడల్పు వేరు. దానికి వాస్తవంగా ఉన్న 24 పంపులుపోయి, అది 8 పంపుల వరకే పరిమితమవుతుంది. కాలువ కూడా 20 అడుగులు మాత్రమే తవ్వుతున్నారు. దానిలో నుంచి నీరు ఇక్కడి వరకూ రావాలంటే, అందులోని నీళ్లు కృష్ణానదిలోకి వచ్చి, అక్కడ వరకు వెళ్లడానికి చాలా సమయం పడుతుందని చెప్పవచ్చు. నేను అది సాధ్యం కాదని చెప్పడం లేదు. కానీ ఈరోజు రాయలసీమకు ప్రభుత్వం నీళ్లు ఇవ్వబోతుందనేది మాత్రం వాస్తవదూరంగా ఉంటుంది. దానిని మంత్రిగారు పరిశీలించాలి. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకు వెంటనే నీళ్లిస్తామని మాత్రం చెప్పకండి. అలాంటి పరిస్థితులు అక్కడ లేవు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇప్పుడు బచావత్ అవార్డులో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ మంజూరు ఇచ్చిన తారీఖు నుంచి ఎగువ ప్రాంతంలోఉన్న రాష్ట్రాలు, గోదావరి నుంచి కృష్ణా డెల్టాకు డైవర్ట్ చేసే 80 టి.ఎం.సిల్లో, 35 టి.ఎం.సిలు they are entitled to draw. ఇది బచావత్ అవార్డులో చెప్పారు. ప్రభుత్వం పోలవరం పనులు మొదలు పెట్టింది. దానికి వివాదాలువచ్చి ట్రిబ్యునల్‌లో ఎగువ ప్రాంతంలోఉన్న రాష్ట్రాలు ఒక కేసును ఫైలు చేశాయి. పట్టిసీమ ప్రాజెక్టు పూర్తవడమనేది ప్రభుత్వ సామర్థ్యంపైన ఆధారపడి ఉంది. కానీ ఇక్కడ ఉన్న విషయమేమిటంటే పోలవరం ప్రాజెక్టు ఆలస్యం అయ్యే కొద్దీ 35 టి.ఎం.సిల నీళ్లు పైన పట్టుకుంటున్నారు. కొద్దిరోజుల క్రితమే ట్రిబ్యునల్ ఆర్డర్ క్లియర్ చేసింది, తెలంగాణా ప్రభుత్వం వాళ్లకి ఆర్డర్స్ ఇచ్చేశారు. You approach the Tribunal and no violation from Andhra Government. పోలవరం ప్రాజెక్టు డిలే అయ్యే కొద్దీ మనకు 35 టి.ఎం.సిల నీళ్లు తక్కువ వస్తాయి. రెండవది, తుంగభద్రా నది క్యాచ్‌మెంట్ ఏరియాలో ఎక్కువగా లిఫ్ట్‌లు పెట్టేశారు. కర్ణాటక ప్రభుత్వం యొక్క అనుమతులు అవసరం లేదు. ఎవరు డబ్బులు ఉంటే వాళ్లు ఇన్వెస్ట్ చేసి పంప్ చేసుకోవచ్చు. ఆ పరిస్థితి ఉంది. సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు చెప్పినట్లు ఆల్‌మట్టి, నారాయణ్‌పూర్ రెండూ నిండితేనే మనకు నీళ్లు వస్తాయి. వాళ్లు కంటిన్యూగా లిఫ్ట్‌చేసుకోవడం వల్ల అవి నిండడం లేదు. చెరువులు కట్టేసి, వాటికి నీటిని మళ్లిస్తున్నారు. ఈ పరిస్థితిలో తెలంగాణా ప్రభుత్వం మాకు విద్యుత్ సరఫరా కొరత ఉందని, శ్రీశైలం నుంచి నీళ్లు వాళ్లు తీసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో 854 అడుగుల వరకు నీళ్లు maintain చేస్తేనే పోతిరెడ్డిపాడు నుంచి మేము నీళ్లు తీసుకోగలుగుతాము. అందుకు అవకాశం కనపడడం లేదు. ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుని తెలంగాణా మరియు ఇతర రాష్ట్రాలతో చర్చలు జరిపి మన ఆయకట్టు ఏవిధంగా సేవ్ చేసుకుంటామనే దానిపైన దృష్టి పెట్టాలి. ఎందుకంటే, మనకు 140 టి.ఎం.సిల నీటి కొరత ఉంది. అలకేట్ చేయని ప్రాజెక్టులు మనకు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న ప్రాజెక్టులను sustain చేయడానికి కష్టమైన వాతావరణం ఉంది. అది ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన విషయం. మొత్తం కృష్ణాడెల్టా ఎండిపోయే ప్రమాదం ఉంది.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : ఈ రోజు అన్ని బేసిన్‌లలోను, కృష్ణాలో కూడా బాగా నీరు తగ్గిపోయిన పరిస్థితి ఉంది. ఆల్మట్టికి సంబంధించిన విషయాన్ని గురించి ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచిస్తున్నారు. అలాగే, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కూడా క్లియరెన్స్ తెచ్చుకుని, కేంద్రప్రభుత్వం దగ్గరకు వెళ్లి, బిల్లు తెచ్చుకుని, అవసరమైతే మేము కూడా కొంత నిధులు ఖర్చుపెట్టాలనే దృష్టిలో ఉన్నాము. తప్పనిసరిగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం జరుగుతుంది. అలాగే, సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పట్టిసీమ గురించి చెప్పారు, సంవత్సర కాలం సమయం ఇచ్చి ఈరోజు పట్టిసీమ ప్రాజెక్టు ప్రారంభించాము. దానికి 24 పంపులు ఉంటే, 8 పంపులతో సమయానికి ముందే చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించాము, త్వరలోనే నీరు వస్తుంది, భూమి అంతా కూడా సేకరించి కాలువ తవ్వి, మొత్తం చిన్నదైనా ముందు చేశాము. దానికి సమయం ఉంది. 24 పంపులతో పూర్తి చేస్తాము, ముందు నీరివ్వాలనే ఉద్దేశంతో మేము యుద్ధప్రాతిపదికన చేయాల్సి ఉంది. రాయలసీమకు నీరివ్వాలంటే శ్రీశైలం నిండాలి, శ్రీశైలం నిండిన తరువాత మీకు తప్పకుండా నీరిస్తాము. కృష్ణాజిల్లాకు వచ్చేప్పటికి కృష్ణానదిలో నీరు పడుతుంది, కృష్ణాకు ఉపయోగపడుతుంది. రాయలసీమకు నీళ్లివ్వడానికి శ్రీశైలంలో నీరు పెరగవలసి ఉంది, దాన్నికూడా తప్పనిసరిగా చూసి నీరివ్వడం జరుగుతుంది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : ఆల్మట్టిలో నీళ్లు లేవు కాబట్టి ఆ నీరు మనకు రాదని కాదు, అక్కడ నీళ్లు వచ్చినా కూడా నారాయణ్‌పూర్ ప్రజలు నిరంతరం వాడుకుంటూనే ఉంటున్నారు. ఆ డ్యాం నిండిన తర్వాత ఆ నీరు మనకు రావాలంటే అది సాధ్యం కానిపని. అది పూర్తికాక ముందే ప్రపోర్షనేట్‌గా

అక్కడ ఎంత వర్షం నమోదయిందో చూసుకొని మనకు కూడా వదిలితే మనకు క్రిందకు వస్తాయి. గతంలో మనము కరవు జిల్లాలంటే రాయలసీమలో ఉన్న జిల్లాలని అనుకునే వాళ్లము. ఇవాళ కరవు జిల్లాలంటే గుంటూరు, కృష్ణా జిల్లాలు కూడా కరవు జిల్లాలయిపోతున్నాయి. నీళ్ల లేకపోవడం వలన ఇంత వరకు మొదటి పంట చేతికి అందలేదు. గతసంవత్సరం లేదు, ఈ సంవత్సరం కూడా లేదు. పులిచింతల రిజర్వాయర్ పూర్తికాలేదు. శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దానిని ప్రారంభించారు. కానీ, అది ఇంతవరకు పూర్తికాలేదు. కొద్దిగా నిధులను దానికి కేటాయిస్తే అక్కడ నీళ్లు నిండి సుమారు 45టిఎంసిలు నీరు రిజర్వ్ చేసుకోవడానికి వీలుంది.

మ. 1.40

పులిచింతల ప్రాజెక్టు మీద మీరు కొంచెం శ్రద్ధ పెడితే పోలవరం నుంచి , పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీళ్లు వస్తే ఆ నీరు క్రింద వరకు పోవడానికి ఉపయోగపడాలంటే పులిచింతల ప్రాజెక్టును మీరు మెదటగా పూర్తి చేయండి. ఈ ప్రాజెక్టును పూర్తి చేసినట్లయితే 45టిఎంసిలు అక్కడ స్టోర్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులన్నీ ఒకదానికి ఒకటి లింక్ అయి ఉన్నాయి వాటిని isolated గా చూడడానికి వీలు లేదు. కాబట్టి, దయచేసి పులిచింతలకు మీరు ప్రాధాన్యం ఇవ్వండి. మీరు ఎక్కడ నుంచి నీళ్లు తీసుకువచ్చినా ultimate గా the final answer is the linkage. పోలవరం మీద మీరు శ్రద్ధ వహించండి. దానిని ప్రస్తుతం జాతీయ ప్రాజెక్టుగా చేశారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తేనే నీరు సమృద్ధిగా వస్తుంది. లేకపోతే శ్రీ సి. రామచంద్రయ్య గారు చెప్పినట్లు వారు 35 టిఎంసిలు పై వారికి ఇవ్వడం జరుగుతుంది. 35 టిఎంసిలు మీద మనము హక్కు కోల్పోతాము.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప ః తప్పకుండా ఈ ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వాటిని పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము.

MR. CHAIRMAN: The rest of the things i.e. Short discussion on Health and functioning of Government Hospitals and Statement on Special Category Status will be taken-up tomorrow. Please, convey to the Chief Minister that tomorrow there will be a statement on Special Category Status.

Now, the House is adjourned to meet again tomorrow at 10-00 a.m. Thursday, the 3rd September, 2015.

(Then, the House adjourned at 1.42 p.m.)

* * *